మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006

| రాజన్న సిరిసిల్ల | బుధవారం | 22.07.2026 | సంపుటి : 01 | సంచిక : 201 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | WEDNESDAY | 22.07.2026 | Volume : 01 | Issue :201 | Pages : 12 | Cost : 2/- |



- కాంగ్రెస్ ధర్నాతో స్వల్ప ఉద్రిక్తత
- బలవంతంగా అరెస్ట్ చేసి తరలించిన పోలీసులు
- రాహుల్ సహా కాంగ్రెస్ నేతల అరెస్ట్

# ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ మెరుపు ధర్నా

**న్యూఢిల్లీ,జూలై 21 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాసం ముందు ఆందోళన చేసిన రాహుల్ గాంధీ.. కాంగ్రెస్, మిత్రపక్షాల ఎంపీలను పోలీసులు మందిర్ మార్గ్ పోలీస్ స్టేషన్‌కి తరలిం చారు. మందిర్ మార్గ్ పోలీసు స్టేషన్‌లో ఉన్న ఎంపీలను కలిసేందుకు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్ పర్సన్ సోనియా గాంధీ వెళ్లారు. అయితే, పోలీసు లు సోనియాగాంధీని లోపలికి అనుమతించలేదు. భారత ప్రధాని నరేంద్ర మోదీ నివాసం దగ్గర కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధర్నా చేపట్టారు. సోమవారం జంతర్‌మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు నిరసనగా చేపట్టిన ఈ ధర్నాలో రాహుల్‌తో పాటు ఖర్గే, కేసీ, ప్రియాంక, పలువురు కాంగ్రెస్, మిత్ర పక్షా ల ఎంపీలు పాల్గొ న్నారు. కాంగ్రెస్ మిగతా2లో...

# వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు
- ఉత్సవానికి హాజరైన సిఎం సతీమణి



**హైదరాబాద్,జూలై 21 :** బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్.. ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కళ్యాణోత్సవానికి సిఎం రేవంత్ సతీమణి కూతురుతో కలిసి హాజర య్యారు. అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. మాజీమంత్రి తలసాని కూడా హాజరయ్యారు. వీరి రాకతో పకడ్బందీగా మిగతా2లో...

# ఎల్‌నినో ప్రభావంతో ప్రభుత్వం అప్రమత్తం

- ప్రత్యామ్నాయ ప్రయత్నాల్లో ఉన్నాం
- వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు సమిష్టిగా కృషి
- కంటింజెన్సీ ప్రణాళికలను అమలు చేయాలి
- హన్మకొండ కలెక్టరేట్‌లో సమీక్షించిన మంత్రి పొంగులేటి



**హన్మకొండ,జూలై 21 :** రాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావంతో సాధారణం కంటే వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మిగతా2లో...

# ఎల్‌నినో సవాళ్లపై పక్కా ప్రణాళికలు

- సాగు,తాగునీటి సవాళ్లను ఎదుర్కొనేలా చర్యలు
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్,జూలై 21 :** ఎల్ నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు తెలంగాణ సర్కార్ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎల్ నినోపై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాలపై ఈ ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రతి గ్రామంలో ఎల్ నినోపై అవగాహన కల్పించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులకు తక్కువ మిగతా2లో...



# సన్న వడ్ల కుంభకోనం గతంలో జరిగిందేమో

**ఈ ప్రభుత్వంలో అలాంటిదేమీ జరగలేదు**

**హరీష్ రావు తదితరుల విమర్శలకు మంత్రి ఉత్తమ్ కౌంటర్**

**హైదరాబాద్,జూలై 21 :** ఈ ప్రభుత్వంలో సన్న వడ్ల కుంభకోణం అనేది అవాస్తవమని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దీనిపై మీడియా - సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని అన్నారు. కొందరు కావాలని సన్న వడ్ల కుంభకోణం అంటూ తప్పుడు ప్రచారం మిగతా2లో...

# దేశ యువత కోసం రాహుల్ పోరాటం

- ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి పోస్ట్


2లో



# ఉద్యమకారులకు వెంటనే న్యాయం చేయండి

**కెకె కమిటీకి నివేదిక అందించిన కవిత**

**హైదరాబాద్,జూలై 21 :** ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలంటూ కవిత రూపొందించిన నివేదికను ఆ కమిటీకి మంగళవారం ఆమె అందజేశారు. అనంతరం ట్యాంక్ బండ సమీపంలోని అమరజ్యోతి వద్ద ఆమె మాట్లాడుతూ.. మిగతా2లో...

# జిహెచ్ఎంసి ఎన్నికల కోసమే ఇళ్ల నాటకం

**ప్రజల నుంచి పదివేల కోట్లు వసూళ్లకు పన్నాగం**

**భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శలు**


2లో




# రైతులను ఆరుతడి పంటలవైపు మళ్లించాలి

**ఎల్‌నినోతో వర్షాభావంపై అధికారులతో చర్చలు**

**కార్యాచరణతో ముందుకు**

**సాగాలని స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆదేశం**

**రంగారెడ్డి,జూలై 21 :** ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి వచ్చే అవకాశం ఉన్నందున రైతులను పండ్ల తోటలు, అరుతడి పంటల వైపు మళ్లించాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులకు సూచించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో మిగతా2లో...



2లో

# కాళేశ్వరంపై ఇన్ని అబద్దాలా?

**నీళ్లు కిందికి పోతున్నా పట్టింపు లేదా..?**

**దేవాదుల విషయంలోనూ అదే ద్రోహం**

**రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్**

**మీడియా సమావేశంలో మండిపడ్డ హరీష్ రావు**

# ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ మెరుపు ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

నేతలు చేతులకుసంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. ఈ నిరసనలు ఉద్రిక్తతకు దారి తీయటంతో పోలీసులు బలవంతంగా వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాహుల్, ఖర్గే, ప్రియాంకలను అరెస్ట్ చేసి బలవంతంగా తరలించారు. ఇకపోతే మంగళవారం ఈ నిరసనలు పొలిటికల్ టర్న్ తీసుకున్నాయి. కాంగ్రెస్ నేతలు ప్రధాని నరేంద్రమోడీ నివాసం ముందు ధర్నా చేశారు. కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, మల్లికార్జున ఖర్గే, కర్ణాటక, కేరళ సీఎంలు డీకే శివకుమార్, సతీషన్‌లు కూడా ఈ ధర్నాలో పాల్గొన్నారు. విద్యార్థులపై దాడికి నిరసనగా ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని పిలుపునిచ్చారు. అయితే కాంగ్రెస్ ధర్నా చేసిన ప్రాంతాన్ని పోలీసులు ఖాళీ చేయించారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీను అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, కర్ణాటక, కేరళ సీఎంలు డీకే శివకుమార్, సతీషన్‌తో పాటు ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలను పోలీసులు అదుపులోకి తీసుకొని బస్సుల్లో తరలించారు. రాహుల్ గాంధీ, ప్రియాంకను పోలీసులు వేర్వేరు స్టేషన్లకు తరలించారు. ఈ క్రమంలో మందిర్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో వున్న ప్రియాంకా గాంధీ వాద్రాను కలిసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ అక్కడికి చేరుకున్నారు. తొలుత ఆమెను లోపలికి పంపేందుకు పోలీసులు నిరాకరించారు. ఆ తర్వాత కాసేపటికి లోపలికి పంపడంతో ప్రియాంకను ఆమె కలిశారు. ఇదిలా ఉండగా.. రాహుల్‌ను మోడల్ టౌన్‌లోని ఛత్రసాల్ స్టేడియానికి పోలీసులు తరలించినట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. అంతకుముందు కాంగ్రెస్ ధర్నా వద్దకు వచ్చిన కేంద్ర సహాయ మంత్రి, ప్రధాని కార్యాలయ బాధ్యతలు చూస్తున్న జితేంద్ర సింగ్, కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్.. రాహుల్‌తో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కేంద్రం ముందు రాహుల్ ప్రధానంగా రెండు డిమాండ్లు ఉంచారు. ఎట్టిపరిస్థితుల్లో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నిన్న విద్యార్థులపై లాఠీఛార్జి చేసిన ఘటనపై పార్లమెంటు ఉభయ సభల్లో కేంద్రం స్పందించాల్సిందేనని పట్టుబట్టారు. ఈ విషయంలో ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వచ్చే వరకు తాము ఈ ఆందోళనలు ఆపేది లేదని, ఇక్కడి నుంచి కదిలేది లేదని రాహుల్ తేల్చి చెప్పారు. ఆ తర్వాత దిల్లీ పోలీసులతో పాటు ఆర్‌పీఎఫ్, ఆర్ఏఎఫ్ బలగాలు భారీగా మోహరించి ప్రధాని నివాసం ముందు ధర్నా చేస్తున్న నేతలందరినీ అదుపులోకి తీసుకోవడంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. డిమాండ్లపై రాహుల్ మాట మార్చారని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ విమర్శించారు. రాహుల్ సహా కాంగ్రెస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకోకముందు మీడియాతో ఆయన మాట్లాడారు. 'నీట్ అంశంపై లోక్‌సభలో చర్చించాలని తొలుత రాహుల్ కోరారు. దానిపై హామీ ఇస్తే ధర్నా విరమిస్తామన్నారు. పార్లమెంట్‌లో చర్చిస్తామని హామీ ఇచ్చాం. ఇప్పుడు మాట మార్చి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతున్నారు. ప్రతిపక్ష నేత హోదాలో ఇలా మాట మార్చడం సరికాదు. రాహుల్ ప్రవర్తన, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. యాగీ చేయడమే ఆయన ఉద్దేశం. రాజకీయ లబ్ధి కోసమే రాహుల్ ప్రయత్నిస్తున్నారు. మా ప్రభుత్వం యువతకు అన్యాయం చేయదు'అని జితేంద్రసింగ్ అన్నారు.

# జిహెచ్ఎంసి ఎన్నికల కోసమే ఇళ్ల నాటకం

**హైదరాబాద్,జూలై 21 :** జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తున్నాయనే ఇళ్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాట కం ఆడుతోందని బిజెపి దుయ్యబట్టింది. 7వేల ఇళ్లకు 10వేల దరఖాస్తులు వస్తాయి. ఒక్కో దరఖా స్తుకు రూ. 10వేల చొప్పున తీసుకుంటే ప్రభుత్వానికి రూ.వెయ్యి కోట్ల రాబడి వస్తుందని, క్యూర్ పేరుతో ప్రజలకు ప్రభుత్వం పెయిన్ తెస్తోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఎద్దేవా చేశారు. నాం పల్లిలో భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడారు. క్యూర్‌లో శాస్త్రీయ బద్ధమైన పన్నుల విధానం లేదు. ట్యాక్స్ దోపిడీతో ప్రజలపై భారం పడుతుంది. ఈ చట్టాన్ని రెసిడెన్షియల్ అసోసియేషన్లు వ్యతిరేకిస్తు న్నాయి. ఇది సరైన చట్టం కాదు. ఎవరితోనూ చర్చిం చకుండా దీన్ని అమలు చేస్తున్నారు. రాజీవ్ స్వగృహ పేరుతో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నిర్మించిన ఇళ్లు అలాగే ఉన్నాయి. వాటికి మరమ్మతులు చేసి పేదలకు ఇవ్వాలి. క్యూర్‌పై వచ్చిన అభ్యంతరాలను పరిగణ నలోకి తీసుకున్నాకే చట్టాన్ని అమలు చేయా లన్నారు. రూ.వెయ్యి కోట్ల కోసం పేదల నుంచి రూ.10వేలు తీసుకోవడం సరికాదని రామచందర్‌రావు అన్నారు.

# రైతులను ఆరుతడి పంటలవైపు మళ్లించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎల్‌నినో ప్రభావంపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం తీవ్రత ప్రజలపై పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి వచ్చే పంటలపై దృష్టి పెట్టాలని అన్నారు. రైతులను తక్కువ నీరు అవసరమయ్యే పంటలు, పండ్ల తోటలు, అరుతడి పంటలు సాగు చేసేందుకు ప్రోత్సహించాలని సూచించారు. ఈ దిశగా వ్యవసాయ, ఉద్యాన అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. వ్యవసాయ, పాడి పరిశ్రమలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఎల్‌నినో బారిన ప్రజలు పడకుండా చూసే బాధ్యత పూర్తిగా జిల్లా యంత్రాంగంపైనే ఉందని స్పీకర్ స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేయాలని, అవసరమైన చోట నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమం చివరలో వర్షపు నీటి సంరక్షణ కు సంబందించిన తెలంగాణ జలసిరి పోస్టర్ విడదల చేశారు. ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్, చేవెళ్ల ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, శంకర్, కాలే యాదయ్య ఇంకా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వివిధ విభగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై ఇన్ని అబద్ధాలా?

**హైదరాబాద్,జూలై 21:** కాళేశ్వ రం దగ్గర చిల్లర రాజకీయం చేయడంపై సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. మరి దేవాదుల దగ్గర నీకు ఏం అడ్డమొచ్చిందని ప్రశ్నించారు. దేవాదుల విషయంలో నాటి నుంచి నేటి దాకా కాంగ్రెస్ పార్టీది ద్రోహమే అని మండిపడ్డారు. 2011లో మూడేళ్లు దేవాదులను మూలకు పడేసిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. ఎల్‌నినో పేరు చెప్పి ఎగనామం పెడితే బీఆర్ఎస్ ఊరుకోదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి బొట్టును ఒడిసి పట్టాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డికి ఉందని అన్నారు. మాట్లాడితే తిట్లు, ఒట్లు తప్ప ఏమీ లేదని మండిపడ్డారు. మొన్న రాములోరి మీద కూడా ఒట్టు పెట్టిండు అని తెలిపారు. ఒట్ల మీద ఉన్న శ్రద్ధ.. నీటి బొట్ల మీద పెట్టాలని హితవుపలికారు. లేదంటే చరిత్రహీనుడిగా మిగిలిపోవడం ఖాయమని హెచ్చరించారు. నీళ్లు రాకున్నా.. కరెంటు లేకున్నా రేవంత్ రెడ్డిదే బాధ్యత అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. జూన్ 1 నుంచి నేటి వరకు సమ్మక్క బ్యారేజీ నుంచి 105 టీఎంసీల నీరు కిందకు పోయిందని తెలిపారు. నీళ్లన్నీ ఆంధ్రాకు తరలిపోయాయని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం 1.9 టీఎంసీలు మాత్రమే ఎత్తిందని చెప్పారు. నాలుగు రోజులకు ఒక టీఎంసీ ఎత్తవచ్చని.. 50 రోజులకు 12 టీఎంసీలు ఎత్తే అవకాశం ఉందని తెలిపారు. కానీ కనీసం రెండు టీఎంసీలు కూడా ఎత్తలేదని విమర్శించారు. ఇది నేరపూరిత నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. నీ ప్రభుత్వానికి ఏం శిక్ష వేయాలో నువ్వే చెప్పు అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఇన్ని నీళు ఉంటే ఎత్తవా అని మండిపడ్డారు. ఇదేనా రైతులపై నీకు ఉన్న చిత్తశుద్ధి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న దేవాదులను నిర్వహించే సత్తా మీకు లేదా అని అడిగారు. మీ వైఫల్యం వల్ల వరంగల్ జిల్లా వ్యవసాయ సంక్షోభంలో మునిగిపోయిందని అన్నారు.




వరంగల్, కరీంనగర్ జిల్లాలు ఆగమయ్యే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కార్ వైఫల్యమే అని ఆరోపించారు. 22 రిజర్వాయర్ల కెపాసిటీ 12 టీఎంసీలు అని.. ప్రతిరోజు పావు టీఎంసీ ఎత్తవచ్చని తెలిపారు. అంటే ఇప్పటికి 12 టీఎంసీలు ఎత్తిపోయవచ్చని పేర్కొన్నారు. మరెందుకు 22 రిజర్వాయర్లు నింపలేదని ప్రశ్నించారు. దేవాదుల నుంచి 105 టీఎంసీలు కిందకు తరలిపోయాయని తెలిపారు. ఈ రోజు కూడా దేవాదులలో 78 మీటర్ల ఎత్తులో నది ప్రవహిస్తున్నదని పేర్కొన్నారు. 73 మీటర్లు ఉంటే చాలు మోటార్లు నడుస్తాయని.. 78 మీటర్లు ఉన్నప్పటికీ మోటార్లు నడిపించడం లేదని చెప్పారు. ఎందుకు నీళ్లు ఎత్తిపోయడం లేదని, ఏమిటీ నిర్లక్ష్యమని ప్రశ్నించారు. అతి తక్కువ వర్షపాతం పడిన జిల్లా వరంగల్ జిల్లా అని హరీశ్‌రావు తెలిపారు. రెయిన్‌ఫాల్ తక్కువ ఉంటే సమ్మక్క బ్యారేజీ నుంచి నీళ్లు ఎత్తడం లేదని పేర్కొన్నారు. ఎందుకు నీళ్లను కిందకు జారవిడుస్తున్నారని ప్రశ్నించారు. మేం ప్రెస్‌మీట్ పెట్టగానే.. దేవాదులలో రెండు మోటార్లు స్టార్ట్ చేశారని తెలిపారు. మేం ప్రశ్నిస్తే తప్ప నీళ్లు ఎత్తిపోయారా అని నిలదీశారు. ప్రధాన ప్రతిపక్షంగా రైతుల పక్కాన బాధ్యతాయుత పోరాటం చేస్తున్నామని మండిపడ్డారు.దేవాదుల ప్రాజెక్టులో 10 మోటార్లు స్టార్ట్ చేసి సాగునీటిని అందిస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పిన మాటలు నమ్మి రైతులు నారుమడులు పోసుకున్నారని తెలిపారు. ఇప్పుడేమో నీళ్లు ఎత్తడం లేదని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ మాత్రం నీళ్లు ఇవ్వమని చెబుతున్నాడని అన్నారు. మంత్రులది ఒక మాట.. కలెక్టర్‌ది ఒక మాట ఉంటుందా అని మండిపడ్డారు. ప్రపంచమంతా నీళ్లను కాపాడుకుంటే.. మీరు వృథా చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. పాకాల ప్రాజెక్టు కింద 29వేల ఎకరాల ఆయకట్టు ఉందని తెలిపారు. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి అక్కడి రైతులు నాట్లు వేసుకున్నారని, రామప్ప కింద కూడా నాట్లు వేసుకున్నారని పేర్కొన్నారు. రామప్ప కింద 5500 ఎకరాల ఆయకట్టు ఉందని తెలిపారు. నిన్న పాకాల కింద తూములు మూసేశారని పేర్కొన్నారు. నమ్మి నాట్లు వేసుకున్న రైతుల పరిస్థితి ఏంటి అని నిలదీశారు. మంత్రులది ఒక మాట.. కలెక్టర్‌ది ఒక మాట ఉంటుందా అని హరీశ్‌రావు మండిపడ్డారు. రామప్ప కింద తూములు మూసేస్తే రైతుల పరిస్థితి ఏంటని నిలదీశారు. నీళ్లు ఎత్తకుండా కలెక్టర్ ఎందుకు తూములు మూసేయమని చెప్పాడని ప్రశ్నించారు. మంత్రులు చెప్పింది తప్పయితే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్రాప్ హాలీడే ప్రకటించి, రైతులకు డబ్బులు ఇవ్వాలన్నారు. పంటను కాపాడుకోవడానికి రైతులు అష్టకష్టాలు పడతారని హరీశ్‌రావు తెలిపారు. వాటర్ ట్యాంకర్ల ద్వారా నీళ్లు పోసి నార్లు కాపాడుకుంటున్నారని పేర్కొన్నారు. బిందెలు, సీసాలతో పత్తికి బొట్టు బొట్టు నీళ్లు జల్లుకుంటున్నారని చెప్పారు. రైతులకు ఉన్న తపన, సోయి రేవంత్ రెడ్డికి లేదా అని మండిపడ్డారు. నీళ్ల కోసం తెలంగాణ రైతులు ఎంతో తపన పడుతున్నారని తెలిపారు. నీళ్ల ఎత్తిపోతల విషయంలో కూడా వాయిదాలు ఎందుకు అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేక నీళ్లు కిందకు విడిచిపెడుతున్నాడని మండిపడ్డారు.

## దేశ యువత కోసం రాహుల్ పోరాటం

**హైదరాబాద్,జూలై 21 :** యువత భవిష్యత్ కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జీకి బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రధాని నివాసం వద్ద ధర్నా చేపట్టారు. ఈ ఆందోళనకు మద్దతు తెలుపుతూ సీఎం రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ మద్దతుగా నిలిచారని చెప్పారు. యంగ్ ఇండియాకు కాంగ్రెస్ అండగా ఉంటుందని సీఎం పేర్కొన్నారు.

## వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాట్లు చేశారు. కల్యాణం అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. అమ్మవారి కల్యాణం ఘనంగా జరిగిందన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షల మంది భక్తులు తరలివచ్చారన్నారు. ప్రత్యేక సమీక్షలు చేసి, ఇచ్చిన ఆదేశాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పట్లు చేయడంతో ఘనంగా కల్యాణం జరిగిందని తెలిపారు. వికలాంగులు, జోగినిలకు ప్రత్యేక క్యూ లైన్స్ ఏర్పాటు చేయడంతో తోపులాట, తొక్కిసలాట జరగలేదన్నారు. జోగినిలకు ప్రాముఖ్యం ఇవ్వడంతో పాటు వారు తెచ్చిన పట్టువస్త్రాలను అమ్మవారికి చేరవేశామని.. వారిని గ్యాలరీలో తమతో సమానంగా కూర్చునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాల కోసం వరుణయాగం జరుగుతోందన్నారు. నిజాం కాలం నుంచి అమ్మవారికి ప్రాముఖ్యం ఉందన్నారు. అమ్మవారిని దర్శించుకొంటే కోరికలు నేరవేరుతాయని నమ్మకమని చెప్పారు. బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం బ్జడెట్ కేటాయించిందని అన్నారు. ఖర్చుల కోసం దేవదాయశాఖ ఆధ్వర్యంలో ఆలయాలకు బడ్జెట్ కేటాయించామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మహిమగల బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం.. లోకకల్యాణం కోసం ఘనంగా జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## ఎల్‌నినో సవాళ్లపై పక్కా ప్రణాళికలు

(మొదటి పేజీ తరువాయి)

నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. పగటి పూట సోలార్ విద్యుత్ వినియోగం పెంచి ఆర్థిక భారం తగ్గిస్తామని చెప్పారు. ఎల్ నినో కారణంగా వర్షాకాలం లోనూ వేసవిలో ఉన్నంత విద్యుత్ డిమాండ్ ఉందని వివరించారు. గ్రిడ్ స్థిరత్వానికి స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాల వారీగా కూడా ఎల్ నినో అవగాహన సదస్సులు నిర్వహించాలనిఉన్నతాధికారులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు.

## ఉద్యమకారులకు వెంటనే న్యాయం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

స్వతంత్ర సైనిక సమ్మాన్, హైదరాబాద్ లిబరేషన్ మూమెంట్ రూల్ పొజిషన్‌ను స్టడీ చేయాలని ఈ సందర్భంగా ఆ కమిటీకి సూచించారు. వాటిలో ఉన్న విధంగా ఉద్యమకారులకు ప్రయోజనం కలిగించాలని స్పష్టం చేశారు. కేకే కమిటీ అంటే కాలయాపన కమిటీ అనే భావన ఉంది.. అది తప్పని నిరూపించాలని ఆ కమిటీ చైర్మన్‌తో ఆమె పేర్కొన్నారు. ఉద్యమకారుల కోసం బీఆర్ఎస్‌లో అంతర్గతంగా పోరాటం చేసి బలైన వ్యక్తిని తానని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తన సూచనలు, సలహాల ద్వారా ఉద్యమకారులకు కొంత మేలు జరిగితే తన జన్మ ధన్యమైనట్లేనని టీఆర్ఎస్ చీఫ్ కవిత తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులను గుర్తించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి చైర్మన్‌గా కె. కేశవరావును నియమించింది.

## సన్న వడ్ల కుంభకోనం గతంలో జరిగిందేమో

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ఈ కుంభకోణం జరిగి ఉండవచ్చని ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పని పారదర్శకంగా జరుగుతుందని వివరించారు. ధరలు పెంచి టెండర్ కోడ్ చేస్తే.. ఎవ్వరూ ముందుకు రాలేదని అన్నారు. అందుకే మళ్ళీ పిలిచారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటిపారుదలలో ఎక్స్‌పర్ట్ అయితే.. హరీశ్‌ను మంత్రి పదవి నుంచి కేసీఆర్ ఎందుకు తొలగించారంటూ ఉత్తమ్ కుమార్ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. ముందు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటూ హరీశ్ రావుకు సూచించారు. దేవాదులలో 7 పంపులు నడుస్తున్నాయని.. నేడు మరో రెండు అందుబాటులోకి వస్తాయని అన్నారు. రూ.14 వందల కోట్ల సంగతి ఏమిటో ముందు సమాధానం చెప్పాలంటూ హరీశ్ రావును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఎల్‌నినో ప్రభావంతో ప్రభుత్వం అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రవాణా / బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి ఎల్‌నీనో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, కంటింజెన్సీ ప్రణాళికల అమలుపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎల్‌నీనో పరిస్థితుల నేపథ్యంలో వర్షాభావ ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, కంటింజెన్సీ ప్రణాళికలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వర్షాభావ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రతి ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమించగా, ఉమ్మడి వరంగల్ జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి దేవసేనను నియమించినట్లు తెలిపారు. వ్యవసాయం, తాగునీటి లభ్యత, భూగర్భ జలాలు, వర్షాభావ పరిస్థితులపై ప్రత్యేక అధికారులు నివేదికలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తారని చెప్పారు. సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించి అవసరమైన సహాయం కోరనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి, పత్తికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. కోతుల బెడద నివారణ చర్యలపైనా రైతులకు సూచనలు ఇవ్వాలని అన్నారు.దేవాదుల ప్రాజెక్టు మోటార్లు ప్రతిరోజూ పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఏదైనా లోపం తలెత్తితే 24 గంటల్లో మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. దేవాదుల ద్వారా తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. దేవాదుల, సాగునీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఈ సమన్వయాన్ని ములుగు జిల్లా కలెక్టర్ పర్యవేక్షించాలని సూచించారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం కు ఘనంగాసన్మానం

● ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు






జమ్మికుంట జులై 21 ( ప్రజావాణి) :కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రానికి వన మహోత్సవ కార్యక్రమానికి వచ్చినటువంటి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి పూల బుకే అందించడం జరిగింది అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పాల్గొనడం జరిగిందిఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గౌడిశాల పరమేష్ ఎడ్ల కిషన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు అమరేందర్ రెడ్డిగుండారపు సాయి తదితరులు పాల్గొన్నారు

# భీమారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ





భీమారం,జూలై21,ప్రజావాణి:రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా భీమారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఆయన ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి,విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది పనితీరును సమీక్షించారు. అనంతరం స్టేషన్‌కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు.ఎస్ఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియపై ఆరా తీశారు.స్టేషన్ పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు,పరిధిలోని గ్రామాల పరిస్థితులు, శాంతిభద్రతల పరిస్థితి,స్టేషన్ నిర్వహణ తదితర అంశాలపై ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు.5ఎస్ విధానంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులకు,ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు.రౌడీషీటర్లు,సస్పెక్ట్ షీటర్లు, నేరస్తుల ఇళ్లను తరచూ తనిఖీ చేయడంతో పాటు వారి కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అలాగే, తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి,ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు, సంస్థలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

# సమాజం పట్ల బాధ్యత 'ఈతబాయి' విశిష్టత

● డాక్టర్ ముత్యంపేట గంగాధర్ కవిత్వ సంపుటి ఆవిష్కరణ






రాయికల్: జూలై 21(ప్రజావాణి) :సమాజం పట్ల బాధ్యతతో మానవతా విలువలకు అద్దం పడుతూ, జాతీయతా విలువలపై విమర్శనాత్మకంగా డాక్టర్ ముత్యంపేట గంగాధర్ రచన 'ఈతబాయి' కవిత్వం నిలుస్తుందని రాయికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ అన్నారు.తెలంగాణ తెలుగు పరిశోధక మండలి జగిత్యాల వారు ప్రచురించిన 'ఈతబాయి' పుస్తకాన్ని మంగళవారం రచయిత ముత్యంపేట గంగాధర్ అందజేసిన సందర్భంగా మహేశ్వర శర్మ మాట్లాడారు.మల్యాల మండలం తక్కళ్లపెల్లి గ్రామ వాసి అయిన గంగాధర్ ప్రస్తుతం సుద్దపెల్లి ఉన్నత పాఠశాలలో తెలుగు భాష బోధన చేస్తున్నారు. తెలంగాణ ప్రాంత వాడుక భాష పదాలను ఉపయోగించి ఆయన రాసిన యాభై తొమ్మిది కవితలను 'ఈతబాయి' సంపుటిగా వెలువరించారని వివరించారు.'ఈతబాయి' కవితలో చిన్నతనంలో గ్రామీణ ప్రాంతాలలో పిల్లలు వేసవి కాలంలో ఈతకు వెళ్లే అంశాన్ని వర్ణిస్తూ,"అంబటాళ్ల నుంచి గండ్లనే మా యాడకట్టు పోరగాండ్లకు బుర్రకాయ గట్టి ఈతలు నేర్పించటోళ్లం గడ్డమీది కెళ్ళి కీకలేసుకుంట దుంకుడు సూరుగొట్టుడు"అంటూ తెలంగాణ వాడుక భాషకు జీవం పోశారన్నారు.'నాయిన్న అంగీ' కవితలో తన తండ్రి అంగీ తొడుక్కోవాలన్న చిన్న పిల్లాడి ఆతృతను, నాన్న కష్టం, పేదరికాన్ని వివరించారని పేర్కొన్నారు.ఈ పుస్తకంలోని కవితలన్నీ మన కళ్ల ముందు కదలాడే సంఘటనలుగా కనిపిస్తాయని, సమాజంలో చైతన్యం కలిగించే మరింత గాఢమైన కవిత్వం గంగాధర్ వెలువరించాలని మహేశ్వర శర్మ ఆశిస్తూ అభినందనలు తెలిపారు.

## గోమాతల సంరక్షణ కోసం గోశాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం మంజూరు చేయాలని తహసీల్దార్ ఎంఆర్వోకి వినతిపత్రం

● పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుపూదరి రేణుక శివకుమార్ గౌడ్



జమ్మికుంట జులై 21 (ప్రజావాణి)జమ్మికుంట పట్టణంలో గోమాతల సంరక్షణ కోసం గోశాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం మంజూరు చేయవలసిందిగా వినతిపత్రం సమర్పించడం జరిగిందిఈ సందర్భంగా తహసీల్దార్ ఎంఆర్వో మా వినతిని ఎంతో శ్రద్ధగా ఆలకించి సమస్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి సానుకూలంగా స్పందించడం మాకు ఎంతో ఆనందాన్ని కలిగించిందిజమ్మికుంట పట్టణంలో గోమాతల రక్షణ సంరక్షణ కోసం గోశాల ఏర్పాటు అత్యంత అవసరమని వివరించగా సంబంధిత నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం అభినందనీయంప్రజల సమస్యల పట్ల స్పందిస్తూ మానవత్వంతో వ్యవహరించిన గౌరవనీయులైన తహసీల్దార్ ఎంఆర్వోకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ త్వరలోనే గోశాల ఏర్పాటుకు స్థలం మంజూరై ఈ గొప్ప కార్యక్రమం కార్యరూపం దాల్చాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము

# మెడికల్ బోర్డులో కార్మికులకు అన్యాయం

● హెచ్ఎంఎస్ నల్ల బ్యాడ్జీల నిరసన

శ్రీరాంపూర్, జూలై 21,ప్రజావాణి:సింగరేణి యాజమాన్యం ఇటీవల నిర్వహించిన మెడికల్ బోర్డులో కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని నిరసిస్తూ హెచ్ఎంఎస్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీరాంపూర్ ఏరియాలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సంఘం అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు, ప్రధాన కార్యదర్శి సారథ్యంలో ఇందారం వన్ ఏ, ఇందారం ఓసీపీ గనుల వద్ద కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి యాజమాన్య వైఖరికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు తిప్పారపు సారయ్య మాట్లాడుతూ.. గత 30 నెలలుగా సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం వల్ల సుమారు రెండు వేల మంది దరఖాస్తుదారులైన కార్మికులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వీసు కాలం పూర్తి కావస్తున్న



తరుణంలో కార్మికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. మొదటి విడత 'బాయి బాట' కార్యక్రమానికి వచ్చిన కల్వకుంట్ల కవితను కార్మికులు కలిసి తమ బాధలను చెప్పుకోగా, జూలై 20వ తేదీ లోపు బోర్డు నిర్వహించకపోతే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని ఆమె యాజమాన్యాన్ని హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు.ఆతో దిగివచ్చిన సింగరేణి యాజమాన్యం అట్టహాసంగా మెడికల్ బోర్డు ప్రకటించి, కేవలం 120 మందిని మాత్రమే పిలిచిందని విమర్శించారు. అందులోనూ కేవలం 24 మందిని మాత్రమే మెడికల్ అన్‌ఫిట్‌గా ప్రకటించి, మిగిలిన 2,000 మంది దరఖాస్తుదారులకు తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడిని మెడికల్ అన్‌ఫిట్ చేసి, వారి వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పాత పద్ధతిలోనే నెలలో రెండు సార్లు మెడికల్ బోర్డులు నిర్వహించాలన్నారు. లేనిపక్షంలో కవితక్క నేతృత్వంలో ఆమరణ దీక్ష తప్పదని హెచ్చరించారు. గత 30 నెలలుగా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా ఉన్న ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలు కార్మిక సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమయ్యాయని, గనుల వద్ద ఆయా సంఘాలను కార్మికులు నిలదీయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, సెంట్రల్ ఉపాధ్యక్షులు మీస కొమురయ్య, దుర్గం లక్ష్మణ్, పులి రాజేందర్, ఎస్కే వలి, తన్వీర్, కండె సమ్మన్న, దస్తగిరి, రెహమాన్, కొట్టె సురేష్, కొల్లూరు శ్రీనులతో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# దుబ్బాకలోనే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని గారిని కలిసిన దుబ్బాక డెవలప్మెంట్ ఫోరమ్ అఖిలపక్ష నాయకులు

ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం సిద్దిపేట జిల్లా ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక డెవలప్మెంట్ ఫోరమ్ అఖిలపక్ష నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన స్కిల్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ను దుబ్బాక నియోజకవర్గంలో, ముఖ్యంగా దుబ్బాక పట్టణంలోనే ఏర్పాటు చేయాలని మంత్రి గారిని కోరారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు కూడా అఖిలపక్ష నాయకులతో కలిసి తమ విజ్ఞప్తిని మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు.వినతిపత్రంపై మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గారు సానుకూలంగా స్పందించారు.కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్,వైస్ చైర్ పర్సన్ ఆస సులోచన స్వామి,2వ వార్డు బిజెపి కౌన్సిలర్ గంభీర్



పూర్ కనకరాజు,అధికం బాలకిషన్ కౌన్సిలర్ బిఆర్ఎస్, కోన వెంకట స్వామి గౌడ్ కౌన్సిలర్ బిఆర్ఎస్, 9వ వార్డు వనం రమేష్ కౌన్సిలర్ బిఆర్ఎస్,11 వ వార్డు కౌన్సిలర్ నందల శ్రీకాంత్ బిఆర్ఎస్,12వ వార్డు కౌన్సిలర్ బండి శ్రీలేఖ రాజు బిఆర్ఎస్,14వ వార్డు కౌన్సిలర్ తునికి సురేష్ కాంగ్రెస్,15 వ వార్డు కౌన్సిలర్ అనంతుల భాగ్యమ్మ శ్రీనివాస్,16వ వార్డు కౌన్సిలర్ దేవుని రాజు,BRS, 17వ వార్డు కౌన్సిలర్ చాంద్ మియా,BRS 18వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి నరేందర్ కాంగ్రెస్ 20 వ వార్డు కౌన్సిలర్ ఐరెని అఖిల సాయి తేజ గౌడ్ కాంగ్రెస్, కో-ఆప్షన్ నెంబర్ ఆస యాదగిరి BRS, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి పంతులు, బిజెపి పట్టణ అధ్యక్షులు గొల్ల శ్రీకాంత్ యాదవ్,దిశా బోర్డు కమిటీ మెంబర్ సుంకోజి ప్రవీణ్ BJP,దుబ్బాక AMC చైర్మన్ కొంగరి రవి,pacs వైస్ చైర్మన్ కాల్వ నరేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్,దుబ్బాక కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లుగారి రామచంద్ర రెడ్డి, pacs డైరెక్టర్ బోయయాదగిరి,పోతారం గ్రామమాజీ సర్పంచ్ గడిల జనార్దన్ రెడ్డి,సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# బాలవికాస ఆధ్వర్యంలో సన్‌రైజ్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం

● గాగిల్లాపూర్‌లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

బెజ్జంకి, జూలై 21(ప్రజావాణి):సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో, బాలవికాస సంస్థ సహకారంతో సన్‌రైజ్ హాస్పిటల్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ఘన విజయం సాధించింది. ఈ శిబిరాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ శిబిరంలో మొత్తం 214 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 186 మందికి షుగర్ పరీక్షలు, 78 మందికి ఈసీజీ పరీక్షలు నిర్వహించగా, అందరికీ బీపీ పరీక్షలు, వైద్యుల సంప్రదింపులు, అవసరమైన వారికీ ఉచిత మందులు అందజేశారు.ఈ సందర్భంగా పులి కృష్ణ మాట్లాడుతూ, "గ్రామీణ



ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో అవసరం. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో బాలవికాస సంస్థ, సన్‌రైజ్ హాస్పిటల్ చేస్తున్న సేవలు అభినందనీయం" అన్నారు.సర్పంచ్ ఎర్రల జానకిరాజు మాట్లాడుతూ, "మా గ్రామ ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యము.ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించిన బాలవికాస సంస్థ, సన్‌రైజ్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాము" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రల జానకి రాజు, ఉప సర్పంచ్ చింతలపల్లి పద్మ, వార్డు సభ్యులు బండిపెల్లి రమేష్, చింతలపల్లి లతకొండల్ రెడ్డి, కొమిరే రమ శ్రీనివాస్, సొల్లు బాలయ్య, న్యాలం శారద శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పైడిపల్లి శంకర్, మాజీ సర్పంచ్‌లు పులి శ్రీనివాస్, మచం శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గర్రెపల్లి అంజయ్య, బొమ్మరవేణి సంతోష్,పంచాయతీ కార్యదర్శి పాము రాజేంద్ర ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ బుర్ర రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం జన్మదిన వేడుకలు

జమ్మికుంట జులై 21 (ప్రజావాణి):జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం జన్మదిన వేడుకలను మంగళవారం మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి పండ్లు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ సహకారంతో ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద రెండవ వ్యవసాయ మార్కెట్ గా గుర్తింపు పొందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ గా రైతులకు సేవ చేసే అదృష్టం దక్కడం ఆనందంగా ఉందన్నారు. తన భర్త సదానందం 22 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశాడని అందుకు గుర్తింపుగా తమకు మార్కెట్ చైర్పర్సన్ గా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం కల్పించడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ రైతాంగానికి పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్ ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని వర్తింపజేసిన




సందర్భంగా ముఖ్యమంత్రికి మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు తన పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిపించిన మార్కెట్ ఉద్యోగులకుసిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారుఅనంతరం మార్కెట్ కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూమార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం రైతుల సంక్షేమం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు రైతాంగ సమస్యల పరిష్కారంలో




చైర్ పర్సన్ చూపుతున్న చొరవ అభినందనీయమని అన్నారు భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేసి రైతులకు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో మార్కెట్ సహాయ కార్యదర్శి రాజా సూపర్వైజర్స్ బాబా సురేందర్ అరుణ్ ప్రదీప్ శంకర్ రెడ్డి వీరన్న సంపత్ గట్టయ్య తదితరులు పాల్గొన్నారు

# రైతు సదస్సుకు పెద్దపల్లి నుంచి భారీగా బీఆర్ఎస్ శ్రేణుల తరలింపు

పెద్దపల్లి, జూలై 21:మంచిర్యాల్ నియోజకవర్గంలోని లక్షేపేట్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు (కేటీఆర్) నిర్వహించిన రైతు సదస్సుకు పెద్దపల్లి నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజల తరపున బీఆర్ఎస్ పార్టీ బలంగా వినిపిస్తోందని అన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని పేర్కొన్నారు.ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై లక్షేపేట్ రైతు సదస్సులో పార్టీ వర్కింగ్





ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్ నాయకులు,ఉప్పు రాజ్కుమార్ సతీష్ గౌడ్ మాజీ ఎం పి టి సి రాజయ్య ముత్యాల కాశీపాక వాసు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# విద్యార్థులపై లాఠీచార్జి అమానుషంకేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను భర్తరఫ్ చేయాలి

- నీట్ ను రద్దు చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి
- మండల కమిటీ సభ్యులు వడ్లూరి కిషోర్

**జమ్మికుంట జూలై 21 (ప్రజావాణి)**ఢిల్లీలో నిరసనకారులపై లాఠీచార్జి, దౌర్జన్య కాండను నిరసిస్తూ జమ్మికుంట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేశారు ఈ సందర్భంగా వాసుదేవరెడ్డిమాట్లాడుతూ బీజేపీప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు యువత పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారని అన్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులు యువతపై పోలీసులు టియర్ గ్యాస్ వాటర్ కెనాన్లు ప్రయోగించి లాఠీచార్జ్ చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారుప్రశ్నపత్రాల లీకేజీలకు బాధ్యత వహిస్తూ తన కేబినెట్‌లోని మంత్రిని కూడా రాజీనామా చేయించలేని దుస్థితిలో ప్రధానమంత్రి ఉన్నారని విమర్శించారు పేపర్ లీకేజీల వల్ల 21 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు కోల్పోయినా కేంద్ర ప్రభుత్వం బీజేపీ నాయకత్వం స్పందించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ప్రతి అంశాన్ని రాజకీయాలు చేసే బీజేపీ నాయకులు ప్రశ్న పత్రాల లీకేజీలో ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారురాష్ట్రాల హక్కులను దెబ్బతీస్తున్న ఎన్ టి ఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు పేపర్ లీకేజీలపై విద్యార్థుల భవిష్యత్తుపై ఎందుకు స్పందించడం లేదని విమర్శించారుగాయపడిన విద్యార్థి నిరుద్యోగులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారునీట్ పేపర్ లీకేజీ కుంభకోణంపై దేశవ్యాప్తంగా చెలరేగిన విద్యార్థి, యువజన



ఉద్యమం చారిత్రాత్మకమైనదన్నారువిద్యార్థుల ప్రవాహాన్ని అడ్డుకోవడానికి మోదీఅమిత్ షా ప్రభుత్వం తీవ్ర నిర్బంధాలకు పాల్పడిందన్నారు.అనేక లోకల్ రైళ్లను రద్దు చేసిందనీ జంతర్ మంతర్ పరిసర ప్రాంతాలను దిగ్బంధం చేసిందన్నారు ఢిల్లీని పోలీసు శిబిరంగా మార్చిందన్నారుఅయినప్పటికీ అన్ని నిర్బంధాలను ఛేదించి వేలాది మంది విద్యార్థులు పార్లమెంట్ స్ట్రీట్‌కు చేరుకుని తమ నిరసనను విజయవంతంగా నిర్వహించారన్నారు లాఠీలు బారికేడ్లు, టియర్ గ్యాస్ ప్రజా ఉద్యమాలను ఆపలేవని దేశ యువత నిరూపించిందన్నారు ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఢిల్లీకి రావడం మోదీ ప్రభుత్వంపై దేశ యువతలో తీవ్రమైన వ్యతిరేకతకు నిదర్శనమన్నారూ. ఈ ప్రజాగ్రహాన్ని ఆత్మపరిశీలన చేసుకుని విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం, బిజెపి ఫాసిస్టు పాలనకు తగినట్టుగా పోలీసు దమనకాండకు పాల్పడిందన్నారునిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థి నాయకులపై కూడా లాఠీచార్జి చేసి టియర్ గ్యాస్ ప్రయోగించడం అత్యంత క్రూరమైన అమానవీయమైన చర్య అన్నారుప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కుపై జరిగిన ఈ దాడిని దేశ ప్రజలు ఎన్నటికీ క్షమించరన్నారు



లాఠీలు టియర్ గ్యాస్ అరెస్టులు పోలీసు నిర్బంధాలతో దేశ యువతను భయపెట్టవచ్చని మోదీ ప్రభుత్వం భ్రమపడుతోందనీ ఫాసిస్టు నిర్బంధాలతో విద్యార్థి యువజన ఉద్యమాలను అణచి వేయడం ఎవరి తరం కాదనీ ఎంత దమనకాండ పెరిగితే అంత తీవ్రంగా ప్రజా ఉద్యమాలువిస్తరిస్తాయన్నారునీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలన్నారు. విద్యార్థులపై జరిగిన నిరంకుశ దమనకాండకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర హోంమంత్రి అమిత్ షా పూర్తి బాధ్యతవహించాలన్నారుప్రజాస్వామ్యాన్ని పోలీసు బూట్ల కింద నలిపివేసే ప్రతి ప్రయత్నాన్ని దేశ ప్రజలు విద్యార్థులు యువజనులు ఐక్యంగా తిప్పికొడతారన్నారు సిపిఎం పార్టీ విద్యార్థులు యువజనుల న్యాయమైన ఉద్యమానికి తన సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటిస్తోందన్నారుదేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య, లౌకిక, ప్రగతిశీల శక్తులన్నీ విద్యార్థుల ఉద్యమానికి అండగా నిలబడి ఫాసిస్టు దమనకాండను ఐక్యంగాప్రతిఘటించాలన్నారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్ మండల కమిటీ సభ్యులు దండిసతీష్ గడ్డం శోభన్ మారేపల్లి కిరణ్ సిరికొండ పోచయ్య వేషాల రమేష్ పుల్ల కరుణాకర్ నిమ్మల నాగరాజు పుల్ల నరేష్ నిమ్మల నాగరాజు కేసాని రమేష్ ఉడుత నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# గొర్తి ఈశ్వరయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రాణికి 15 వేల నగదు ప్రధానోత్సవం...

- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ట్రస్ట్ అండ దండలు.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 21**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల గంజ్ నందు గొర్తి ఈశ్వరయ్య ట్రస్ట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో పాఠశాల టాపర్ సుబ్బురు రాణికి ట్రస్టు వ్యవస్థాప ఫౌండర్ ఉషబాల , పవన్ కుమార్ లు మంగళవారం రోజున 15 వేల రూపాయల నగదు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు ఉషబాల , పవన్ కుమార్ లు మాట్లాడుతూ మా తల్లి దండ్రుల జ్ఞాపకార్థం ఇలాంటి ట్రస్ట్ ను ప్రారంభించి ప్రతి ఏటా ఇటువంటి నగదు పురస్కారాలను అందిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా




భువనగిరి పట్టణంలోని స్థానిక గంజ్ ఉన్నత పాఠశాలలో గత 15 సంవత్సరాలు గా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి ఉత్తీర్ణత కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్రం నుంచి నగదు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరుగు తుంది. ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఉత్తీర్ణత కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ట్రస్టు చైర్మన్ ఆదేశాల మేరకు నగదు బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని , ఇలా ప్రతి ఏటా విద్యార్థులకు ట్రస్టు అండగా నిలుస్తుందని , ఈ సంవత్సరం కూడా మంచి ఉత్తమ ఫలితాలలో పాఠశాల టాపర్లుగా నిలిచే వారికి నగదు బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని అందువలన పాఠశాల విద్యార్థులు గురువులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని పరీక్షలలో మంచి మార్కులతో అటు తల్లిదండ్రులకు ఇటు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చేలా కృషితో నాస్తి దుర్భిక్షం అనే విధంగా విద్యార్థులు పట్టుదలతో చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు శ్రీనాథ్ రెడ్డి , కిరణ్ , తిరుపతి రెడ్డి , పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కట్కూరి ప్రభాకర్ , పాఠశాల ఉపాధ్యాయ బృందం , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డెంగీపై బ్రహ్మాస్త్రం.. క్యుడెంగా...

- అందుబాటులోకి వ్యాధి నివారణ టీకా.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 21** ప్రజారోగ్యానికి సవాలు విసురుతున్న 'డెంగీ' మహమ్మారి అంతానికి పరిష్కారం దొరికింది. డెంగీ నివారణకు దేశం లోనే తొలిసారి ఒక టీకా అందుబాటులోకి రాబోతోంది. జపాన్‌కు చెందిన ప్రముఖ బయో ఫార్మా సంస్థ తకేడా అభివృద్ధి చేసిన 'క్యుడెంగా' వ్యాక్సిన్ (టీకా) ను భారత మార్కెట్లో ప్రవేశ పెట్టేందుకు డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డీసీజీఐ) అనుమతి మంజూరు చేసింది. ఈ విషయాన్ని తకేడా బయో ఫార్మాసూటికల్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ప్రకటించింది. 4 సంవత్సరాల వయసు నుంచి , 60 ఏళ్ల వయసు వారి వరకు అందరూ ఈ వ్యాక్సిన్‌ను తీసుకోవచ్చు. గతంలో డెంగీ వ్యాధి




బారిన పడిన వారు సైతం , ఈ టీకా తీసు కోవడం ద్వారా భవిష్యత్ లో దాన్నుంచి దీర్ఘకాలం పాటు రక్షణ పొందొచ్చు. ఎటువంటి ముందస్తు పరీక్షలు చేయించు కోవాల్సిన అవసరం లేదు. మూడు నెలల విరామంతో 0.5 ఎంఎల్ చొప్పున రెండు డోసులు తీసు కోవాల్సి ఉంటుంది. డెంగీలో నాలుగు ఉప రకాల (సెరోటైప్స్) నుంచి రక్షణనిస్తుంది. క్యుడెంగా వ్యాక్సిన్‌ను 2022లో ఆవిష్కరించగా , 43 దేశాలు (భారత్ సహా) అనుమతులు ఇచ్చాయి. ఇప్పటి వరకు 4.3 కోట్ల డోసులను ప్రజలకు ఇచ్చి చూడగా , మంచి ఫలితాలు కనిపించాయి. ఈ టీకా తీసుకున్న ఏడేళ్ల తర్వాత కూడా , 90 శాతం మందికి డెంగీ కారణంగా ఆస్పత్రిలో చేరకుండా రక్షణ లభించినట్లు తెలిసింది. ఇప్పటి వరకు ఏడేళ్ల డేటానే అందుబాటులో ఉంది. కానీ , అంతకు మించి దీర్ఘకాలం రక్షణ నిస్తుందని తకేడా చెబుతోంది. పిల్లలు,పెద్దల్లోనూ ఈ టీకా సురక్షితమని, ఎలాంటి దుష్ప్రభావాలు చూపించడం లేదని వెల్లడైంది. ఇప్పటి వరకు డెంగీ నివారణకు చికిత్స ఏదీ లేదు. వైరల్ జ్వరం బారిన పడి , పరిస్థితి తీవ్రంగా మారినా సాధారణ చికిత్సలతోనే కోలుకునేలా చేస్తున్నారు.

# వంగపల్లి పిఎసిఎస్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం...

- పాల్గొన్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 21**యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం రోజున ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్. , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పిఎసిఎస్ చైర్మన్ నెమ్మాని సుబ్రహ్మణ్యం , పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం చైర్మన్ నెమ్మాని సుబ్రహ్మణ్యంను పిఎసిఎస్ కార్యాలయ చైర్మన్ కుర్చీలో కూర్చో బెట్టి , పదవీ బాధ్యతలను అధికారికంగా స్వీకరింప జేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య నూతన చైర్మన్‌ను శాలువాతో సన్మానించి , రైతులకు అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రాథమిక



వ్యవసాయ సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటివని అన్నారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు , ఎరువులు , పంట రుణాలు , ధాన్యం కొనుగోలు , వ్యవ సాయానికి సంబంధించిన అన్ని సేవలను పార దర్శకంగా అందించడంలో పిఎసిఎస్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని , ముఖ్యమంత్రి నాయకత్వంలో రైతు సంక్షేమం , గ్రామీణా భివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రజా సంక్షేమ పాలన కొన సాగుతోందని అన్నారు.రైతులకు అవసరమైన సౌకర్యాలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని , సహకార సంఘాలు రైతులకు మరింత చేరువై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు .ప్రజలకు పారదర్శకమైన , జవాబు దారీతనంతో కూడిన పాలన అందించడ మే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని , ప్రతి గ్రామంలో అభివృద్ధి ఫలాలు అందేలా ప్రభుత్వం నిరంతరం పని చేస్తోందని బీర్ల అయిలయ్య తెలిపారు.

# తారా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టుల నియమాకానికి దరఖాస్తుల ఆహ్వానం



**మన ప్రజావాణి ప్రతినిధి సంగారెడ్డి జూలై 21:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాల విద్య ఆదేశాలకు అనుగుణంగా 2026-27 సంవత్సరానికి గాను తారా ప్రభుత్వ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ . ఎం.ప్రవీణ తెలిపినారు.తారా ప్రభుత్వ కళాశాల లో అతిథి ఆద్యాపకులుగా పనిచేయుటకు ఇంగ్లీషు -3 తెలుగు-2 బి. బి. ఏ-2, బి .బి. ఏ. రిటైలింగ్- 1, బి.కామ్ BFSI -1బి. కామ్ HR -1 బి. సి. ఏ.- 2, కెమిస్ట్రీ-1 ఫార్మా -1 ఎకనామిక్స్ -1 హిస్టరీ-1 పొలిటికల్ సైన్స్ -1 పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ -1 కంప్యూటర్ సైన్స్ మరియు అప్లికేషన్స్ -4, డేటా సైన్స్ -1, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ -1 విభాగాలలో ఖాళీలు ఉన్నాయని, వాటికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపినారు. ఈ పోస్టులకు పీ.జీ. తో పాటు నెట్ /సెట్/ పీహెచ్డీ వంటి ఉన్నత విద్యార్హతలు కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపినారు. అభ్యర్థులు దరఖాస్తు ఫారాలను సంబంధిత విద్యార్హతలు, బోధన అనుభవము ధృవపత్రాలతో తారా కళాశాలలో 23-7-2025 సాయంత్రము 4 గంటలలోపు సమర్పించాలని, దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులకు 24 -7 -2025 తేదీన తారా ప్రభుత్వ కళాశాలలో ఉదయం 10 గంటలనుండి ఇంటర్వ్యూ మరియు డెమో కు హాజరుకావాలని తెలిపినారు. అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక జిరాక్స్ సెట్ ను తీసుకొని కళాశాలలో 23-7-2025 సాయంత్రం 4 గంటలలో లోపు సమర్పించాలని తెలిపినారు

# ప్రథమ స్థానంలో నిలిపేలా సార్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**ప్రజావాణి మిర్యాలగూడ జులై 21:**ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత మరియు సార్ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షబ్బీర్ అలీ సమక్షంలో మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, వార్డ్ ఇన్‌చార్జ్‌లు, బూత్ లెవల్ ఏజెంట్లు బి ఎల్ ఎలతో సమీక్షా సమావేశం నిర్వహించారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, సార్ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసే అత్యంత కీలకమైన ప్రక్రియ అని అన్నారు అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడంతో పాటు, ఎలాంటి తప్పులు, లోపాలు లేకుండా ఓటరు జాబితాను రూపొందించడంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.ప్రతి బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సార్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని,సార్ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేసి రాష్ట్రంలోనే మిర్యాలగూడ నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలిపే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ సమన్వయంతో, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత , మరియు నియోజకవర్గ ఇన్‌చార్జ్ షబ్బీర్ అలీ, మాట్లాడుతూ, పార్టీ శ్రేణులు బూత్ స్థాయి నుంచి సమర్థవంతంగా పనిచేసి నిర్ణీత గడువులోగా సార్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి రాష్ట్రంలో మిర్యాలగూడకు ఆదర్శ స్థానాన్ని తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ , వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ , పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, వార్డ్ ఇన్‌చార్జ్‌లు, బూత్ లెవల్ ఏజెంట్లు బి ఎల్ ఎ లు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఓపెన్ టెన్త్ అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ



**చిత్తూరు జూలై 21 ప్రజావాణి:** ఆంధ్రప్రదేశ్ ఏపీ ఓపెన్ స్కూల్ ద్వారా 2026-27 విద్యా సంవత్సరానికి ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాల కరపత్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఏపీ ఓపెన్ స్కూల్ నందు 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభమైన సందర్భంగా జిల్లా సమన్వయకర్త మరియు అసిస్టెంట్ కమిషనర్ జయ ప్రకాష్ నాయుడు, డీఈవో కార్యాలయము నందు జిల్లా విద్యాశాఖ అధికారిచే కరపత్రాలను, పోస్టర్లను ఆవిష్కరింప చేయడం జరిగింది. అనంతరం ఏపీ ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించి డీఈవో మాట్లాడుతూ 14 సంవత్సరాలు పూర్తి అయిన వారు చదవడం, రాయడం, తెలిసినవారు పదో తరగతిలో ప్రవేశం పొందవచ్చని పదో తరగతి ఉత్తీర్ణులై 15 సంవత్సరాలు నిండిన వారు ఇంటర్మీడియట్ లో చేరేందుకు ప్రతి ఒక్కరికి ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం సువర్ణావకాశం కల్పించబడిందని,పాఠశాల విద్యను మధ్యలో నిలిపేసిన వారు పదో తరగతి లేదా ఇంటర్మీడియట్లో ఫెయిల్ అయిన వారు, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చే గుర్తించబడిన ఏపీ ఓపెన్ స్కూల్ ఎస్ ఎస్ సి సర్టిఫికెట్ ఉన్నత విద్య వకాశాలకు, లైసెన్సులకు,ఆటో డ్రైవర్లకు, డ్వాక్రా మహిళలకు, ఉపయోగ పడుతుందని,ఏపీ ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ రెగ్యులర్ ఇంటర్మీడియట్‌తో సమానమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ కార్యాలయ సిబ్బందులు పాల్గొన్నారు.

# సువర్ణ వనమాలకు మంత్రి శ్రీధర్ బాబు నివాళి





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 21, ప్రజావాణి:**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు సహోదరి, మంథని మాజీ సర్పంచ్ స్వర్గీయ సువర్ణ చంటయ్య సతీమణి శ్రీమతి సువర్ణ వనమాల (91) బుధవారం తెల్లవారుజామున కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వృద్ధాప్య సంబంధిత అనారోగ్యంతో చికిత్స పొందుతూ కన్నుమూశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్, చొప్పదండి ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం, జిల్లా, రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గంగాదేవి పార్కులో శ్రీకృష్ణుని విగ్రహ ఆవిష్కరణ

- కాటిపల్లి నారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం



**రాయికల్: జూలై 21 (ప్రజావాణి)** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని గంగాదేవి పార్కులో మంగళవారం శ్రీకృష్ణుని విగ్రహాన్ని కాటిపల్లి నారాయణరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను పార్కులో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ వ్యాపార నిమిత్తం హైదరాబాదులో స్థిరపడినప్పటికీ సొంత ఊరుకు ఎంతోకొంత తన వంతు సహాయం చేసే భాగ్యం కలిగిందని అన్నారు. గంగాదేవి పార్కు నిర్వాహకులు, ప్రకృతి ప్రేమికుడు సత్యం గౌడ్ తన తండ్రి కీర్తిశేషులు లింబాద్రిగౌడ్ జ్ఞాపకార్థం పార్కులో శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, పంచాయతీ కార్యదర్శి తోట రాజేష్, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, యువకులు, గ్రామ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటల సాగుపై రైతులతో అవగాహన సదస్సు

- రైతులు వ్యవసాయ అధికారుల సూచలు సలహాలు పాటించాలి
- సర్పంచ్ సామల్ల దేవరాజ్



**వీర్నపల్లి జూలై 21 ప్రజావాణి:** గ్రామ సర్పంచ్ సామల్ల దేవరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు కంచర్ల గ్రామ పంచాయతీ ఆవరణలో రైతులతో వ్యవసాయ సాగు నీటి కరువుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా వచ్చిన మండల ఇన్చార్జ్ ఏ ఇ ఓ హేమాజీ మాట్లాడుతూ, వర్షాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. వరి, మొక్కజొన్న వంటి అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా కంది పెసర, మినుము, సజ్జలు, వేరుశనగ, ఆముదం వంటి ఆరుతడి పంటలను సాగు చేస్తే రైతులకు నష్టాలు తగ్గుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఇ ఓ రైతులకు పాలు సూచనలు చేశారు రైతులు ఉన్న నీటితోనే ఎక్కువ విస్తీర్ణంలో పంటలు వచ్చేలా ఆరుతడి పంటలను సాగు చేయాలనీ ఆరుతడి పంటలకు ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలు, బీమా సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ వ్యవసాయ అధికారులను సంప్రదించి విత్తనాలు, ఎరువుల వాడకంపై రైతులు సరైన మార్గదర్శనం తీసుకోవాలని అన్నారు ప్రభుత్వం ఇచ్చే రైతు భరోసా నిధులను రైతులు సకాలంలో సాగు పనులకు ఉపయోగించుకోవాలని సూచించారు రైతులు సంఘటితంగా ఉండి, ప్రభుత్వ సూచనలు పాటించడం ద్వారా రైతులు ఈ యాసంగిలో అరుతడి పంటలతో మంచి దిగుబడులు సాధించవచ్చని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో , గ్రామ కార్యదర్శి , వార్డు సభ్యులు, వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సి ఎం రిలీఫ్ ఫండ్ 2,50,000/- లక్షలు అందజేసిన పి ఏ సి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి : జూలై 21(ప్రజావాణి):** మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ కి చెందిన నాగభూషణ రావు కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి CMRF LOC ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన CMRF - LOC మంజూరి పత్రాన్ని గౌరవ మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబానికి అందచేసిన గౌరవ పి ఏ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు పేదల పక్షపాతి అని పి ఏ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పి ఏ సి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన గౌరవ పి ఏ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న శ్రీ చైతన్య హై స్కూల్, అనిగండ్లపాడు విద్యార్థిని జక్కులూరి సహస్ర



**పెనుగంచిప్రోలు జులై 21 మన ప్రజావాణి** పిల్లల చదువుకు పేదరికం, కుటుంభ పరస్థితులు అడ్డు కాకూడదు.. స్కూల్స్ ప్రిన్సిపాల్స్ నగేష్, నరేష్ సహస్రను అభినంధించిన స్కూల్స్ టీచర్స్, కుటుంభ సభ్యులు, పలువురు కుటుంబాలలో పిల్లలు చిన్న చిన్న ప్రతి కూల పరస్థితులకే తొందరపాటు నిర్ణయాలు తీసుకొనే ఈ రోజుల్లో తన కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి, చదువుకోడమే భారంగా ఉన్న పరస్థితుల్లో తన వారి ప్రోత్సాహంతో ముందుకెళ్ళి, మంచి విజయాన్ని సాధించింది జక్కులూరి సహస్ర. ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం... చదువులో ముందున్న విధ్యార్థులకు ఇచ్చిన ప్రోత్సాహలలో బాగంగా మండలంలోని అనిగండ్లపాడు శ్రీ చైతన్య హై స్కూల్ లో పదవ తరగతి చదివిన జక్కులూరి సహస్ర సోమవారం విజయవాడ లో కలెక్టర్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్ అవార్డు అందుకుంది. సహస్ర చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి ఎంతో మానసిక ధైర్యాన్ని కోల్పోయినప్పటికిని తన కుటుంభ సభ్యులు ప్రోత్సాహంతో తిరిగి చదువును కంటిన్యూ చేసింది. ఆర్థిక భారం మూలాన చదువుకోవడమే సవాలుగా మారిన పరస్థితుల్లో ఆమె పరస్థితిని తెలిసి, ఆమెకు అండగా స్కూల్ ప్రిన్సిపాల్స్ నగేష్, నరేష్ లు వెనకుండి అన్ని తామై ఆమెను ముందుకు నడిపారు. దీంతో ఈ సంవత్సరం తమ స్కూల్ లో 10 వ తరగతిలో స్కూల్ మొదటి ర్యాంక్ సాధించింది. ఈ సందర్బంగా స్కూల్ ప్రిన్సిపాల్స్ నగేష్, నరేష్ లు మాట్లాడుతూ అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తున్న మన దేశంలో గ్రామాల్లో విధ్యార్థుల చదువుకు ఆటంకంముగా యే ఇబ్బంది ఉండకూడదని, చదువును ధ్యేయంగా చేసుకోని ముందుకు వెళ్లాలని కోరారు. ఈ సందర్బంగా సహస్ర మాట్లాడుతూ తనను ప్రోత్సహించిన స్కూల్ యాజమాన్యానికి, టీచర్స్ కు, తన కుటుంభ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపింది. కాగా తనకున్న ప్రతి కూల పరస్థితుల్లో కూడా సహస్ర సాధించిన విజయానికి తను తెలిసిన ప్రతి ఒక్కరు ఆమెను అభినందిస్తూ తన పై తరగతులలో కూడ మరిన్ని విజయాలు అధిరోహిస్తూ ముందుకు కొనసాగాలని ఆకాంక్షించారు.

# జాతీయ రహదారులపై ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

- స్పెషల్ సీఎస్, రవాణా రోడ్డు భవనాల శాఖ వికాస్ రాజ్
- అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- హాజరైన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్






**మన ప్రజావాణి మెదక్.ప్రతినిధి 21 జులై** జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యమని స్పెషల్ సీఎస్, రవాణా రోడ్డు భవనాల శాఖ వికాస్ రాజ్ స్పష్టం చేశారు. జాతీయ రహదారులపై రోడ్డు భద్రత చర్యలపై స్పెషల్ సీఎస్, రవాణా రోడ్డు భవనాల శాఖ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, పోలీస్ శాఖ, జాతీయ రహదారి శాఖ అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ హాజరయ్యారు. స్పెషల్ సీఎస్, రవాణా రోడ్డు భవనాల శాఖ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ రహదారుల వెంట భారీ వాహనాలు, ట్రక్కులు పార్కింగ్ చేయవద్దని సూచించారు. నిర్దేశిత ప్రాంతాలు మినహా ఎక్కడా వాహనాలు పార్కింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. అలాగే రోడ్డుపై ఆక్రమణలు ఉండకుండా చూడాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు అధికారులు, పోలీసులు, జాతీయ రహదారుల అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే జాతీయ రహదారుల వెంట పోలీస్, రవాణా శాఖ అధికారుల పెట్రోలింగ్ వాహనాలు ఎప్పుడూ పెట్రోలింగ్ చేసేలా చూడాలని సూచించారు. ఆ వాహనంలో అత్యవసర సేవలు అందించే సామాగ్రి అందుబాటులో ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తమ జిల్లా పరిధిలో అన్ని ఆసుపత్రుల వివరాలు, ట్రామా కేర్ సెంటర్ల వివరాలు మ్యాపింగ్ చేసి అత్యవసర సమయంలో అందుబాటులో ఉండాలని సూచించారు. అన్ని జిల్లాల్లో బ్లాక్ స్పాట్స్ గుర్తించి.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రభుత్వ ఆదేశాలు పక్కాగా అమలు

రోడ్డు భద్రత కింద జారీ చేసిన ఆదేశాలను జిల్లాలో పక్కాగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. జాతీయ జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు జాతీయ రహదారుల వెంట గుర్తించిన బ్లాక్ స్పాట్స్ సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. టాస్క్ ఫోర్స్ ఆద్వర్యంలో జిల్లాలో చేపట్టిన పనులపై ఆరా తీసి.. భవిష్యత్తు ప్రణాళికలపై దిశా నిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లోఆర్ అండ్ బి. ఈ.ఈ శంకర్ ,అరుణ్, జాతీయ రాహదారుల అధికారులు దివ్య,వేణు,వినోద్, ట్రాన్స్పోర్ట్ అధికారి విజయ లక్ష్మి,, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారెడ్డిపల్లి కాలువకు సాగునీటిని విడుదల...

- రైతుల చిరకాల కల నెరవేరింది.
- నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 21** భువనగిరి నియోజకవర్గ రైతాంగం చిరకాలంగా ఎదురుచూస్తున్న శుభ ఘడియ ఆవిష్కృత మైంది. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో ఉన్న సంగెం-ధర్మారెడ్డిపల్లి కాలువలో ప్రభుత్వ విప్ , నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లతో కలిసి మంగళ వారం రోజు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా కాలువ వద్ద ప్రత్యేక పూజలు నిర్వ హించి నీటిని విడుదల చేసిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దాదాపు రూ.125 కోట్ల వ్యయంతో చేపట్టిన ధర్మా రెడ్డిపల్లి కాలువ నిర్మాణ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 16 నెలల్లోనే సగానికి పైగా పూర్తి చేసి , రైతులకు సాగు నీటిని అందించే స్థాయికి తీసుకు వచ్చిందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఈ ప్రాజెక్టుకు తమ ప్రభుత్వం వేగం తీసుకొచ్చి రైతుల చిరకాల ఆకాంక్ష ను నెరవేర్చిందన్నారు. ఈ ఏడాది డిసెంబర్ నెలాఖరు నాటికి ధర్మా రెడ్డిపల్లి కాలువ నిర్మాణాన్ని పూర్తిస్థాయి లో పూర్తి చేసి , రైతులకు శాశ్వతంగా సాగునీటిని అందుబాటులోకి తీసుకు వస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాలువ పూర్తయిన అనంతరం వేలాది ఎకరాలకు సాగు నీరు అందడంతో వ్యవసాయ ఉత్పత్తి పెరగడమే కాకుండా రైతుల ఆర్థికాభివృద్ధికి ఇది ఎంతో దోహద పడుతుందని పేర్కొన్నారు. విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమా నికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ధర్మారెడ్డి పల్లి కాలువలో నీటి విడుదలతో ఈ ప్రాంత రైతుల చిరకాల నిరీక్షణకు తెరపడిందని,కాలువ పూర్తయిన తర్వాత ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల , గ్రామాల ప్రజా ప్రతి నిధులు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కార్యకర్తలు , అధికారులు , రైతులు , ఇరిగేషన్ ఈఈ , డిఈ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హాస్పిటల్లో అమాయకుల రక్తాన్ని పీలుస్తున్నారా..?

- మానస హాస్పిటల్పై బాధిత కుటుంబం తీవ్ర ఆరోపణలు.
- బిల్లు పేరుతో వేధింపులు..
- రూ.3 లక్షలు ఇస్తామన్నా వినని యాజమాన్యం..
- గొడవపై సీసీటీవీ ఫుటేజ్ విడుదల చేయాలని డిమాండ్.







**ప్రజావాణి, రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామానికి చెందిన పొందుర్తి భవాని--నవీన్ దంపతుల తమకు జన్మించిన ఇద్దరు కవల పిల్లలకు చికిత్స కోసం 01-07-2026న మానస హాస్పిటల్లో చేర్పించారు. అక్రమ బిల్లులతో అధిక దోపిడీకి పాల్పడుతున్నారని వీరిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**బాధిత కుటుంబం కథనం ప్రకారం**

సిరిసిల్ల పట్టణం లోని మనస హాస్పిటల్ లో చికిత్స పూర్తయ్యాక ఆసుపత్రి యాజమాన్యం రూ.4.40 లక్షల డిశ్చార్జ్ బిల్లు చెల్లించాలని డిమాండ్ చేసిందని తెలిపారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తాము పుస్తెలా తాడు బ్యాంకు లో పెట్టి రూ.3 లక్షలు చెల్లించేందుకు సిద్ధమైన పలుమార్లు వేడుకున్నా యాజమాన్యం కనికరం చూపలేదని వారు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, ఒకరోజు రూ.2.50 లక్షలు, మరుసటి రోజు రూ.3 లక్షలు, ఇంకో రోజు రూ.3.60 లక్షలు చెల్లించాలని చెప్పి, చివరకు మళ్లీ రూ.4.40 లక్షలు డిమాండ్ చేయడం వెనుక అసలు కారణమేంటని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

**డాక్టర్ కలిసేందుకు వెళ్ళినప్పుడు దౌర్జన్యం**

డాక్టర్ను కలిసి బిల్లు తగ్గించాలని కోరిన సమయంలో కూడా మేనేజ్మెంట్ తమతో దురుసుగా ప్రవర్తించి బెదిరింపులకు పాల్పడిందని, తమపై జరిగిన సంఘటన మొత్తం ఆసుపత్రి సీసీటీవీ కెమెరాల్లో నమోదై ఉంటుందని బాధితులు తెలిపారు. ఆ సీసీటీవీ ఫుటేజ్ను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

**చెల్లిస్తామన్న 3 లక్షలు కూడా తీసుకోవడం లేదు**

తాము చెల్లించేందుకు సిద్ధంగా ఉన్న రూ.3 లక్షలు కూడా స్వీకరించకుండా, పూర్తి బిల్లు చెల్లించే వరకు డిశ్చార్జ్ ఇవ్వబోమని ఒత్తిడి తీసుకొస్తున్నారని బాధిత కుటుంబం ఆరోపించింది. ఇలాంటి చర్యలతో అమాయకుల బలహీన పరిస్థితిని ఆసరాగా చేసుకుని అధిక మొత్తాలు వసూలు చేసే ప్రయత్నం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**మనసా హాస్పిటల్ పై చర్యలకు డిమాండ్**

ఈ ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని బిల్లుల వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని, ఆసుపత్రిలో జరిగిన ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ను స్వాధీనం చేసుకుని నిజానిజాలు వెలికితీయాలని బాధిత కుటుంబం కోరుతోంది.

**ముందుగానే చెప్పాము ఖర్చుల వివరాలు**

గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామానికి చెందిన దంపతుల ఆరోపణలపై ఆసుపత్రి యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం, చికిత్స, ఐసీయూ సేవలు, పరీక్షలు, తల్లి పాలు పట్టేందుకు అవసరమైన గది (రూమ్) ఛార్జీలు తదితర ఖర్చులతో కలిపి మొత్తం బిల్లు సుమారు రూ.4.40 లక్షలు వచ్చిందని పేర్కొంది. అయితే బాధిత కుటుంబం ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, నిరుపేదలుగా గుర్తించి ప్రత్యేక రాయితీ ఇచ్చామని, రూ.4.40 లక్షల బిల్లును రూ.3.70 లక్షలకు తగ్గించి చెల్లించాలని సూచించామని యాజమాన్యం తెలిపింది.

అయితే బాధితులు రూ.3 లక్షలు మాత్రమే చెల్లిస్తామని పట్టుబట్టడంతో చర్చలు జరిగాయని, నిర్ణయించిన రాయితీ మొత్తాన్ని చెల్లిస్తే వెంటనే బిల్లు ఇచ్చి డిశ్చార్జ్ ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పామని పేర్కొంది. ఆసుపత్రి తరఫున ఎలాంటి దౌర్జన్యం జరగలేదని, బాధితులే వాగ్వాదానికి దిగారని యాజమాన్యం స్పష్టం చేసింది.

**మానస హాస్పిటల్ యాజమాన్యం, సిరిసిల్ల**

# అధికారుల నిర్లక్ష్యం -- ప్రజల సొమ్ము దొంగల పాలు



**పెనుగంచిప్రోలు జులై 21 మన ప్రజావాణి** పెనుగంచిప్రోలు గ్రామంలో మోడల్ కాలనీలో ఏర్పాటు చేసిన తాగునీటి పైపులు అధికారుల నిర్లక్ష్యంతో దొంగల పాలయ్యాయి. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ పైపులను గుర్తు తెలియని దుండగులు కోసుకుని వెళ్లిపోయారు. పైపులు దొంగిలించబడిన తర్వాత అధికారులు హడావుడి చేయడం తప్ప, ముందస్తు చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేసిన ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా పేద ప్రజల అవసరాల కోసం నిర్మించిన ఈ నీటి సదుపాయం దెబ్బతినడంతో వారు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామాభివృద్ధి కోసం కేటాయించిన నిధులను సద్వినియోగం చేయడంలో అధికారులు విఫలమయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, దొంగతనానికి పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవడంతో పాటు, తిరిగి పైపులను ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# TPRMEA రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఏపాల సత్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు

- TPRMEA రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జీ వరుణ్ కుమార్





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం జులై 21** TPRMEA రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఏపాల సత్యనారాయణ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట యూనియన్ అధ్యక్షులు పంతిని శ్రీధర్ నాయుడు ఆధ్వర్యంలో పోచంపల్లి ఎంపీడీవో కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు గుయ్యని ప్రసాద్, వరుణ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు మునగాల శ్రీనివాస్ రావు, ట్రెజరర్ మణి కుమార్ ,సంఘ సభ్యులు లచ్చయ్య, మల్లేష్ తదితరులు పాల్గొని ఏపాల సత్యనారాయణ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఏపాల సత్యనారాయణ రెడ్డి ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ సంఘాన్ని ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఉనికి కోసమే వైసిపి అసత్య ఆరోపణలు

- వైసీపీది దోపిడీ పాలన.. టీడీపీది అభివృద్ధి: సవిత
- కృష్ణాజిల్లాలతో రాయలసీమ సస్యశ్యామలం ను చేసిన ఘనత చంద్రబాబుదే..
- 5 ఏళ్లలో వైసిపి రాయలసీమ కు చేసింది సూన్యం
- పలు అభివృద్ధి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత..

**అనంత పురం బ్యూరో జూలై 21 మన ప్రజా వాణి** వైసీపీ పార్టీ ఉనికి కోసమే వారు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. కృష్ణాజిల్లాలో రాయలసీమకు తీసుకువచ్చి రతనాల సీమగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దని 5 ఏళ్ల వైసిపి పాలల్లో గాల్లో వచ్చే సినిమా సెట్టింగ్ లో వేసి హడావుడి తప్ప రాయలసీమకు జగన్మోహన్ రెడ్డి గారి చేసింది ఏమీ లేదని విమర్శించారు.. మంత్రి సవితమ్మ పెనుకొండ మండలం కురుబవాండ్లపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా హరిపురంలో రూ.35 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అలాగే హరిపురం--కురుబవాండ్లపల్లి మధ్య రూ.50 లక్షలతో చేపట్టనున్న బీటీ రహదారి నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం కనకదాసు విగ్రహం నుంచి ఎస్సీ, బీసీ కాలనీల వరకు రూ.40 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. రూ.34 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనానికి కూడా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, కీయా పరిశ్రమ ఏర్పాటు వల్ల ఈ ప్రాంతంలో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు పెరిగాయని, అర్హత కలిగిన యువతకు ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. కీయా రాకతో భూముల విలువ పెరగడంతోపాటు ప్రాంత అభివృద్ధికి ఊతమిచ్చిందన్నారు. కీయా సీఎస్ఆర్ నిధుల ద్వారా నియోజకవర్గంలో సుమారు



రూ.20 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో రూ.12 కోట్లతో ఐటీఐ కళాశాల నిర్మాణం, రూ.2 కోట్లతో ఆసుపత్రి అభివృద్ధి, సుమారు రూ.2.5 కోట్లతో 7 అంగన్‌వాడీ భవనాల నిర్మాణం, మునిమడుగు రూ.40 లక్షలతో చెక్‌డ్యామ్, గుట్టూరులో డైనింగ్ హాల్ నిర్మాణం, రూ.4 కోట్లతో రైతులకు ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. త్వరలో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని, అర్హులైన వారికి పెన్షన్లు, గృహ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సీఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తున్న కీయా యాజమాన్యానికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

వైసీపీది దోపిడీ పాలన.. టీడీపీది అభివృద్ధి

కృష్ణా జలాలను రాయలసీమకు తీసుకొచ్చి రతనాల సీమగా అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో గాల్లో వచ్చి సినిమా సెట్టింగ్ ల వేసి, కొబ్బరికాయలు కొట్టి హడావుడి తప్ప రాయలసీమకు జగన్ చేసిందేమీ లేదని విమర్శించారు. దోపిడీకి కేరాఫ్ అడ్రాస్ వైసీపీ అని మండిపడ్డారు. ప్రపంచమంతా ఎల్ నినో ప్రభావంతో విలవిలలాడుతుంటే రాయలసీమలో చెరువులు, ఇతర నదులు జలకళతో కళకళలాడుతున్నాయని, దానికి కారణంగా సీఎం



చంద్రబాబేనని అన్నారు. అటు కుప్పం, ఇటు మడకశిర వరకూ కృష్ణా జలాలను తీసుకొచ్చిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. రూ.లక్ష కోట్లతో రాయలసీమను హార్టీ కల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతున్నారన్నారు. రాయలసీమలోని అన్ని జిల్లాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారు. రాయలసీమ ప్రాంతానికి మొట్టమొదటిసారిగా ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలు తీసుకొచ్చారని మంత్రి సవిత గుర్తు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే, రాయలసీమలోని చివరి ఎకరాకు కూడా సాగునీరందుతుందని మంత్రి సవిత తెలిపారు. పులివెందులకు కూడా సాగు, తాగు నీరందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. రాయలసీమ ప్రాంత ముద్దు బిడ్డగా ఈ ప్రాంత అభివృద్ధి సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారని కొనియాడారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేశారన్నారు. సినిమా సెట్టింగ్ లతో కొబ్బరికాయలు కొట్టి హడావుడి చేస్తూ కాలం వెళ్లదీశారన్నారు. ఆనాడు జగన్ అసమర్థతను వైసీపీ నాయకులు, ఎమ్మెల్యేలు ఎందుకు ప్రశ్నించలేకపోయారని నిలదీశారు. దోపిడీకి కేరాఫ్ అడ్రాస్ వైసీపీ అని తీవ్రంగా మండిపడ్డారు.

# గుడిపల్లిలో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం

- ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి: సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి



**దేవరకొండ, జూలై 21 (ప్రజావాణి):** గుడిపల్లి మండల కేంద్రంలో స్థానిక గ్రామ సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటి, వాటి సంరక్షణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యం, విచ్చలవిడిగా జరుగుతున్న చెట్ల నరికివేత, వాతావరణ మార్పుల ప్రభావంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని పెంచి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దితేనే వనమహోత్సవం నిర్వహించిన లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ విజయ రెడ్డి, ఉపసర్పంచ్ అర్వపల్లి సీనయ్య, వార్డు సభ్యుడు ఎర్ర వంశీకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ అనిత, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు.

# జంతర్‌మంతర్ ఘటనలో గాయపడిన బాధితులను పరామర్శించిన

- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి** న్యూఢిల్లీ, జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం సందర్భంగా గాయపడిన బాధితులను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ మంగళవారం ఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా (ఆర్ఎంఎల్) ఆసుపత్రిలో పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఎంపీ, బాధితులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యులను కోరారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న పిల్లలు, మహిళలు, ప్రజలపై పోలీసులు బలప్రయోగం చేయడం దురదృష్టకరమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఉందని, ఆ హక్కులను హరించే విధంగా వ్యవహరించడం సమంజసం కాదని పేర్కొన్నారు. బాధితులకు అవసరమైన అన్ని విధాలా అండగా ఉంటామని, వారికి మెరుగైన వైద్యం అందేలా సహకరిస్తామని ఎంపీ గడ్డం వంశీకృష్ణ హామీ ఇచ్చారు.

# పటాన్‌చెరులో ఆకస్మిక తనిఖీ చేసిన కమిషనర్

- పలు సమస్యలపై కమిషనర్‌కు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ వినతి
- పదవి ఉన్నా లేకున్నా ప్రజా సేవే ధ్యేయం: మెట్టు కుమార్ యాదవ్

**పటాన్‌చెరు, జూలై 21 (ప్రజావాణి):** పటాన్‌చెరు డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు కమిషనర్ జీ. సృజన మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. జోనల్ కమిషనర్ నారాయణ అమిత్‌తో కలిసి పలు కాలనీల్లో పర్యటించిన కమిషనర్‌కు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ స్థానిక సమస్యలను వివరించి, తక్షణ పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శాంతినగర్, గోకుల్‌నగర్, గౌతమ్‌నగర్, చైతన్యనగర్, సీతారామపురం తదితర కాలనీల్లో దెబ్బతిన్న రహదారులు, డ్రైనేజీ సమస్యలు, వర్షపు నీటి నిల్వ, పనిచేయని వీధి దీపాలు, తాగునీటిలో డ్రైనేజీ కలిసే ప్రమాదం వంటి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే శాంతినగర్, గోకుల్‌నగర్ కాలనీల్లో ఎస్ఎన్‌డీపీ పథకం కింద రూ.64 లక్షలతో మంజూరైన అభివృద్ధి పనులకు టెండర్



ప్రక్రియ పూర్తయినా నిధుల కొరతతో పనులు ప్రారంభం కాలేదని మెట్టు కుమార్ యాదవ్ వివరించారు. దీనిపై స్పందించిన కమిషనర్ అవసరమైన నిధుల విడుదలకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తనిఖీ సందర్భంగా శాంతినగర్ నాలా సమస్య, నిలిచిపోయిన సీసీ రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రైన్ల నిర్మాణం, కొత్త మ్యాన్‌హోల్స్ ఏర్పాటు, కటికే బస్తీ డ్రైనేజీ వ్యవస్థ మార్పు, వీధి దీపాల నిర్వహణ, ఓపెన్ జిమ్ పరికరాల



మరమ్మతులు తదితర సమస్యలను కమిషనర్‌కు ప్రత్యక్షంగా చూపించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ, పదవి ఉన్నా లేకున్నా ప్రజా సేవే తన ధ్యేయమని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, డీఈ కృష్ణవేణి, ఈఈ సురేష్, ఏఈ లావణ్య, హెచ్‌ఎమ్‌డబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులు, స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్ జూమ్ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 21** ఎస్ఐఆర్ ప్రక్రియ పై నిర్వహించిన జూమ్ సమావేశంలో భువనగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏఐసీసీ వార్ రూమ్ చైర్మన్ శశి కాంత్ సెంథిల్ , ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ లు పాల్గొని ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై పార్టీ నాయకులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్ ప్రక్రియను అత్యంత బాధ్యతా యుతంగా , ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా , ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవ హరిస్తూ సమర్ధవంతంగా అమలు చేయాలని నాయకత్వం సూచించింది. అలాగే ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ , ప్రతి అర్హులైన ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

# పార్లమెంట్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలి...

- అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ప్రగతి శీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) నిరసన

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 21** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో 33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టం 2023ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) , ప్రగతి శీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) ఆధ్వర్యంలో మంగళవారం రోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి రాచకొండ సీత ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వహిస్తున్న పార్లమెంట్ లో మహిళా బిల్లును వెంటనే ఆమోదించి అమలు




చేయాలని కోరారు. జనగణన నియోజకవర్గాల పునర్వి భజన (డిలిమిటేషన్) తో మహిళా రిజర్వేషన్ అమలును ముడిపెట్టడం తగదని , ఏలాంటి షరతులు లేకుండా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే , మహిళా రిజర్వేషన్ చట్టం 2023ను ఆలస్యం చేయకుండా వెంటనే అమలు చేయాలని , చట్టంలో పొందుపరిచిన 15 సంవత్సరాల గడువు నిబంధనను తొలగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలకు రాజకీయాల్లో సమాన అవకాశాలు కల్పించడం ప్రజాస్వామ్య బలో పేతానికి ఎంతో అవసర మని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు సుగుణ , ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు భువనగిరి పట్టణ అధ్యక్షురాలు మాయ రాణి , ఎన్ పి ఆర్ డి జిల్లా నాయకురాలు కొత్త లలిత , జిల్లా నాయకులు గంధమల్ల బాలమణి , గడ్డం పద్మ , లక్ష్మీ నర్సమ్మ , కొమ్మిడి లత , అంబటి లలిత , అండాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా వర్షపు నీటి సంరక్షణ చేపట్టాలి

- మంథని మున్సిపల్ కార్యాలయంలో జల్ సంచయ్ జన భాగీదారి (జె ఎస్ జె బి) 3.0 అవగాహన కార్యక్రమం

**మంథని నియోజక వర్గం, జూలై 21, ప్రజావాణి:** భారత ప్రభుత్వ జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జల్ సంచయ్ జన భాగీదారి (జె ఎస్ జె బి) 3.0 కార్యక్రమంలో భాగంగా మంథని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహర్ ఆదేశాల మేరకు మున్సిపల్ మేనేజర్ యు. శారద, టీపీబీఓ వి. అశోక్ మెప్మా అర్పిలతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, నీటి వృథా నివారణ, భూగర్భ జలాల పెంపు, చెరువుల పరిరక్షణ వంటి అంశాలు. ప్రతి ఇంటిలో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భావితరాలకు నీటి భద్రతను అదించవచ్చని పేర్కొన్నారు. నీటి వనరుల సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఓ బి. లావణ్య, మెప్మా ఆర్‌పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# అక్రమనకు గురవుతున్న ప్రభుత్వ భూములు.

- గ్రామకంఠం ప్రభుత్వ భూమి కబ్జా
- ప్లాట్లు చేసి అమ్ముకుంటున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
- అంబేద్కర్ యువజన సంఘం, సిపిఎం రైతు సంఘం నాయకులు డిమాండ్
- వికారాబాద్ తహసిల్దార్ కి ఫిర్యాదు.

**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,జూలై 21:** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి 20 వార్డు,10వ వార్డు మధ్యలో ఉన్న గ్రామ కంఠం ప్రభుత్వ భూమినీ మా గ్రామానికి చెందిన కొంతమంది అధికార పార్టీ నాయకులు 104 సర్వే నెంబర్ పక్కన ఉన్న గ్రామ కంట భూమిని కబ్జా చేసి,ప్లాట్లు చేసి అమ్ముకుంటున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వికారాబాద్ ఎమ్మార్వో కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఇప్పటికే అనేకసార్లు జిల్లా కలెక్టర్కు ఆర్డిఓ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు. చేసిన విడచెవిన పెడుతున్నారు. గ్రామ కంట భూమిని కబ్జా చేసి ప్లాట్లు చేసి



అమ్ముకుంటున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొనిచో వికారాబాద్ ఎమ్మెల్యే శాసనసభ స్పీకర్ క్యాంపు కార్యాలయంలో ముందు ఆందోళన పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వంగూరి అనంతయ్య రండ నర్సింలు,పెద్ద రాములు, పరమటి బుచ్చయ్య, రండ రాజు ఉంగూరి రాములు. రండ చంద్రయ్య కృష్ణ నరసింహులు,ఆర్ శ్రీనివాస్ నరేష్ సాయన్న బాలు చరణ్ నాగరాజు శేఖర్,బి శ్రీనివాస్ సిపిఎం,రైతు సంఘం నాయకులు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు

# బ్రిడ్జ్ నిర్మాణం పూర్తియ్యేలా చూడండి..!

- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**వీర్నపల్లి జూలై 21ప్రజావాణి:** కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మంగళవారం రోజు మండలంలోని గర్జనపల్లి గ్రామంలో జరుగుతున్నా సార్ (ఎస్ ఐ ఆర్ ) ఓటరు నమోదు సవరణ కార్యక్రమం గురించి గ్రామస్తులతో మాట్లాడారు అనంతరం గత 3 సంవత్సరాలుగా మధ్యంతరంగా ఆగిపోయిన అడవిపదిర బ్రిడ్జ్ నిర్మాణ పనుల వివరాలు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు కంట్రాక్టర్ తో మాట్లాడి బ్రిడ్జ్ పనులు పూర్తి అయ్యేలా చూస్తానని అన్నారుమండల అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ రాములు నాయక్,నాయకులు పని శివరామకృష్ణ,పర్మాల మల్లేశం, దేశారాజు కుమార్ ఉన్నారు

# మత్తు పదార్థాల నిర్మూలనకు చిలుకూరు లో నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తనిఖీలు

- గంజాయి డ్రగ్స్ నివారణకు ప్రత్యేక చర్యలు
- ఎస్ఐ బండి మోహన్ బాబు



**చిలుకూరు జూన్ 21:( ప్రజావాణి):**సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా ఆదేశాల మేరకు గంజాయి, డ్రగ్స్,నార్కోటెక్ వంటి మత్తు పదార్థాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ బండి మోహన్ బాబు తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం పలు కిరాణా షాపులు, టీ స్టాల్ లో పోలీస్ డాగ్స్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి,డ్రగ్స్, నార్కోటిక్ వంటి మత్తు పదార్థాలు అమ్మకాలు జరిపినట్టు రుజువైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దని యువకులకు సూచించి అనుమానాస్పద కార్యకలాపాలపై ప్రజలు వెంటనే పోలీసులకు 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో అమలు చేయాలి

- ఎంపీడీవో బింగి చిరంజీవి



**రాయికల్: జూలై 21 (ప్రజావాణి):**శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో పటిష్టంగా అమలు చేయాలని ఎంపీడీవో బింగి చిరంజీవి అన్నారు.మంగళవారం రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాయ్స్) నందు జరుగుతున్న ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ రెండవ రోజు కార్యక్రమానికి ఎంపీడీవో చిరంజీవి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను తమ పాఠశాలలో పటిష్టంగా అమలుపరచాలని ఉపాధ్యాయులందరికీ సూచించారు.అనంతరం మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు కూడా ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు వేల్పుల గంగరాజం,డి.సతీష్, ఎస్.సతీష్, ఎన్. హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సుమారు రూ.3 లక్షల కంపోజ్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ.



**కోటగిరి/ప్రజావాణి:-**నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలంలోని ఎత్తొండ క్యాంప్ గ్రామంలో సుమారు రూ.3 లక్షల వ్యాయంతో నూతనంగా నిర్మించే కంపోజ్ షెడ్ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ గైని వీరమణి అర్జున్ మంగళవారం భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విష్ణు,ఉప సర్పంచ్ కోనేరు తరుణ్ సాయి తేజ, పంచాయతీ కార్యదర్శి ఉదయ భాస్క ర్,వార్డు సభ్యులు గైని రాములు,ఎస్.కే ఎక్బాల్,సాలియా బేగం జమీర్,గ్రామ పెద్దలు మౌలభాయి,జైను,మొగులప్ప, మండల ప్రజా పరిషత్ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# అమ్మపేటలో కామ్రేడ్ కోయ బాబు 41వ వర్ధంతి వేడుకలు





**ముదిగొండ జులై 21 ప్రజావాణి ప్రతినిధి** ముదిగొండ మండల పరిధిలోని అమ్మపేట గ్రామంలో సిపిఎం నాయకులు కామ్రేడ్ కోయ బాబు 41 వర్ధంతి వేడుకలు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఆడేపు సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కోయ బాబు చేసిన సేవలను కొనియాడారు, యొక్క వర్ధంతి వేడుకలకు పార్టీలకతీతంగా గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమానికి విజయవంతం చేశారు. ప్రముఖులు కోయ బాబు చిత్రపటానికి మరియు స్థూపానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోయ బాబు సతీమణి కోయ పద్మ, కుమారుడు నరేంద్ర , కుమార్తె నిర్మల, మనమరాలు ప్రహర్షిత వారి కుటుంబ సభ్యులైన రవీంద్ర భారతి స్కూల్ కరెస్పాండెంట్ మోగపర్తి వెంకట రమణ, వివిధ పార్టీల నాయకులు కోయ బాబు అభిమానులు పాల్గొని నివాళులర్పించారు .

# భక్తి శ్రద్ధలతో శీతల భవాని పండుగ వేడుకలు



**రాయికల్: జూలై 21 (ప్రజావాణి)** బంజారా గిరిజనుల ఆరాధ్య దైవమైన శీతల భవాని పండుగను రాయికల్ మండలంలోని ధావన్ పెల్లి గ్రామంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో, సంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిజనులు శీతల భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉండాలని, పశుసంపద అభివృద్ధి చెందాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాలావత్ ప్రసాద్, ఉప సర్పంచ్ బానోత్ రవీందర్, బంజారా పెద్దమనిషి హంజర్యా నాయక్, గ్రామ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగాపురంలో కాంగ్రెస్ జోరు బీఆర్ఎస్, బీజేపీకి భారీ షాక్

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ముదిరాజ్ కుల పెద్దలు



**నల్లబెల్లి జులై 21 ప్రజావాణి:** రంగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం కొనసాగుతోంది. గ్రామంలో పార్టీ బలోపేతం అవుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు కీలక నాయకులు, ముదిరాజ్ కుల పెద్దలు ఆ పార్టీలకు రాజీనామా చేశారు. మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని అధికారికంగా చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కుల పెద్దలు/ముఖ్య నాయకులు: బల్ల సారయ్య, ఏలబోయిన మల్లయ్య, రెడ్డి చిన్న శంకరయ్య, ఓరుగంటి సురేష్, బల్ల సైమాన్, బల్ల కిషన్, కలబోయిన రామ్మూర్తి, పోలబోయిన రాజు, రెడ్డి నాగరాజు, రెడ్డి బాబు, జీర్రా నాగచైతన్య, మాచర్ల రమేష్ తదితరులు ఉన్నారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, గ్రామస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులు స్థానిక నాయకత్వంపై విశ్వాసంతోనే తాము కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు.?ఈ కార్యక్రమంలో రంగాపురం సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు, సొసైటీ డైరెక్టర్ బండారి రమేష్, ఐదవ పాలకవర్గ సభ్యురాలు పాలపిందెల శిరీష చిరంజీవి, మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, ఓబీసీ మండల అధ్యక్షుడు కుసుంబా రఘుపతి, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ దూలపల్లి రవీందర్, భూమా శంకర్, ఎలాబోయిన బిక్షపతి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రంగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాదరణకు ఇది మరో నిదర్శనమని, ఇతర పార్టీల నాయకులు పెద్ద ఎత్తున చేరడం స్థానిక రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# ప్రతి విద్యాసంస్థలోని యువతను మై భారత్ పోర్టల్‌లో నమోదు చేయాలి... !

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** కేంద్ర ప్రభుత్వం యువత కోసం ప్రారంభించిన మై భారత్ పోర్టల్ ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను ప్రతి విద్యార్థికి చేరేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా యువజన కార్యక్రమాల సలహా సంఘం సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం ప్రారంభించిన మై భారత్ పోర్టల్ ద్వారా యువతకు వివిధ రంగాల్లో అవకాశాలు కల్పిస్తోందన్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 14 వేల మంది యువత ఈ పోర్టల్‌లో నమోదు చేసుకున్నారని, ప్రత్యేక నమోదు కార్యక్రమం ద్వారా ఈ సంఖ్యను మరింత పెంచాలని సూచించారు.జిల్లాలోని ఇంటర్మీడియట్, డిగ్రీ,ఇంజినీరింగ్, మెడికల్, నర్సింగ్ కళాశాలలతో పాటు అన్ని విద్యాసంస్థలను సందర్శించి ప్రతి విద్యార్థిని మై భారత్ పోర్టల్‌లో నమోదు చేయించాలని ఆదేశించారు. అలాగే ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులను కూడా తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.జిల్లా స్థాయిలో యూత్ పార్లమెంట్ నిర్వహించి విజేతలను రాష్ట్ర స్థాయికి పంపాలని, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన యువతకు భారత పార్లమెంట్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో నిర్వహించే క్విజ్ పోటీల్లో విజేతలకు దేశ సరిహద్దు రాష్ట్రాల పర్యటన అవకాశం లభిస్తుందని, కొన్ని కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రధాన మంత్రిని కలిసే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాలపై యువతలో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా వ్యాసరచన, చిత్రలేఖనం, తదితర ఎనిమిది రకాల పోటీలను జిల్లాలో నిర్వహించాలని సూచించారు. జిల్లా స్థాయిలో విజేతలకు కేంద్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. యువతకు భవిష్యత్ కెరీర్‌పై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ప్రతి నెల చివరి ఆదివారాల్లో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య, వివిధ ప్రవేశ పరీక్షలు, ఉద్యోగ అవకాశాలు, రక్షణ రంగం, ఇతర వృత్తి రంగాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు.కెరీర్ గైడెన్స్ కార్యక్రమాల సమర్థ నిర్వహణ కోసం సంబంధిత శాఖలతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, అవసరమైన అధ్యయన సామగ్రి, పరీక్షల విధానం, కెరీర్ మార్గదర్శక సమాచారాన్ని సిద్ధం చేసి విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ వెంకట్రామ్ బాబు, జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి. జ్యోతి , లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎ. రవిప్రసాద్, జిల్లా ఇంటర్మీడి యేట్ విద్యాధికారి కె. రవిబాబు, జిల్లా విద్యాధికారి, జిల్లా యువజన క్రీడల అధికారి టి. సునీల్ రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్ రావు, అడిషనల్ డిఎంహెచ్ఓ., సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి.. సీపీఎం ధర్నా

- రూ.300 కోట్లతో నిర్మించిన ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వానికి డిమాండ్
- ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సీపీఎం నేతల విజ్ఞప్తి







**పటాన్‌చెరు, జూలై 21 (ప్రజావాణి):**పటాన్‌చెరులో రూ.300 కోట్ల వ్యయంతో సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించి ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం పటాన్‌చెరులోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎదుట సీపీఎం పటాన్‌చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కే. రాజయ్య మాట్లాడుతూ, ఆసియా ఖండంలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతమైన పటాన్‌చెరులో వేలాది పరిశ్రమలు, రెండు లక్షలకు పైగా కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఇస్నాపూర్, పాశం మైలారం, పటాన్‌చెరు పరిసర ప్రాంతాల ప్రజలు మెరుగైన వైద్య సేవల కోసం చందానగర్, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు.జాతీయ రహదారిపై తరచూ జరిగే రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సమయానికి చికిత్స అందక ప్రాణనష్టం జరుగుతోందన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అందుబాటులో ఉంటే ప్రమాద బాధితులకు తక్షణ చికిత్స అందించి అనేక ప్రాణాలను కాపాడే అవకాశం ఉండేదని పేర్కొన్నారు.గత ఏడాది పాశం మైలారం పారిశ్రామిక ప్రాంతంలోని శిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 54 మంది కార్మికులు మృతి చెందిన ఘటనను గుర్తు చేస్తూ, ఆ సమయంలో ఈ ఆసుపత్రి పనిచేస్తూ ఉంటే మరిన్ని ప్రాణాలను రక్షించే అవకాశం ఉండేదని అన్నారు.కార్మికులు, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వ హయాంలో ఆసుపత్రి నిర్మాణం చేపట్టారని, భవనం పూర్తై ఏడాది గడిచినా ప్రారంభించడంలో నిర్లక్ష్యం కొనసాగుతోందని విమర్శించారు. ఆసుపత్రి ప్రారంభంపై రాజకీయ ఆరోపణలు మానుకుని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పటాన్‌చెరులో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కార్యదర్శి బి. నాగేశ్వరరావు, ఏరియా కమిటీ సభ్యులు ఎండి. వాజిద్ అలీ, ఈ. పాండురంగారెడ్డి, చంద్ర కిరణ్ సింగ్, సత్తిబాబు, ప్రదీప్, సదాశివరెడ్డి, విట్టల్, జయకుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే గారి జన్మదిన వేడుకలు






**శేరిలింగంపల్లి నియోజకవర్గం జూలై 21 (ప్రజావాణి):**ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్..ఈరోజు ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే గారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించారు..కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ రాజకీయ అనుభవం, ప్రజాసేవ పట్ల అంకితభావం,రాజ్యాంగ విలువల పరిరక్షణకు కట్టుబాటుతో దేశవ్యాప్తంగా విశ్వసనీయ నాయకుడిగా గుర్తింపు పొందిన మహా నేత మన జాతీయ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే గారు అని అన్నారు..సాధారణ కార్యకర్త స్థాయి నుంచి భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవి వరకు ఎదిగి,సమానత్వం,సామాజిక న్యాయం,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు అని,ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలపై పోరాడుతూ,దేశ ప్రజల హక్కులు,సంక్షేమం,అభివృద్ధి కోసం బలమైన స్వరం వినిపిస్తోందని అన్నారు..ఈ కార్యక్రమంలో నాయకులు బల్లింగ్ యాదగిరి గౌడ్,శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు జహంగీర్,కావూరి ప్రసాద్,మన్నేపల్లి సాంబశివ రావు,యాద గౌడ్,కనకమామిడి నరేందర్ గౌడ్,పట్వారీ శశిధర్,ప్రభాకర్ రెడ్డి,కట్ల శేఖర్ రెడ్డి,గఫర్,దేవరాజ్, జావేద్, లక్ష్మినారాయణ, రంగారెడ్డి జిల్లా స్పోక్స్ పర్సన్ శ్రీహరి గౌడ్,శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్,ఉపాధ్యక్షులు నితిన్ గౌడ్,రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరేందర్ ముదిరాజ్,ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు చంద్రమౌళి, మహిళా కార్యకర్తలు పాల్గోన్నారు

# ప్రజా భద్రతే లక్ష్యం పోలీసింగ్‌లో ప్రజల భాగస్వామ్యమే విజయానికి మూలం సీపీ గౌష్ ఆలం

- ఇల్లందకుంటలో సీసీ కెమెరాల ప్రారంభం
- వనమహోత్సవంలో మొక్కలు నాటిన సీపీ
- విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు ప్రజలకు హెల్మెట్లు పంపిణీ
- పోలీస్ స్టేషన్‌లు సర్కిల్ కార్యాలయాల వార్షిక తనిఖీలు
- హుజూరాబాద్ ఏసీపీ మాధవి హుజూరాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్
- జమ్మికుంట రూరల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ ఇల్లంతకుంట ఎస్సై ఎం. క్రాంతికుమార్










**జమ్మికుంట జూలై 21 (ప్రజావాణి)**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మంగళవారం ఇల్లందకుంట మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజా భద్రత పర్యావరణ పరిరక్షణ విద్యార్థుల అవగాహన రోడ్డు భద్రత పోలీసింగ్ బలోపేతానికి సంబంధించిన పలు కార్యక్రమాల్లోపాల్గొన్నారు మొదటఇల్లందకుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా నిఘా వ్యవస్థను ప్రారంభించిన సీపీ గ్రామాల్లో నేరాల నియంత్రణ ప్రజల భద్రత దర్యాప్తులో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు ప్రతి గ్రామంలో ప్రజల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు మరింత విస్తరించాలనిపిలుపునిచ్చారుఅనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారునేటి మొక్కలే రేపటి తరాలకు జీవనాధారమని విద్యార్థులకు వివరించారుఈ సందర్భంగా అత్యవసర పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లు ముద్రించిన ఎగ్జామ్ ప్యాడ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు విద్యతో పాటు భద్రతపై కూడా అవగాహన కలిగి ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారురోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా స్థానిక ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసిన సీపీ హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన బాధ్యత మాత్రమే కాకుండా ప్రాణ రక్షణకు అత్యంత అవసరమనిపేర్కొన్నారుఅనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పోలీస్‌ప్రజల సమన్వయంతోనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు గ్రామాల్లో మాదకద్రవ్యాలు జూదం సైబర్ మోసాలు అనుమానాస్పద వ్యక్తులు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలనికోరారుపర్యటనలో భాగంగా ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించిన సీపీ కిట్ ఇన్‌స్పెక్షన్ పెండింగ్ ఫైళ్లు కోర్ పోలీసింగ్ చట్ట అమలు క్రైమ్ వెహికల్స్ క్రైమ్ ప్రాపర్టీ రికార్డులు ప్రభుత్వ ఆస్తులు కేసుల దర్యాప్తు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు పెండింగ్ కేసుల పరిష్కారంలో వేగం పెంచడంతో పాటు నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారుఅలాగే ప్రతిపాదిత ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించి ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందేలా త్వరితగతిన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకుసూచించారుతదుపరి జమ్మికుంట రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి పెండింగ్ ఫైళ్లు రికార్డులు ప్రభుత్వ ఆస్తులు కార్యాలయ నిర్వహణ పోలీసింగ్ పనితీరును సమీక్షించారు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజలకు వేగవంతమైన పారదర్శకమైన సేవలు అందించాలని సూచించారుఈ కార్యక్రమాల్లో హుజూరాబాద్ ఏసీపీ మాధవి హుజూరాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ జమ్మికుంట రూరల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ ఇల్లంతకుంట ఎస్సై ఎం. క్రాంతికుమార్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావుకు రాష్ట్ర మంత్రి హోదా



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 21:**తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విప్‌లుగా ఉన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వేముల వీరేశంలకు రాష్ట్ర మంత్రి (మినిస్టర్ అఫ్ స్టేట్ ) హోదాను కల్పిస్తూ జి .ఓ .ఆర్ టి . నెంబర్ .1064 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ఉత్తర్వుల ప్రకారం, స్టేట్ వారెంట్ ఆఫ్ ప్రిసిడెన్స్‌లోని ఆర్టికల్--18 నిబంధనల మేరకు రాష్ట్ర మంత్రి హోదాకు సంబంధించిన అధికారిక ప్రోటోకాల్‌లు, మర్యాదలు వారికి వర్తించనున్నాయి.ప్రభుత్వ విప్‌గా సమర్థవంతం గా విధులు నిర్వహిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి, శాసనసభలో ప్రభుత్వ తరఫున బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తున్న చింతకుంట విజయరమణారావుకు రాష్ట్ర మంత్రి హోదా కల్పించడం ఆయన సేవలకు ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ చింతకుంట విజయరమణారావుకు అభినందనలు తెలిపారు.

# కరాటేలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ అవార్డు గ్రహీత సహదేవ్ కి ఘన సన్మానం






**కోదాడ జూలై 21,ప్రజావాణి :**ఈ రోజు కోదాడ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం భవనంలో నాయి బ్రాహ్మణ సంఘం గౌరవ పెద్దలు మరియు కోదాడ పట్టణ అధ్యక్షులు ఆలేటి గోపి ఆధ్వర్యంలో కరాటే లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ అవార్డు సాధించిన ఆలేటి సహదేవ్ కి ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఇటువంటి అవార్డులు ముందు ముందు ఎన్నో పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. కష్టపడితే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని అని అన్నారు. ప్రతి ఒక్కరు సహదేవ్ ని ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం గౌరవ పెద్దలుసురభి నరసయ్య, తాడేపల్లి గోవిందరావు, పాలూరు సత్యనారాయణ, ఆలేటి చిన్న సత్యనారాయణ, మాధవరపు సీతారాములు, ఆలేటి వెంకటేశ్వర్లు, గుడిమల్ల శ్రీహరి, వినకొల్లు శ్రీను, సన్నాయిల వీరబాబు, పిన్నెల్లి మురళి, మరియు నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి మహిళా శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్న సర్పంచ్ కి ఘన సన్మానం

- ఘనంగా సన్మానించిన ఎంపీడీవో విష్ణు, మండల సర్పంచ్ల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్.
- గ్రామ,మండల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తా.
- మటపతి శ్వేత సూర్యకాంత్.





**కోటగిరి/ప్రజావాణి:-**ప్రత్యేక శిక్షణ తరగతులలో నేర్చుకున్న అంశాలకు ఆధారంగా గ్రామ,మండల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని ఎత్తొండ గ్రామ సర్పంచ్ శ్వేతా సూర్యకాంత్ అన్నారు.మంగళవారం కోటగిరి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో విష్ణు, మండల సర్పంచ్ల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్ ఆధ్వర్యంలో ఆమెకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో విష్ణు మాట్లాడుతూ. పంచాయతీరాజ్ వ్యవస్థలో మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయడానికై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 3 రోజుల ప్రత్యేక శిక్షణ తరగతులకు నిజామాబాద్ జిల్లా నుండి ఇద్దరు మహిళా సర్పంచులు ఎంపిక కాగా అందులో కోటగిరి మండలంలోని ఎత్తొండ గ్రామ సర్పంచ్ మటపతి శ్వేత సూర్యకాంత్ ఒకరు ఎంపికైనారని. ఈనెల 16 నుండి 18 వరకు హైదరాబాదులోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ లో నిర్వహించిన శిక్షణ తరగతులను ఆమె దిగ్విజయంగా ముగించుకొని ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నందుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.సర్పంచుల సామర్థ్యాన్ని పెంచే ఇలాంటి శిక్షణ తరగతులు సర్పంచులకు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటాయ న్నారు.ఈ సందర్భంగా మటపతి సర్పంచ్ శ్వేత సూర్యకాంత్ మాట్లాడుతూ.శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని గ్రామ అభ్యున్నతికై వినియోగిస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.అలాగే శిక్షణలోని అంశాలను తోటి సర్పంచ్లతో పాలుపంచుకుంటు మండల సర్వతోము ఖాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కోటగిరి మండల పరిధిలో ఆయా గ్రామాల సర్పంచ్లు,మండల ప్రజాపరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో మెగా ప్లాంటేషన్



**జైపూర్ ,జూలై21,ప్రజావాణి:**కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ, కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ ఆదేశాల మేరకు సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో 'మెగా ప్లాంటేషన్ ప్రోగ్రాం' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ బొగ్గు, విద్యుత్ ఉత్పత్తితో దేశ, రాష్ట్రాల అభివృద్ధికి తోడ్పడుతూనే, పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. బొగ్గు ఆధారిత ప్లాంట్ల వల్ల జరిగే నష్టాన్ని తగ్గించి, పర్యావరణాన్ని సమతుల్యం చేయడం కోసమే ఏటా పెద్ద ఎత్తున మొక్కలు నాటుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్లాంటు ఈడీ సిహెచ్ చిరంజీవి, జీఎం ఎం. నరసింహ రావు, ఇతర ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల నేతలు, ఉద్యోగులు పాల్గొని పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు.

# నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ ఆందోళన

- కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం..
- ఎన్‌టిఏ రద్దు చేయాలని డిమాండ్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 21:**నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా విధానాలు దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది నీట్ అభ్యర్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తున్నాయని విమర్శించారు.జంతర్‌మంతర్ వద్ద నీట్ విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు శాంతియుతంగా చేపట్టిన నిరసనపై టియర్ గ్యాస్, వాటర్ కెనాన్లు, లాఠీచార్జ్ వంటి చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆరోపించారు. ఈ ఘటనలో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారి గొంతును అణచివేయడం సరికాదని పేర్కొంటూ, ఎన్‌టిఏ ద్వారా కేంద్రీకృతంగా పరీక్షలు నిర్వహించడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ప్రతి రాష్ట్రం తమ పరిధిలోనే పరీక్షలు నిర్వహించేలా అధికారాలు కల్పించాలని, ఎన్‌టిఏను రద్దు చేసి పారదర్శకమైన, విద్యార్థి అనుకూల పరీక్షా విధానాన్ని అమలు చేయాలని కోరారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తప్పించాలని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మామిడిపల్లి అరవింద్, నాయకులు బాలాజీ, నరేష్, ప్రణయ్, రఘు, రాజ్‌కుమార్, నవీన్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రతి పౌరుడీ హక్కు

- బోడుప్పల్ లో ఎస్ ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్,మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్






**మేడిపల్లి జూలై 21( మన ప్రజావాణి)** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓపరు జాబితా సవరణ ( ఎస్ ఐఆర్ య) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో బోడుప్పల్ సర్కిల్ లో డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్, మాజీ కార్పొరేటర్ సుమన్ నాయక్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఈస్ట్ బాలాజీహిల్స్ కాలనీలో డివిజన్ అధ్యక్షులు బొమ్మక్ కళ్యాణ్,మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పర్యటించి ఓటరు జాబితా సవరణ ఎస్ ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి భారత పౌరుడి జన్మహక్కు ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఓటు అత్యంత విలువైన ఆయుధమని, ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉండేలా చూసుకోవడం ప్రతి ఒక్కరి భాధ్యత అని పేర్కొన్నారు.ప్రతి ఓటరు బిఎల్‌ఓల నుండి ఎన్యుమరేషన్ ఫారంను తీసుకుని నింపి గడువులోగా బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో, సమీప హెల్ప్ డెక్స్ లలో సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు,బిఎల్‌ఓలు,బి ఎల్ ఏలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీ నిలబెట్టుకోవాలి.. వెంటనే CPS విధానాన్ని రద్దు చేయాలి: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**మన ప్రజావాణి జులై :21** సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే జూూ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) విధానాన్ని రద్దు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టంగా హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు ఆ హామీని అమలు చేయకపోవడం బాధాకరమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ విమర్శించారు.జూూ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్ సీపీఎస్‌ఈయూ (TSCPSEU) నాయకులు సంగారెడ్డి చౌరస్తా నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని వెంటనే జూూ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం (OPS)ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జూూ ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి తాను సంపూర్ణ మద్దతు ఇస్తానని, వారి సమస్యలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి బలంగా వినిపిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్‌ఈయూ నాయకులు, ఉద్యోగులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# SIR నమోదు కార్యక్రమం



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో దుబ్బాక నియోజకవర్గ SIR ఇన్చార్జి,టీపిసిసి జనరల్ సెక్రటరీ శంబూల శ్రీకాంత్ గౌడ్ మరియు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. చేగుంట మండల అధ్యక్షులు,బిఎల్ఏలు, సూపర్వైజర్లు సర్పంచ్ స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఒక్కరి ఓటు హక్కు కోల్పోకుండా బి.ఎలు.ఏ లు పని చేయాలని 100% ప్రక్రియ పూర్తి కావాలని ఆ విధంగా బి ఆల్ ఓ కలిసి పని చేయాలని ఆదేశించారు. మంచిగా పని చేసినట్లయితే,వీరిని రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రితో కల్పించి ఫోటో తీసుకునేటట్టు ఏర్పాటు చేయుటకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్,మార్కెట్ కమిటీ కమిటీ చైర్మన్ వెంగళ్ రావు,మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్,దుబ్బాక నియోజకవర్గ బిఎల్ఏ కో ఆర్డినేటర్ సోలిపేట ప్రసాద్ రెడ్డి,జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, పట్టణ ఉపసర్పంచ్ రఫీ, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లికార్జున AICC అధ్యక్షులు ఖర్గే జన్మదిన వేడుకలు




చేగుంటలో గాంధీ చౌరస్తా వద్ద అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ సమక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించిన. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి,మరియు టీపిసిసి జనరల్ సెక్రటరీ శంబూల శ్రీకాంత్ గౌడ్ గారు పాల్గొని కేక్ కట్ చేసి ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే దేశ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకుడిగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన సేవలు కాంగ్రెస్ పార్టీకి, దేశ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని కొనియాడారు. ఖర్గే మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేసేలా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ తాడేం వెంగళరావు, చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మసాయిపేట్ శ్రీనివాస్, దౌల్తాబాద్ ఎఎంసి చైర్మన్ కనకయ్యా యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా టాపర్ గా నిలిచిన వి.ఆర్ పురం మండల విద్యార్థులు



**ప్రజావాణి ప్రతినిధి వి.ఆర్ పురం మండలం జూలై 21.** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం విఆర్ పురం మండలం లోజిల్లా టాపర్ గా నిలిచిన APTWRJCకొత్తులుగుట్ట విద్యార్థిని 561/600 మార్కులతో కీర్తి సాధించిన కుమారి పెనుబల్లి లాస్యప్రియ మాధురి కూనవరం మండలం, APTWRJC కొత్తులుగుట్ట నందు చదువుతున్న విద్యార్థిని కుమారి పెనుబల్లి లాస్యప్రియ మాధురిలి గారు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 561/600 మార్కులు సాధించి పోలవరం జిల్లాలో ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్ నుండి జిల్లా టాపర్ గాలి నిలిచారు. ఈ ఘనతకు గుర్తింపుగా ఆమెకు షైనింగ్ స్టార్ అవార్డు ను గౌరవ కలెక్టర్, పోలవరం జిల్లా గారి చేతుల మీదుగా 21.07.2026 న అందజేయడం జరిగింది. ఆమె స్వగ్రామం V.R. పురం మండలం,ధర్మతాళ్లగూడెం. ఒక గిరిజన విద్యార్థినిగా అత్యుత్తమ ప్రతిభ కనబరచడం అందరికీ ఆదర్శనీయం. ఈ సందర్భంగా గౌరవ కలెక్టర్ గారు, గౌరవ జాయింట్ కలెక్టర్ గారు మరియు గౌరవ రంపచోడవరం శాసన సభ్యురాలు శ్రీమతి మిరియాల శిరీష దేవి గారు లాస్యప్రియ మాధురిని అభినందించి, ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# మధ్యాహ్న భోజన బియ్యంలో పురుగులు

- సర్పంచ్ ఫిర్యాదుతో అధికారుల తక్షణ స్పందన
- గంటలోపే బియ్యం మార్పిడికి ఆదేశాలు



**నంగునూరు, జూలై 21:** సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయి పల్లి ప్రభుత్వ పాఠశాలకు మధ్యాహ్న భోజన పథకం కింద సరఫరా చేసిన బియ్యంలో పురుగులు కనిపించడం మంగళవారం కలకలం రేపింది. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో బియ్యాన్ని పరిశీలించిన పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు పురుగులు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని సర్పంచ్ చేర్యాల రాజుకు తెలియజేశారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన అంశం కావడంతో గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు వెంటనే స్పందించారు. విద్యార్థుల ఆరోగ్యంతో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నంగునూరు తహశీల్దార్ ప్రవీణ్ రెడ్డితో పాటు పౌరసరఫరాల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు అత్యవసరంగా చర్యలు చేపట్టారు. ఫిర్యాదు అందుకున్న నంగునూరు తహశీల్దార్ ప్రవీణ్ రెడ్డి, గిర్దావర్(రెవెన్యూ ఇనస్పెక్టర్-ఆర్ఐ) పయ్యావుల లింగం తక్షణమే పాఠశాలను సందర్శించారు. బియ్యాన్ని పరిశీలించారు. అనంతరం పౌర సరఫరాల శాఖ అధికారులతో మాట్లాడి పురుగులు పట్టిన బియ్యాన్ని వెంటనే వెనక్కి తీసుకెళ్లి, గంట వ్యవధిలో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల కింద విద్యార్థులకు సరఫరా చేసే ఆహార పదార్థాల నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే స్పందించిన అధికారులను గ్రామస్తులు అభినందించారు. సమస్యను వెలుగులోకి తీసుకువచ్చి తక్షణ పరిష్కారానికి కృషి చేసిన సర్పంచ్ చేర్యాల రాజును గ్రామ ప్రజలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు, ఉప సర్పంచ్ కలకుంట్ల యాదగిరి, మాజీ సర్పంచ్ ఏల లత-కృష్ణ, మాజీ ఎంపీటీసీ కలకుంట్ల నర్సింలు, పిల్లి యాదగిరి, ఆరుట్ల బాల లింగం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆర్థిక సంక్షోభంలో పలాసలోని జీడి పరిశ్రమలు ?..

- జీడి పప్పు ధరలకు పిక్కలు ధరలపై వ్యత్యాసం పెరిగింది.
- జీడి వర్తకులు అర్థిక ఇబ్బందుల్లో పడ్డారు .
- ఈ నెల 24 నుంచి బాయిలింగ్ నిలిపేస్తున్నాం ..
- సర్వ సభ్య సమావేశములో వర్తకులు తీర్మానం చేశారు.
- పలాస లో పది రోజులు జీడి పరిశ్రమలు బంద్ పిలుపు నిచ్చిన వర్తక సంఘాలు





**పలాస ప్రజావాణి ప్రతినిధి** జాతీయ స్థాయిలో పేరున్న పలాస జీడి పరిశ్రమలు కు ప్రస్తుతం ఆర్థిక అవస్తల్లో ఉన్నారు. నిజానికి అంతర్జాతీయ రవాణా మార్గాలకు ఆటంకం కలగడం, ముడిసరుకు దిగుమతి ధరలు విపరీతంగా పెరగడం వల్ల శ్రీకాకుళం జిల్లా పలాస, కాశీబుగ్గల్లోని జీడి పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. సముద్ర మార్గాల అభద్రత కారణంగా ముడి జీడి పిక్కల రవాణా ఛార్జీలు 200%కు పైగా పెరిగాయి. ఎగుమతులు నిలిచిపోవడంతో రూ. 120 కోట్లకు పైగా నష్టాలు వచ్చి, వేలాది మంది కార్మికుల ఉపాధి ప్రశ్నార్థకమైంది. పలాస జీడి పరిశ్రమ ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల ఇలా ఉన్నాయి..

దిగుమతులు-ఎగుమతుల సంక్షోభం

పలాసలోని దాదాపు 300కు పైగా ప్రాసెసింగ్ యూనిట్లు ముడిసరుకు కోసం ఆఫ్రికన్ దేశాలైన ఘనా, ఐవరీ కోస్ట్, టాంజానియా తదితర దేశాలపై ఆధారపడతాయి. పశ్చిమాసియాలో చెలరేగిన ఘర్షణల వల్ల నౌకా రవాణా మార్గాలు అస్తవ్యస్తమయ్యాయి. ఫలితంగా ముడి జీడి పిక్కల దిగుమతి ధరలు భారీగా పెరిగి, ఎగుమతులు కూడా స్తంభించిపోయాయి. మార్కెట్ ధరల పతనం దేశీయ మార్కెట్లో ఇతర రాష్ట్రాల జీడిపప్పు పోటీ పెరగడం, దిగుమతి ఖర్చులు ఎక్కువై పలాస జీడిపప్పు ధరలు పెరగడంతో మార్కెట్లో గిరాకీ తగ్గింది. దీనికితోడు ముడిసరుకు కొరత కారణంగా చాలా పరిశ్రమలు 50 నుండి 60 శాతం సామర్థ్యంతోనే పనిచేస్తున్నాయి. భావం పలాస, కాశీబుగ్గ ప్రాంతాలలో జీడి పరిశ్రమపై దాదాపు 16 వేల మందికి పైగా కార్మికులు (ముఖ్యంగా మహిళలు) ఆధారపడి జీవిస్తున్నారు. పరిశ్రమలు మూతపడటం, సరిపడా పనిలేకపోవడంతో వీరి జీవనం సాగిస్తున్నాయని చెప్పక తప్పదు. జీడి వర్తకులు అర్థిక ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని ఈ నెల 24 నుంచి పదిరోజుజు పాటు పరిశ్రమలు బంద్ చేస్తున్నామని వర్తక సంఘం తెలిపింది. పరిశ్రమలు తిరిగి వచ్చే నెల మూడో తేదీన సమ్మె విరమణ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా మల్లా రామేశ్వర రావు , కార్య దర్శి తూములు



శ్రీనివాస్ ,కోశాధికారీ కొంచాడ వినయ్ ,బోర్డు ఆఫ్ డైరెక్టర్లు టి . నాగభూష ణం కార్య ప్రసాద్ జాని రామ కొత్తకోట తిరుమల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే రూ.17.5కోట్లతో ఫ్రెస్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్

- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటన
- డంపింగ్ యార్డ్ లో చెత్త ప్రాసెసింగ్ పనల పరిశీలన
- పనుల ఆలస్యంపై కాంట్రాక్టర్లపై ఆగ్రహం, నోటీసులు జారీ
- మరోసారి ఇలాగే ఉంటే కాంట్రాక్టులు రద్దు చేసి బ్లాక్ లీస్ట్ లో పెడుతాం
- ఈ చెత్తంతా వైసీపీ పాపమేనన్న ఛైర్మెన్ పట్టాభి, ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంత పురం బ్యూరో జూలై 21 మన ప్రజా వాణి** అనంతపురం డంపింగ్ యార్డ్ లో 17.5కోట్ల రూపాయలతో ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నట్టు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మంగళవారం రోజు వారు అధికారులు, టీడీపీ నాయకులతో కలిసి డంపింగ్ యార్డును పరిశీలించారు. చెత్త ప్రాసెసింగ్ ఎలా జరుగుతోందన్నది ఆరాతీశారు. ఇప్పటి వరకు ఎంత మేర చెత్త క్లియర్ చేశారు. వేస్ట్ ఎక్కడ వేస్తున్నారు.. ఎప్పటి లోగా మొత్తం పూర్తి చేస్తారన్న వివరాలను కాంట్రాక్టర్లతో పాటు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యం ఛైర్మన్ పట్టాభిరామ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్టోబర్ 2లోగా మొత్తం చెత్తను క్లియర్ చేయాలని మరోసారి నిర్లక్ష్యం కనిపిస్తే కాంట్రాక్టులను రద్దు చేయడమే కాకుండా బ్లాక్ లీస్టులో పెడుతామని హెచ్చరించారు. ఈసందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న పేరుకపోయిన చెత్తను కూటమి ప్రభుత్వం వచ్చాక క్లియర్ చేస్తోందన్నారు. ఇందులో భాగంగా అనంతపురం డంపింగ్ యార్డులో గత ప్రభుత్వం 3.78లక్షల టన్నుల చెత్త పెట్టిపోతే.. ఇప్పటి వరకు 2.41లక్షల టన్నుల చెత్తను తొలగించామన్నారు. పనుల కొంత వరకు ఆలస్యమైన మాట వాస్తవేమనన్నారు. అయితే ఇక నుంచి ప్రతి వారం టార్గెట్లు ఇచ్చి పని చేయిస్తామన్నారు. మూడు నెలల్లోగా మొత్తం చెత్తను క్లియర్ చేస్తామన్నారు. ఇందుకోసం ప్రత్యేక యంత్రాలను కూడా తీసుకొచ్చారన్నారు. ప్రతి రోజు 4వేల టన్నుల చెత్తను క్లియర్ చేసేలా పనులు జరుగుతున్నాయన్నారు. మరోవైపు డంపింగ్ యార్డుకు కొత్తగా వస్తున్న చెత్తను క్లియర్ చేసేందుకు ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను రూ. 17.5కోట్లతో ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఇందుకు అవసరమైన స్థలాన్ని ఆగష్టు 15 నాటికి సిద్ధం చేస్తామన్నారు. ప్రతి రోజు 170మెట్రిక్ టన్నుల చెత్తను క్లియర్ చేసేలా ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు చెత్తపై పన్నులు వేస్తూ లక్షల టన్నుల చెత్తను పెట్టిపోయారన్నారు. గత ప్రభుత్వంలో 85లక్షల టన్నుల చెత్త ఉంటే ఇప్పటికే 70లక్షల చెత్తను క్లియర్ చేశారన్నారు. గత ప్రభుత్వంలో 3.40లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామని అప్పటి ఎమ్మెల్యే కోట్ల రూపాయల మేర అవినీతికి పాల్పడ్డారని విమర్శలు చేశారు. వచ్చే అక్టోబర్-2 నాటికి అనంతపురం డింపింగ్ యార్డ్ లోచెత్త లేకుండా చేస్తామన్నారు. ఆగష్టు-15 నాటికి ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ కు స్థలాన్ని సిద్ధం చేస్తామన్నారు. అక్టోబర్-2 నుంచి ఆ ప్లాంట్ పనులు ప్రారంభించేలా పనులు చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# రాయపోల్ మండల అభివృద్ధికి అందరూ సహకరించాలి

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





**రాయపోల్ జూలై 21(ప్రజావాణి ):**సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలోని వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో, ప్రజాప్రతినిధులతో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి తో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్లు పాల్గొన్నారు. ఒక్కో శాఖకు సంబంధించిన అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతి, పెండింగ్ సమస్యలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ,ఇరిగేషన్ శాఖ అధికారులతో రైతుల సమస్యలు, సాగునీటి పరిస్థితులు, వర్షాకాల పంటలపై చర్చించారు. వర్షాకాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు మరియు ఇతర వ్యవసాయ సంబంధిత అవసరాల్లో ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అందుబాటు లో ఉన్న సబ్సిడీ పథకాలు, విద్యుత్ శాఖకు సంబంధించి గ్రామాల్లో విద్యుత్ సమస్యలు, విద్యుత్ స్తంభాల అవసరాలు, సరఫరా పరిస్థితిపై సమీక్షించారు. రైతులకు, ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి నాణ్యమైన విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మండలంలోని ఇరిగేషన్కు సంబంధించి కాలువల పరిస్థితి, మల్లన్న సాగర్ నీటి సరఫరా, రైతులకు సాగునీరు అందించే అంశాలపై అధికారులతో చర్చించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు, గృహ నిర్మాణాలపై కూడా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అవసరమైన సేవలు త్వరగా అందేలా అధికారులు పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో అధికారులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విషయాలు తమ దృష్టికి వస్తాయని,బాధ్యులైన అధికారులపై చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్యదర్శు లు, మండల అధికారులు, అన్ని శాఖల అధికారులు ప్రజలతో సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుం డా విధులు నిర్వహించాలని కోరారు. ప్రతి శాఖ అధికారి గ్రామ సర్పంచ్లతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాయపోల్ మండలం లోని రోడ్లు అధ్వానంగా ఉన్నాయని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి రోడ్లు, కాలువల సమస్యలను పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన రావడం లేదని అన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు ఈ ప్రాంత రైతులకు గుండెకాయ లాంటిదని, అలాంటి ప్రాజెక్టు నుంచి కాలువల ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో నీరు అందకపోవడం బాధాకర మని అన్నారు. రాయపోల్ మండలాన్ని అభివృద్ధి విషయంలో ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. నూతన సర్పంచ్లు గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలఎఎంసీ చైర్మన్ కనకయ్య.వివిధ శాఖల వారు . గ్రామపంచాయతీ సెక్రెటరీపాల్గొ. సర్పంచులు. పాల్గొన్నారు.

# ఐదో వార్డులో కొన్నిగృహాలకు మిషన్ భగీరథ పైపులైన్ వేయించగలరని మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రం

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కి వినతి పత్రం అందించిన 5వ వార్డు ప్రజలు

**జమ్మికుంట జులై 21 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణ పరిధిలోని 5వ వార్డు ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ని మర్యాదపూర్వకంగా కలిసి 5వ వార్డులోని కొన్ని గృహాలకు మిషన్ భగీరథ పైపులైన్ లేయలేదని వారి నివాస గృహాలకు మిషన్ భగీరథ పైపులైన్ వేయించగలరని వినతి పత్రం అందించారు సానుకూలంగా స్పందించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిధిలోని మిర్జిడు గ్రామాలు కొత్తపల్లి లో అమృత్ స్కీన్ ద్వారా నీటి సరఫరా కోసం పైప్ లైన్ వేస్తున్నారని అలాగే మీయొక్క నివాస గృహాలకు పైప్ లైన్ వచ్చేలా చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో యాట్ల అవినాష్ రమేష్ కాళోజీ లక్ష్మణ్ రమేష్ సంజీవ్ శ్రీనివాస్ ప్రణీత తదితరులు పాల్గొన్నారు



# గజ్వేల్ నియోజకవర్గ నిజమైన నికార్సైన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటాం... చిట్కుల మహిపాల్ రెడ్డి

- కొండపాక మండలంలో సుడిగాలి పర్యటనలు చేసి పలుగ్రామాల్లో కాంగ్రెస్ నాయకులను కల్సిన చిట్కుల మహిపాల్ రెడ్డి.
- కాంగ్రెస్ పార్టీ SC డిపార్ట్మెంట్ రాష్ట్ర వైస్ చైర్మన్ కొమ్ము విజయకుమార్తో కలిసి మండలంలో పర్యటించిన మహిపాల్ రెడ్డి
- తమ్మారెడ్డి పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బ్రహ్మం సోదరున్ని పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మహిపాల్ రెడ్డి



**ప్రజావాణిదుబ్బాక నియోజకవర్గం** గజ్వేల్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దు అని మీకు అండగా నేనుంటాను కాంగ్రెస్ పార్టీ ఉంటుంది అని సర్పంచ్ల ఫోరం రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్ రెడ్డి అన్నారు. ఈరోజు టిపిసిసి రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ తో కలిసి కొండపాక మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన అయన మొదటగా తిమ్మారెడ్డి పల్లి గ్రామం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బ్రహ్మము సోదరునికి ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం రవీంద్ర నగర్ లోని యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుంచెం రవి ఇంట్లో తేనేటి విందు స్వీకరించి,ఇటీవల జప్తినాచారం కాంగ్రెస్ ప్రెసిడెంట్ నర్సింలు తల్లి మృతిచెందగా ఈ రోజు దుద్దెడ గ్రామంలో వారి కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం సిరిసిల్ల గండ్ల గ్రామానికి వెళ్లి అక్కడ ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ గా,వైస్ చైర్మన్ లు గా పదవి బాధ్యతలు చేపట్టిన జి తప్పేట శంకర్ గారిని ,బండమీది తిరుపతి గారిని,కొత్తూరు నరహరిదారులను అభినందించారు.దళితులు పార్టీకి వెన్నెముక లాంటి వారు అని మీరు దళితుల అభ్యున్నతికి మరింత కృషి చేస్తూ పార్టీ నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ తూప్రాన్ మండల ప్రెసిడెంట్ శ్రీనివాస రెడ్డి,తూప్రాన్ తాజా మాజీ ఎంపీపీ వెంకటేష్ యాదవ్,సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా,తూప్రాన్ టౌన్ ప్రెసిడెంట్ గరిగే నర్సింగ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శశి భూషణ్ రెడ్డి ,అఫ్సర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందీప్ రెడ్డి,శ్రీరాములు,జలిగామ సర్పంచ్ అంజన్న,సింగాటం లక్ష్మారెడ్డి,సర్పంచులు నాగరాజు,రాము యాదవ్,నాగులపల్లి శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి,నరేన్ రెడ్డి,సల్మాన్,స్టేషన్ సురేష్,బంగారు రెడ్డి, గణపతి రెడ్డి, నాగరాజు, ప్రవీణ్ సేటు జానీ రవీందర్ గౌడ్,ఉమర్ ,గణేష్ గౌడ్,రామస్వామి,అనిల్ ,కొక్కొండ చంద్రశేకర్ రెడ్డి,బ్రాహ్మము ,అబూరి బాలేశ్,జావేద్,కొంచెం రవి ,లోకేశ్,బానుగౌడ్ ,నవీన్ ,నాగరాజు,సుధాకర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్ పై చేసినవ్యాఖ్యలను ఖండించిన జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** పశుసంవర్ధక శాఖ , మత్స్యశాఖ , క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కులగజ్జి తో వ్యవహరించారని చేసిన అనుచిత వ్యాఖ్యలు గంగపుత్ర సంక్షేమ సంఘం శంకర్ చేసిన ఆరోపణలను ఖమ్మం జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు తీవ్రంగా ఖండించారు . ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి కి సంబంధం లేని అంశానికి బాధ్యులు చేస్తూ మంత్రి పదవిని అగౌరవపరుస్తూ వ్యాఖ్యలు చేసిన శంకర్ పై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా గంగపుత్ర సంఘం వారు కూడా దీనిపై ఆలోచించి కులాల మధ్యన ఐకమత్యం దెబ్బతినకుండా అతని మందలించా ల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.తెలంగాణలో దాదాపు 8 శాతం జనాభా కలిగి బీసీలలో అత్యధిక జనాభా కలిగి ఉన్నటువంటి ముదిరాజులకి తెలంగాణలో ఏకైక ఎమ్మెల్యే ఏకైక మంత్రిగా ఉన్నటువంటి శ్రీహరి పై కులగజ్జి పేరుతో బురద చల్లడం బీసీల ఐక్యమత్యానికి ఇది మాయని మచ్చలాంటిదని,ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేసిన వారు ఆత్మ పరిశీలన చేసుకొని క్షమాపణ చెప్పవలసిందిగా కోరారు.బెస్తవారు గంగపుత్ర మరియు ముదిరాజులు వందల సంవత్సరాలుగా ఒకే కులవృత్తిపై జీవనాధారం కొనసాగిస్తూ కలిసిమెలిసి అన్నదమ్ములు ,అక్కచెల్లెళ్లలుగా జీవిస్తున్న కులాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టటం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు.మనమంతా బీసీలుగా ఆర్థికంగా రాజకీయంగా విద్యాపరంగా వెనుకబడి ఉంటున్న మనం ఇకనైనా కులవృత్తుల కాడ కొట్లాటలు మానుకోవాలి భవిష్యత్ తరాల్లోనైనా మార్పును కోరుకుంటూ మేమెంతో మాకంతా అంటూ రాజకీయంగా ఆర్థికంగా ఉన్నతమైన విద్యాపరంగా ఎదగాలి తప్ప ఇలాంటి కులాల మధ్య కొట్లాటలు పెట్టడం మంచిది కాదని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకట నరసయ్య , జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు లు అన్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ముదిరాజ్ నాయకులు ములకలపల్లి సంగమేశ్వర రావు,ప్రధానపు రామనాథం,చిన్నబోయిన వెంకటేశ్వర్లు,చింతల వెంకన్న,బండి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి నిరసనల ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ అరెస్టులతో అణచపూనటాన్ని తీవ్రంగా ఖండించండి

- యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి




**మేడిపల్లి జూలై 21( మన ప్రజావాణి)** జూలై 20 వ తేదీన నీట్ ప్రశ్నా పత్రం లీకేజీ వలన 20 మందికి పైగా విద్యార్థులు మరణించారు.దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజినామా చేయాలని యావత్ దేశ ప్రజలు డిమాండ్ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం స్పందించక పోవడం తో ఏర్పడ్డ కాక్రోచ్ జనతా పార్టీ పిలుపు నందుకొని గత 20 రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలో నిరసన దీక్షలు చేపట్టిన సోనమ్ వాంగ్ చుక్ ను అక్రమంగా మధ్య రాత్రి అరెస్టు చేసి ఏ లాంటి సౌకర్యాలు లేని ప్రభుత్వ హాస్పిటల్ ఉంచి అరకొర వైద్యం చేస్తూ విద్యార్థిలోకాన్ని రెచ్చగొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు హాస్యాస్పదంగా మారింది. విద్యార్థులు చలో పార్లమెంటు పిలుపు ను ప్రశాంతంగా నిర్వహిస్తుంటే పోలీసు లే కాకుండా ప్రైవేటు గుండాలను పోలీసు బృందాల ద్వారా పంపి శాంతియుతంగా సాగుతున్న విద్యార్థుల ప్రదర్శనపై రాళ్ళు విసిరి లాటి చార్జీ,టియర్ గ్యాస్ ప్రయోగం,రబ్బరు బుల్లెట్లు వినియోగం,వాటర్ కాన్వాయ్ లను ఉపయోగించి చేసిన హింసాత్మక దాడుల్లో వందలాది మంది విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులు,ఉద్యమ కార్యకర్తలు తీవ్రంగా గాయపడిన తీరును, అనేక మంది పై తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేసిన తీరు ను యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.ఈ సంఘటన కు నిరసనగా జూలై 21 వ తేదీన హైదరాబాద్ లో లోక్ భవన్ ముందు నిరసనకు వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపు ను ఇచ్చి ప్రశాంతంగా ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థులకు సంఘీభావం గా నిలువాల్సిన రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం డిల్లీ మోదీ షా ప్రభుత్వం లాగా నే రాష్టం ప్రభుత్వం కూడా విద్యార్థి నాయకులపై కార్యకర్తలపై కర్కశంగా వ్యవహరించి అరెస్టు లు చేయడాన్ని యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది అని రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ పల్లె మురళి,గడ్డం నాగార్జున, రాష్ట్ర నాయకులు కామ్రేడ్ కుమార్ తో పాటు ఇతర విద్యార్థి నాయకుల ను అక్రమంగా బలవంతంగా అరెస్టు లు చేయడం దేనికి సంకేతం అని గాదగోని రవి ప్రశ్నించారు .కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంపన్న వర్గాలకు విద్యను దారాదత్తం చేసి,అశాస్త్రీయ విద్యా వ్యవస్థను నెలకొల్పుటకు కుట్రలో భాగంగానే ప్రశ్న పేపర్లు లీకేజీ అని దీనికి వ్యతిరేకంగా పోరాడుతున్న విద్యార్థులకు మద్దతుగా ఉండాల్సిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి కేంద్ర పాలకులకు వంత పాడే చర్యలు సహేతుకమైన విధానం కాదు అని అరెస్టు చేసి తప్పుడు కేసులు పెట్టిన విద్యార్థి నాయకులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే విడుదల చేయాలని యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం లను డిమాండ్ చేస్తున్నది.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





**రాయపోల్ జూలై 21(ప్రజావాణి)**సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రానికి బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రతినిధి చింతకింది మహేశ్ మాతృమూర్తి చింతకింది యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మంగళవారం రాయపోల్ మండలం కేంద్రంలో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా యాదమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. యాదమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించిన ఎమ్మెల్యే, కుటుంబానికి ఎల్లప్పుడూ తన అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారు.అనంతరం మాజీ ఏఎంసీ చైర్పర్సన్ ఇప్ప లక్ష్మి భర్త ఇప్ప పోచయ్య శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని, వైద్యుల సూచనలను పాటిస్తూ పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాయపోల్ సర్పంచ్ మాసంపల్లి రాజు, ఉప సర్పంచ్ హనుమంతు రాజు, వార్డు సభ్యులు పరశురాములు, బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, మాజీ సర్పంచ్ రమేష్, నాయకులు రాజిరెడ్డి, ఇప్ప దయాకర్, దయాకర్ రెడ్డి, జీవన్ రెడ్డి, రాజు గౌడ్, నవీన్ గౌడ్, మంజూరు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్‌పై లైంగిక వేధింపు..నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష

- ఎంతటి వారైనా చట్టం ముందు తప్పించుకోలేరు.
- మైనార్లపై నేరానికి పాల్పడే వారికి కఠిన చర్యలు తప్పవు.
- బాధితులకు న్యాయం జరిగేలా జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంటుంది.
- వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ గితే



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ప్రజావాణి** మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితుడికి సిరిసిల్ల పోక్సో ప్రత్యేక కోర్టు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధించింది. ఈ మేరకు మంగళవారం పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్ తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.సిరిసిల్లలోని బీవై నగర్‌కు చెందిన వేముల శ్రీనివాస్ అనే వ్యక్తి ఓ మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనపై చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందింది. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఫిర్యాదు మేరకు సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అప్పటి దర్యాప్తు అధికారి శ్రీకాంత్ విచారణ పూర్తి చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు.కోర్టు విచారణలో అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు సిబ్బంది ఎనిమిది మంది సాక్షులను ప్రవేశపెట్టారు. ప్రభుత్వ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్ వాదనలు వినిపించగా, శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడి నేరం రుజువైందని తేల్చి 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధించారు.సమాజంలో మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పేర్కొన్నారు. పోలీసులు--ప్రాసిక్యూషన్ సమన్వయంతో నాణ్యమైన దర్యాప్తు, సమర్థవంతమైన న్యాయవాదన ద్వారా నిందితులకు శిక్షలు పడేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి దర్యాప్తు అధికారి శ్రీకాంత్, ప్రస్తుత సీఐ శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్, కోర్టు మానిటరింగ్ ఎస్ఐ రవీందర్ నాయుడు, కోర్టు కానిస్టేబుళ్లు జనార్థన్, నవీన్, వెన్నెల లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.మైనర్లపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని, ప్రతి కేసులో పకడ్బందీ దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

# బస్సు సర్వీస్ పునరుద్ధరించాలని ఎస్టిఐ కి వినతిపత్రం ఇచ్చిన సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్



**చెన్నారావుపేట జూలై 21 ప్రజావాణి** చెన్నారావుపేట మండలం పాపయ్యపేట నుండి గూడూరుకు నడిచే ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను వెంటనే పునరుద్ధరించాలని సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ కోరారు. తిమ్మరాయిని పహాడ్ వద్ద బీటీ రోడ్డు మరమ్మతుల వల్ల బస్సు నిలిచిపోవడంతో విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.నర్సంపేట డిపోలో డిఎం అందుబాటులో లేకపోవడంతో ఎస్టిఐ ఏపీపీ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఎల్లాయగూడెం మీదుగా బస్సును నడిపిస్తూ, ట్రిప్పుల సంఖ్యను ఐదు కు పెంచాలని, కేసముద్రం బస్సును గ్రామంలోకి పంపాలని కోరగా.. డిఎం సరస్వతి ఫోన్లో సానుకూలంగా స్పందించి త్వరలోనే బస్సు నడుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొర్రి కట్టయ్య, మొగిలి ప్రతాప్ రెడ్డి, మరాఠి ఉప్పలయ్య, మేడి చిన్న సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహారపు అలవాట్లలో మార్పుతోనే ఆరోగ్యకర జీవనం

- హాజరైన మున్సిపల్ కౌన్సిలర్లు మైసా శిరీష రవీందర్ ఎగిత సుజాత అశోక్
- ఆదిత్య అమృత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో
- బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన బాలవికాస ఆధ్వర్యంలోని 14 సెంటర్ల పరిధిలో 180 గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు







**జమ్మికుంట జులై 21 (ప్రజావాణి)**ఆబాది గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో ఆదిత్యఅమృత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారుఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ కౌన్సిలర్లు మైసా శిరీషరవీందర్ ఎగిత సుజాతఅశోక్ మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయంలో రసాయన ఎరువులు క్రిమిసంహారక మందుల వినియోగం అధికమవడం వల్ల ఆహార పదార్థాల నాణ్యత దెబ్బతింటోందని కల్తీ నకిలీ ఉత్పత్తుల వల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారుప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆహారపు అలవాట్లలో మార్పు చేసుకోవాలని సూచించారు ప్రతిరోజూ మూడు నుంచి ఐదు లీటర్ల వరకు స్వచ్ఛమైన నీరు తాగాలని తాజా ఆహారాన్ని అదే పూట తయారు చేసి తీసుకోవాలని వండిన ఆహారాన్ని ఎక్కువసేపు ఫ్రిజ్‌లో నిల్వ ఉంచకుండా ఉండాలని సూచించారుశిబిరంలో వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ మహిపాల్ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు అందించారు గ్రామంలో పలువురికి అధిక రక్తపోటు (బీపీ) సమస్య ఉన్నట్లు గుర్తించామని బీపీ ఉన్నవారు తప్పనిసరిగా వైద్యుల పర్యవేక్షణలోనే మందులు వాడాలనిసూచించారుజమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలోని 14 సెంటర్ల పరిధిలో 180 గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ దాదాపు రూ.2 కోట్ల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు దాతల సహకారంతో ఈ సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ ఆసియా ఆదిత్యఅమృత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి పీఆర్‌వోలు రఫిక్ దుర్గాప్రసాద్ హాస్పిటల్ సిబ్బంది అనిల్ రావు మహేష్ శ్రావణ్ రంజిత్ సంతోషిని పూజ సుచిత్ర శృతి తదితరులు పాల్గొన్నారు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.

# అమీన్పూర్ నూతన సీఐ ప్రవీణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు



**అమీన్పూర్, జూలై 21 (ప్రజావాణి):**సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అమీన్పూర్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ రెడ్డిని అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నూతన బాధ్యతల్లో ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు అభినందనలు తెలియజేశారు. అనంతరం బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, దండు రమేష్ యాదవ్, మనే రవీందర్, మున్న, మహేష్, మహేష్ గౌడ్, ఈశ్వర్ రెడ్డి, మెగావత్ సురేష్ నాయక్, సత్తన్న ముదిరాజ్, కురుమ నరేష్ యాదవ్, దేవదానం, కొడకంచి రాజు ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, మస్తాన్ నాయుడు, కృష్ణ, సురేష్, షేక్ ఉమెర్, షేక్ జాబేర్ తదితరులు సీఐ ప్రవీణ్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.నూతన బాధ్యతల్లో విజయవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రముఖులు సీఐ ప్రవీణ్ రెడ్డికి శుభాభినందనలు తెలిపారు.

## బాధిత దానయ్య కుటుంబాన్ని కలవనున్న మంత్రి, కె. పార్థ సారథి ఇక్కడ ఎమ్మెల్యే గౌతు శిరీష







**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాసలో ఇటీవల బైక్ ప్రమాద ఘటన లో గొర్రెలు కాపరి దానయ్య మృతి చెందిన విషయమే. ముందుగా బైక్ ప్రమాద ఘటన చోటుచేసుకున్న చేసుకున్న విషయాన్ని తెలుసుకొని ముందుగా మంత్రి ఇక్కడకు వచ్చారు ఆ మంత్రి మాట్లాడుతూ బైక్ ప్రమాద ఘటన చోటుచేసుకున్న విషయాలు ప్రస్తావించి కుటుంబానికి తెలుగు దేశము పార్టీ నుంచి పదిలక్షలు సహాయము అందిస్తామని వెల్లడి చేశారు. ఇందులో భాగంగా ఈ నెల 22 న హౌసింగ్ మంత్రి కొలుసు పార్థ సారథి అలాగే పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష లు హాజరు అవుతున్నారని ఎమ్మెల్యే కార్యకము తెలిపింది. అందరూ హాజరు కావాలని కార్యాలయము పేర్కొంది.హౌసింగ్ మినిస్టర్ శ్రీ కొలుసు పార్థసారథి మరియు పలాస శాసనసభ్యులు శ్రీమతి గౌతు శిరీష కార్యాలయము ఇలా తెలిపారు.రేపు ఉదయం 10.00 గంటలకు దుబ్బ దానయ్య కుటుంబ సభ్యులను పరామర్శించే కార్యక్రమంలో పాల్గొంటారనీ. తెలిపారు.ఇందుకోసం ఉదయం 10.30 గంటలకు సూది కొండ దగ్గర హుద్ హుద్ ఇళ్ళు పరిశీలన కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. ఉదయం 10.45 గంటలకు రామకృష్ణ పురం దగ్గర ఎన్టీఆర్ ఇళ్ళు పరిశీలన కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు అలాగే ఉదయం 11.00 గంటలకు 1.00 వరకు పలాస మరియు ఇచ్చాపురం, నియోజకవవర్గాలకు సంబందించిన హౌసింగ్ అధికారులతో పలాస మున్సిపల్ ఆఫీస్ లో రివ్యూ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారూ

## సర్ ప్రక్రియ సాఫీగా సాగేలా సహాయ కేంద్రాలు పని చేయాలి

- మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి
- కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు







**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 21 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** సర్ ప్రక్రియ సాఫీగా, వేగవంతంగా సాగేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ కచ్చిర్ స్కూల్ వద్ద కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్ సహాయ కేంద్రాన్ని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు.నిజమైన ఓటర్లకు సర్ ప్రక్రియతో ఎలాంటి నష్టం లేకుండా చూడాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బీఎల్ఓ ల తో సమన్వయం చేసుకుంటూ ఓటర్లకు సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఈగ ఆంజనేయులు ముదిరాజ్, బజారు జగన్నాథ్ గౌడ్ తుమ్మల దేవి రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,మంద మురళి కృష్ణ రెడ్డి, మాశెట్టి రాఘవేందర్,భూత్కూరి మదన్‌గౌడ్,కన్నమైన నరేష్,భాస్కర్ రెడ్డిగోరిగ మహేష్.అలుగుల అనిల్.బచ్చా రాము,రాంరెడ్డి, రంగుల శేఖర్,ముదిగొండ రవి,ప్రశాంత్ రెడ్డి ,మినంపల్లి కిషోర్ ,చంద్రశేఖర్ రెడ్డి,విజయ్, ఆసిఫ్,బట్కిరి కుమార్,తైసిన్,మోసిన్,అతిఫ్,వహీద్ ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఓటర్ల జాబితా సవరణ వేగవంతం చేయాలి: కాట శ్రీనివాస్ గౌడ్







**పటాన్‌చెరు, జూలై 21 (ప్రజావాణి):** పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీరంగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బీఎల్ఏ సూపర్వైజర్లతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కోఆర్డినేటర్లు నాగరిగారి ప్రీతం, గూడూరు శ్రీనివాస్ పాల్గొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఎన్యూమరేషన్, ఫారమ్‌ల నింపుదల, ఓటర్ల వివరాల సేకరణతో పాటు ఇతర కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. బీఎల్ఏ సూపర్వైజర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, సందేహాలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు.ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్దేశిత గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా బీఎల్ఏ సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఒక్క అర్హుడూ జాబితా నుంచి మిగిలిపోకుండా ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరించాలని సూచించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## పాఠశాలల సమీపంలోని దుకాణాలపై ముదిగొండ పోలీసుల ప్రత్యేక తనిఖీలు



**ముదిగొండ జులై 21 ప్రజావాణి ప్రతినిధి** ముదిగొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మురళీ ఆదేశాల మేరకు మంగళవారం ముదిగొండ, న్యూ లక్ష్మీపురం ప్రాంతాల్లోని పాఠశాలల సమీపంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలల వద్ద ఉన్న పాన్ షాపులు, కిరాణా దుకాణాలు, పరిసర ప్రాంతాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులను మాదకద్రవ్యాలు, పొగాకు ఉత్పత్తుల బారిన పడకుండా కాపాడడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని పోలీసులు తెలిపారు. పాఠశాలలకు సమీపంలో గుట్కా, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులను విక్రయించరాదని దుకాణదారులకు స్పష్టంగా హెచ్చరికలు జారీ చేశారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, క్రయవిక్రయా లను పూర్తిగా అరికట్టేందుకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఇన్స్పెక్టర్ మురళీ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి పాఠశాలల సమీపంలో గుట్కా, సిగరెట్లు విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, ప్రజలు కూడా ఇలాంటి అక్రమ విక్రయాలపై సమాచారం అందించాలని పోలీసులు కోరారు.బి

# రైల్వే లో మూడు ప్రధాన శాఖ ల మధ్య సమన్వయ లోపం నిర్లక్ష్యం..?

- మధిర రైల్వే స్టేషన్లో నీటి కష్టాలు తీరేది ఎన్నాళ్లకు...?
- పొంతన లేని స మాధానాలు వివరణ ఇస్తున్న ఐఓడబ్ల్యు డివిజనల్ అధికారులు...?
- వార్తా కథనాలపై వి వరణ కోరితే.. ఐ ఓ డబ్ల్యు డి. ఈ నిర్లక్ష్య సమాధానం..
- పైగా పిఆర్ఓ ను వివరాలు అడగాలట.. ఆ అధికారి నెంబర్ కూడా తెలవదట..?
- ఇంతకీ కాంట్రాక్టర్లై నా తెలుసా.. అంటూ అసహనం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు ఉద్యోగులు సిబ్బంది...?
- కాంట్రాక్టర్కు వంత పాడుతున్న రైల్వే అధికారులు...?
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం...4










**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమృత్ భారత్ పథకంలో పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి తెలంగాణలోని ఖమ్మం జిల్లా మధిర రైల్వే స్టేషన్ ను ఎంపిక చేసి గత రెండు సంవత్సరాల నుండి మధిర రైల్వే స్టేషన్ లో పలు అభివృద్ధి పనులకు సుమారు 24.5కోట్ల రూపాయలతో నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేస్తున్న నేపథ్యంలో సంబంధిత రైల్వే అధికారుల నిర్లక్ష్యం సమన్వయ లోపం తో అమృత్ భారత్ పథకం ప్రయాణికులకు సిబ్బందికి ఉద్యోగులకు చుక్కలు చూపిస్తుందని పలువురు మధిర రైల్వే ప్రయాణికులు స్థానికులు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా అమృత్ భారత్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను సంబంధిత రైల్వే డివిజనల్ మేనేజర్లు (డిఆర్ఎం) మరియు ఇంజనీరింగ్ శాఖ అధికారులు పర్యవేక్షించాల్సి ఉంటుంది అయినప్పటికీ పెద్దగా పట్టించుకోకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నట్లు ఆరోపణలు విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. నిర్వహణ సంస్థలు రైల్ ల్యాండ్ డెవలప్మెంట్ అధికారి (ఆర్ ఎల్ డి ఏ) డిపార్ట్మెంట్లోని కస్టర్ల ఉద్యోగులు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు విస్తృతంగా వినిపిస్తున్నాయి. నిర్మాణ నాణ్యత తనిఖీలు చేయటం పనులు నిర్ణయిత సమయంలో గా పూర్తయ్యేలా చూడడం సంబంధిత అధికారులకు బాధ్యత అయినప్పటికీ మధిర రైల్వే స్టేషన్ నీటి కష్టాలు అభివృద్ధి పనులపై ప్రశ్నించే గొంతుకలు (పత్రికా విలేకరులు) వివరణాలు కోరితే కనీసం స్పందించని దుస్థితి పైగా స్పందించిన నిర్లక్ష్యంగా సమాధానాలు చెప్పటం పట్ల పలువురు స్థానికులు ప్రజలు ప్రయాణికులు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం పనులను పరిశీలించాల్సిన సంబంధిత శాఖ అధికారులు మొక్కుబడిగా వారానికి క్షేత్రస్థాయిలో అలా వచ్చి ఇలా వెళ్తున్నట్లు ఆరోపణలు విమర్శలు ఉన్నాయి. ఈ వ్యవహారం పై మన ప్రజావాణి ఖమ్మం బ్యూరో ప్రతినిధి సంబంధిత డివిజనల్ డిఇ వివరణ కోరగా రైల్వే అభివృద్ధి పనులు వివరాలు పి ఆర్వో ను సంప్రదించాలని వీఆర్వో నెంబర్ తన వద్ద లేదంటూ ఆ అధికారి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం విశేషం. ఇటీవల రైల్వే లో విభజనలు జరిగిన తర్వాత కొందరు అధికారులు ఆంధ్రప్రదేశ్ రాజధాని విజయవాడలో ఉంటూ మొక్కుబడిగా క్షేత్రస్థాయికి వచ్చి వెళ్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. కాగా రైల్వే జోన్లలో డివిజన్లో మరమ్మత్తులు అభివృద్ధి పనులు లాంటి వాటికి సంబంధిత డివిజనల్ అధికారులు గుత్తేదారులను బినామీలుగా నియమిస్తున్నట్లు ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. దీంతో అభివృద్ధి పనులను డివిజనల్ జోనల్ స్థాయి అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడంతో బిట్లుగా టెండర్లు పొందిన కొందరు బినామీలు ఇష్టానుసారంగా పనులు చేస్తున్నట్లు ఆరోపణలు విమర్శలు జోరుగా ఉన్నాయి. పైగా మధిర రైల్వే స్టేషన్ అమృత్ భారత్ పనులపై ప్రశ్నించే విలేకరులకు అధికారుల నిర్లక్ష్య సమాధానం స్పందించకపోవడం నిత్యం జరుగుతోందని మధిర జర్నలిస్టులు సైతం ఆరోపిస్తున్నారు. పైగా కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతూ అధికారులు వ్యవహరించడం విశేషం. ఇప్పటికైనా రైల్వే ఉన్నతాధికారులు స్పందించి మధిర రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని స్థానిక మధిర ప్రజలు ప్రయాణికులు ఉద్యోగులు సిబ్బంది ముక్తకంఠంతో కోరుతున్నారు. కనీస అవసరాలను తీర్చని అమృత్ భారత్,, దిక్కు దిశాలేని అధికారులు... నీటి కష్టాలు పై ప్రయాణికుల ఆగ్రహం... అధికారుల స్పందనలపై....!

మరికొన్ని వివరాలతో రేపటి కథనం..5లో వేచి చూడండి...!

# హుజూర్‌నగర్‌లో SIR ప్రక్రియ వేగవంతం.. 95 శాతం డిజిటలైజేషన్ లక్ష్యంగా కృషి చేయాలి

**హుజూర్‌నగర్, ప్రజావాణి, జూలై 22:** రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ క్యాంప్ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియపై బీఎల్ఏ (BLA) సూపర్‌వైజర్లు, పార్టీ ముఖ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్, హుజూర్‌నగర్ అసెంబ్లీ కోఆర్డినేటర్ ముత్తినేని వీరయ్య, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, హుజూర్‌నగర్ నియోజకవర్గ SIR కన్వీనర్ చిలక కిషోర్ హాజరై బీఎల్ఏ సూపర్‌వైజర్లకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఇప్పటికే 90 శాతం SIR దరఖాస్తుల డిజిటలైజేషన్ పూర్తైందని తెలిపారు. రేపు సాయంత్రం నాటికి నియోజకవర్గ వ్యాప్తంగా 95 శాతం దరఖాస్తులను అందజేసి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి



చేయడానికి బీఎల్ఏలు, సూపర్‌వైజర్లు, అబ్జర్వర్లు సమన్వయంతో కృషి చేయాలని కోరారు.గ్రామాలు, బూత్‌ల పరిధిలో మరణించిన ఓటర్లు, డబుల్ ఓటర్లు, ఇతర ప్రాంతాలకు మారిన (షిఫ్టింగ్) ఓటర్లను గుర్తించాలని, అర్హులైన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగింపుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఇంటింటికీ వెళ్లి సేకరించి సంబంధిత బీఎల్‌వోలకు అందజేసి ఆన్‌లైన్ నమోదు చేయించాలని తెలిపారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో కొనసాగేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నూరు శాతం దరఖాస్తులను పూర్తి చేసి బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. డిజిటలైజేషన్ పూర్తయిన ఓటరు జాబితాను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా చూసి నోటీసులు జారీ అయ్యే పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, బీఎల్ఏ సూపర్‌వైజర్లు, అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటన

- అభివృద్ధి పనుల పరిశీలన సమీక్ష

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 21, ప్రజావాణి:** మంథని పర్యటనకు వచ్చిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ముందుగా తన మేనత్త మృతి నేపథ్యంలో గోదావరి తీరంలో నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు.అనంతరం అధికారులతో కలిసి పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పురోగతిని సమీక్షించారు. రహదారుల నాణ్యతపై ఆరా తీసిన మంత్రి, అన్ని పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులు, సంబంధిత గుత్తేదారులకు సూచించారు.గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఘాట్ల వద్ద తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని



ఆదేశించారు. పుష్కరాల నాటికి మంథని మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అన్ని అభివృద్ధి పనులను అవకతవకలకు తావులేకుండా పూర్తి చేయాలని సూచించారు. నాసిరకం పనులు



చేపట్టవద్దని ఇరిగేషన్, రోడ్లు--భవనాలు, రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు.పనుల్లో అలసత్వం లేదా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను హెచ్చరించారు.

# వరుస ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడిన ఇద్దరు బాల నేరస్థులు పట్టివేత



**శేరిలింగంపల్లి:చందానగర్ : జూలై 21(ప్రజావాణి ):** ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడిన ఇద్దరు బాల నేరస్థులు పట్టివేత -- 7 కేసులు ఛేదన -- 7 వాహనాల స్వాధీనం చందానగర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన Cr.No.628/2026, U/Sec.305(b) BNS కేసు దర్యాప్తులో భాగంగా, 21-07-2026 తెల్లవారుజామున లింగంపల్లి రైల్వే స్టేషన్ రోడ్డులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు బాల నేరస్థులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, చందానగర్, ఐడీఏ బొల్లారం, జగద్గిరిగుట్ట, మియాపూర్, బాచుపల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో మొత్తం 7 ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడినట్లు అంగీకరించారు.వారి స్వచ్ఛంద ఒప్పుకోలు, చూపిన ప్రదేశాల ఆధారంగా 7 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని సంబంధిత కేసులను ఛేదించారు. నిందితులను గౌరవనీయ జువెనైల్ జస్టిస్ బోర్డు, ఎల్.బి.నగర్ వారి ఎదుట హాజరుపరచి అబ్జర్వేషన్ హోమ్ రిమాండ్ కోరుతూ నివేదిక సమర్పించారు.ఇట్టి కేసులో చందానగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. జనయ్య గారి ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టి, కేసును విజయవంతంగా ఛేదించి నిందితులను పట్టుకోవడంతో పాటు దొంగిలించబడిన వాహనాలను స్వాధీనం చేసుకోవడంలో విశేష ప్రతిభ కనబరిచిన చందానగర్ పోలీస్ స్టేషన్ పోలీసు కానిస్టేబుళ్లు శ్రీ ప్రభాకర్, శ్రీ ఆది శ్రీనివాస్, శ్రీ గోపీకృష్ణ, శ్రీ రాజు లను ఉన్నతాధికారులు అభినందించారు.చందానగర్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి: ద్విచక్ర వాహనాలను ఎల్లప్పుడూ సురక్షిత ప్రదేశాల్లో పార్క్ చేసి హ్యాండిల్ లాక్‌తో పాటు అదనపు భద్రతా లాక్‌లు వినియోగించాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల గురించి సమాచారం ఉంటే వెంటనే డయల్-108 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి.

# గోదావరి తీరంలో అక్రమ విద్యుత్ కనెక్షన్లు -- బాధ్యులపై సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్





**ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం:**జన్నారం మండలం, ధర్మారం: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ధర్మారం, బాదంపల్లి, కలమడుగు గోదావరి పరివాహక ప్రాంతాల్లో అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసిన వ్యవహారంపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.గ్రామస్తుల ఆరోపణల ప్రకారం, గతంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లక్ష్యంపేట ఏడీ మంచిర్యాల డీఈ తదితర అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి గోదావరి ప్రాంతంలో అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనని గుర్తించినప్పటికీ, వాటికి బాధ్యులైన విలేజ్ వర్కర్, జూనియర్ లైన్‌మన్ చంద్రశేఖర్, లైన్‌మన్ వెంకటేష్ తదితరులపై ఇప్పటివరకు ఎలాంటి శాఖాపరమైన లేదా చట్టపరమైన చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గోదావరి నదిలో ఏర్పాటు చేసిన అక్రమ విద్యుత్ కనెక్షన్ల కారణంగా తాగునీటి కోసం వెళ్లే ప్రజలు, పశువులు, చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు, రైతులు విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే పరిస్థితులు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.గతంలో ఏడీ, డీఈ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించినప్పటికీ, అక్రమ విద్యుత్ కనెక్షన్ల తొలగింపు, బాధ్యులపై చర్యలు తీసుకోవడం, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారణ చర్యలు చేపట్టడంలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు.అక్రమాలకు బాధ్యులైన విలేజ్ వర్కర్, జూనియర్ లైన్‌మన్, లైన్‌మన్‌లను వెంటనే సస్పెండ్ చేసి శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే విచారణ అనంతరం కూడా చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శించిన సంబంధిత అధికారుల బాధ్యతపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఏర్పాటు చేసిన అక్రమ విద్యుత్ కనెక్షన్లను వెంటనే తొలగించి, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని, బాధ్యులపై పారదర్శక విచారణ జరిపి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజాస్వామ్యం లో ప్రశ్నించే హక్కు ప్రతి విద్యార్థికి ఉంది

- ఢిల్లీ లో విద్యార్థులపై లాఠీ ఛార్జిని ఖండించిన బొజ్జ రాకేశ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 21 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జ్‌ను ఖండించిన దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ బొజ్జ రాకేష్ ఢిల్లీలో శాంతియుతంగా తమ హక్కుల కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ బొజ్జ రాకేష్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి విద్యార్థికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని అన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమిస్తున్న విద్యార్థులపై బలప్రయోగం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు.విద్యార్థుల ఆగ్రహాన్ని చూసి నిలబడిన ప్రభుత్వాలు చరిత్రలో లేవని, లాఠీలతో ఉద్యమాలను అణచివేయాలని చూసే పాలకులు ప్రజల తీర్పు నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు.విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లాఠీచార్జ్‌కు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను బలప్రయోగంతో కాదు, చర్చల ద్వారా పరిష్కరించాలని ఆయన కోరారు.అదేవిధంగా, దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని బొజ్జ, రాకేష్ డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఆయన హెచ్చరించారు.

# “చన్‌గోముల్ ఎస్సై భరత్ రెడ్డి వ్యవహారంపై వచ్చిన వార్తతో అసలు సమస్యలు మాయం కావు”

- చన్‌గోముల్ ఎస్సై భరత్ రెడ్డిని కాపాడేందుకే ఈ ప్రచారమా?
- కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,జూలై 21:**చన్‌గోముల్ పోలీస్ స్టేషన్ ఎస్సై భరత్ రెడ్డిపై దళితులు,గిరిజనులు,మైనార్టీలు, రైతులు వరుసగా చేస్తున్న ఆరోపణలపై సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం,పోలీసు ఉన్నతాధికారులు మౌనం పాటిస్తుండగా,కొంత మీడియా ద్వారా ఎస్సైని సమర్థించే కథనాలు రావడం అనుమానాలకు తావిస్తోందని దళిత,గిరిజన,ప్రజా సంఘాల నాయకులు పరిగి పట్టణంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం .వెంకటయ్య, ఉపాధ్యక్షులు ఎహ్.సత్యయ్య,అవాజ్ సంఘం జిల్లా నాయకులు హబీబ్ మాట్లాడుతూ.ప్రజల ముందున్న అసలు ప్రశ్నలు ఏమిటంటే, దళిత రైతు జైదుపల్లి నర్సిములు భూమి ఆక్రమణపై చేసిన ఫిర్యాదుకు న్యాయం జరిగిందా? గిరిజన రైతు అంగోతు గణేష్ చేసిన ఫిర్యాదుపై చర్యలు తీసుకున్నారా? అయూబ్ ఖాన్,రాజు తదితరులు చేసిన ఆరోపణలపై స్వతంత్ర విచారణ జరిగిందా? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రచార కథనాలతో వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు.
ఒకవైపు బాధితులు పోలీసు ఉన్నతాధికారులకు,మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదులు ఇస్తుంటే,మరోవైపు ఎస్సైని నిర్దోషిగా చిత్రీకరించే కథనాలు రావడం వెనుక ఎవరి ప్రయోజనాలు ఉన్నాయో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.”ఈ ఎస్సైపై ఇన్ని ఆరోపణలు వచ్చినా చర్యలు లేవు.ఈ ఎస్సైకు రాజకీయంగా ఇంత అండనా? అధికార పార్టీ నాయకుల ఆశీస్సులు లేకుండా ఇంత ధైర్యం వస్తుందా?” అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు దళితులు,గిరిజనులు, మైనార్టీలకు సామాజిక న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని,కానీ నేడు బాధిత వర్గాల ఫిర్యాదులపై స్పందించకుండా పోలీసు అధికారులను కాపాడే ధోరణి కనిపిస్తోందని విమర్శించారు.చన్‌గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా ఒకే వర్గాల ప్రజల నుండి ఫిర్యాదులు రావడం యాదృచ్ఛికం కాదన్నారు.బాధితుల వాదనలు వినకుండా వారిపైనే కేసులు నమోదు చేయడం పోలీసు వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోందన్నారు.నిజంగా ఎస్సై భరత్ రెడ్డి తప్పు చేయకపోతే వెంటనే స్వతంత్ర విచారణకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని,విచారణ పూర్తయ్యే వరకు ఆయనను విధుల నుండి తప్పించాలని డిమాండ్ చేశారు.విచారణలో ఆరోపణలు అసత్యమని తేలితే ప్రజలే అంగీకరిస్తారని, కానీ విచారణకు ముందే మీడియాలో ప్రచారం చేయడం అనుమానాలను మరింత పెంచుతోందన్నారు..ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పండి.బాధితులకు న్యాయం చేయండి.చన్‌గోముల్ ఎస్సైపై స్వతంత్ర విచారణ జరపండి.లేకపోతే దళిత,గిరిజన,మైనార్టీ, రైతు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహబూబ్, బాలరాజ్,రాజు తదితరులు.

# హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్‌లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి





**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,జూలై 21:**కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్‌లో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనుల పురోగతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్)డా.టి.రామ్మోహన్ రెడ్డి,తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## మహదేవ్‌పూర్ మండలంలో పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 21, ప్రజావాణి:** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మహదేవ్‌పూర్ మండలంలో పలు కుటుంబాలను పరామర్శించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ సాజిద్ తండ్రి షౌకత్ మరణంతో వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బెగ్లూర్ గ్రామంలో కాలు విరిగిన సల్ల శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇటీవల మరణించిన దందేల సుగుణ, బుర్రి వెంకన్న గౌడ్ కుటుంబాలను సందర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# వరుసగా రెండవ రోజు “ప్రజాదర్బార్”

- ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..
- రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- అనంతపురం నగరంలోని రామ్ నగర్ లో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో “ప్రజా దర్బార్” నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్..



**అనంతపురం బ్యూరో, జులై 21 మన ప్రజా వాణి** అనంతపురం నగరంలోని రామ్ నగర్ లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో వరుసగా రెండవ రోజు మంగళవారం “ప్రజా దర్బార్” కార్యక్రమాన్ని రాష్ట్ర ఆర్థిక ఢ ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిపయ్యావుల కేశవ్ నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో వివిధ రకాల ప్రజా సమస్యలపై ప్రజలు, నాయకుల నుంచి వినతి పత్రాలను మంత్రి పయ్యావుల కేశవ్ స్వీకరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక దృష్టి సారించి పని చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తూ.. అనేక అభివృద్ధి పనులు చేయడం జరుగుతోందని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు, నాయకులు, ప్రజల సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి, ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణం చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# సిపిఐ-ఏఐఎఫ్ నుంచి అనంతుల రాము సస్పెండ్



**చిలుకూరు జూలై 21:(ప్రజావాణి ):**చిలుకూరు మండల కేంద్రంలోని దొడ్డ నరసయ్య భవన్లో జరిగిన సిపిఐ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం జరిగింది, ఈ సందర్భంగా సిపిఐ, ఏఐవైఎఫ్ నుండి అనంతల రామును సస్పెండ్ చేస్తున్నట్లు చిలుకూరు గ్రామశాఖల కార్యదర్శులు షేక్ సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, విలేకరులకు తెలిపారు, ఈనెల 19వ తేదీన చిలుకూరు గ్రామంలో జరిగిన ఏఐవైఎఫ్ మూడవ జిల్లా మహాసభలలో వచ్చి క్రమశిక్షణ రహితంగా ప్రవర్తించినట్లు అదేవిధంగా పార్టీ జిల్లా నాయకులతో దురుసుగా ప్రవర్తించి అసభ్యకరంగా మాటలు మాట్లాడటం వలన అతనిని పార్టీ నుంచి యువజన సంఘం నుండి సస్పెండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు, ఈ సమావేశంలో, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పిల్లుట్ల కనకయ్య, దొడ్డ రమేష్, కట్టెకోల నాగేశ్వరరావు, దొడ్డ నాగేశ్వరరావు, మండల వెంకటి, ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కడారు, ఏఐఎఫ్ గ్రామ శాఖ అధ్యక్షులు బాలేబోయిన మహేష్, వడ్డేపల్లి కోటేష్, మాదారపు లక్ష్మయ్య, మల్లెపంగు సూరిబాబు, కందుకూరి కృష్ణమూర్తి, కొండలు, షేక్ జాన్ పాషా, ముత్యాలు, బాలే బోయిన రవి, జిల్లా శీను, షేక్ మౌలానా, ప్రశాంతు, అంకులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్కల్ చెడ గ్రామ శివారులోని బావిలో మొసలి కలకలం





**చెన్నారావుపేట జూలై 21 ప్రజావాణి** చెన్నారావుపేట మండల కేంద్రంలోని అక్కల్ చెడ గ్రామ శివారులోని పడిదం అనిల్, పడిదం మహేందర్‌లకు చెందిన పొత్తుల వ్యవసాయ బావిలో బుధవారం ఒక మొసలి కనిపించడంతో రైతులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు.?బావిలో నీటి మట్టం ఎక్కువగా ఉండటంతో మొసలిని వెంటనే బయటకు తీయడం సాధ్యపడలేదు.?దీంతో మోటార్ల సహాయంతో బావిలోని నీటిని బయటకు తోడేందుకు అధికారులు, రైతులు ప్రయత్నాలు ప్రారంభించారు.?నీరు పూర్తిగా ఖాళీ అయిన తర్వాత బుధవారం నాటికి మొసలిని సురక్షితంగా పట్టుకుని తరలిస్తామని ఫారెస్ట్ అధికారులు హామీ ఇచ్చారు.గ్రామస్తులు బావి వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు వహించాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.

# పోలింగ్ స్టేషన్ నెం 153 & 154 & 157లో SIR--2026 సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన బీజేపీ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ గారు,



**మన ప్రజావాణి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 2 1.**భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం (SIR--2026)లో భాగంగా మెదక్ పట్టణంలోని పోలింగ్ స్టేషన్ నెం. 153.154,157 శాంతినగర్ (అజాంపురం), వాసవి కాలనీ, వీరహనుమాన్ కాలనీ వార్డులలో కొనసాగుతున్న ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని బీజేపీ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా BLO ఎం. మాధవి ఢమంజుల ఢ మనోరంజని నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలించారు. కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:బీజేపీ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ ఎం. లోకేష్ బజ్జురి బిక్షపతి ఇప్ప భరత్ తోగిట సైదులు శివ రాజు Md సాబీర్ పాషా బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# గుడిసెలలో నివసిస్తున్న వారి వివరాలు సేకరణ:ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు



**చిలుకూరు జూలై 21: (ప్రజావాణి):**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గుడిసె రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని తీసుకున్న కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామాలలో (హట్ సర్వే)ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ముక్కపాటినరసింహారావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 11 గ్రామాలలో 97 మంది గుడిసెలలో నివసిస్తున్నట్లుపై అధికారుల నుండి వచ్చిన జాబితా ప్రకారం ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నామని మండల అభివృద్ధి అధికారి ముక్కపాటి నరసింహారావు అన్నారు. ఇందులో ప్రాథమికంగా నిర్వహించిన సర్వేలో 53 మందిని అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు.మిగిలిన వారు వివిధ కారణాలవల్ల వారిని రిజెక్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ స్వర్ణ, గ్రామ పంచాయితీ కార్యదర్శి షరుపుద్దిన్, సిబ్బంది పాల్గొన్నారు.

## నీళ్లలో కొలువైన జగన్మాత- బల్కంపేట ఎల్లమ్మ తల్లి మహిమ ఇదే! బోనాల సందర్భంగా జరిగే కల్యాణోత్సవాల విశిష్టత తెలుసా?

సాధారణంగా ఆలయాల్లో అమ్మవారు కూర్చుని లేదా నిలుచుని ఉన్న భంగిమలో దర్శమిస్తుంటారు. కానీ ఈ ఆలయంలో మాత్రం అమ్మవారు జగత్తును చల్లగా కాపాడే తల్లిగా నీళ్లలో కొలువై ఉండి పూజలందుకోవడం విశేషం. ఈ తల్లి శిరసు నుంచి నిరంతరం ప్రవహించే జలాన్ని తీర్థంగా సేవిస్తే మొండి రోగాలు సైతం నయమవుతాయని విశ్వాసం. ఇంతకు ఈ ప్రత్యేకమైన ఆలయం ఎక్కడుంది? ఆలయ విశేషాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.

తెలంగాణలో బోనాలు సందడి

ఆషాఢ మాసం ఆరంభం కాగానే తెలంగాణలో బోనాలు సందడి మొదలవుతుంది. ఈ జాతరలో పాల్గొనడానికి విదేశాల నుంచి కూడా భక్తులు వస్తారంటే ఈ జాతర విశిష్టత ఏమిటో తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జులై 20, 21, 22 తేదీల్లో మూడు రోజుల పాటు హైదరాబాదులోని బల్కంపేట రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో కల్యాణోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. శివశక్తుల కల్యాణంగా ప్రసిద్ధి చెందిన ఈ కల్యాణోత్సవాలు దేశవిఖ్యాతి చెందినవి. ఈ సందర్భంగా జలంలో వెలసిన జగన్మాత ఎల్లమ్మ తల్లి ఆలయ విశేషాలు తెలుసుకుందాం.

అతి ప్రాచీన చారిత్రాత్మక ఆలయం

దాదాపు 700 వందల చరిత్ర కలిగిన బల్కంపేట రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు స్వయంభువుగా కొలువై భక్తుల పాలిట కొంగుబంగారంగా, కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పూజలందుకుంటున్నారు.

ఆలయ చరిత్ర – స్థల పురాణం

సుమారు ఏడు దశాబ్దాల క్రితం బల్కంపేట ప్రాంతమంతా పచ్చని పంట పొలాలే ఉండేవి. ఒక రైతు తన భూమిలో నీటి కోసం బావిని తవ్వుతుండగా ఆ తవ్వకాలలో అమ్మవారి విగ్రహం బయట పడింది. రైతు అమ్మవారి విగ్రహాన్ని వెలికి తీయడానికి ఎంత ప్రయత్నించినా వీలు పడలేదు. చివరకు రైతులు, ఊరి వారంతా కలిసి ప్రయత్నించినా కూడా అమ్మవారి విగ్రహాన్ని బావి నుంచి వెలుపలకు తీసుకు రాలేకపోయారు.

బావిలోనే పూజలు

ఇక చేసేదేమీ లేక ఊరివాళ్లంతా బావిలోనే అమ్మవారి విగ్రహాన్ని ఉంచి పూజలు చేయడం ప్రారంభించారు. కాలక్రమంలో ఆలయాన్ని నిర్మించి, ఎంత అభివృద్ధి చేసిన అమ్మవారి విగ్రహాన్ని మాత్రం బావిలోనే ఉంచి




పూజించసాగారు. ఇందుకు బదులుగా పైన మరో అమ్మవారిని ప్రతిష్ఠించి పూజించసాగారు. అనతి కాలంలోనే రేణుక ఎల్లమ్మ మహిమలు చుట్టుపక్కల ప్రాంతాలకు విస్తరించడంతో భక్తులు తండోపతండాలుగా రావడం మొదలు పెట్టారు. ఇక అక్కడ అమ్మవారి కోసం ఓ చిన్న ఆలయం వెలసింది.

బల్కంపేట పేరు ఇలా వచ్చింది

రాజా శివరాజ్ బహద్దూర్ అనే సంస్థానాధీశుడి హయాంలో 'బెహలూఖాన్ గూడా'గా పిలువబడిన ఈ ప్రాంతం, తరువాతి కాలంలో బల్కంపేటగా మారిపోయింది. ఎల్లమ్మ తల్లి 'బల్కంపేట ఎల్లమ్మ'గా సుప్రసిద్ధురాలైంది. 1919లో ప్రస్తుతం ఉన్న దేవాలయ నిర్మాణం జరిగింది.

బోనాలు సందడి

భాగ్యనగరంలో ప్రతి ఆషాఢంలో బోనాలు ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ సందర్భంగా ఆషాఢ మాసం ప్రారంభమైన మొదటి మంగళవారం రోజు రేణుక ఎల్లమ్మ అమ్మవారి కల్యాణం వైభవంగా జరుగుతుంది. ఈ కల్యాణోత్సవంలో పాల్గొనడానికి దేశవిదేశాల నుంచి దాదాపు లక్షమంది వరకు భక్తులు విచ్చేస్తారు.

కమనీయం ఎల్లమ్మ తల్లి కల్యాణం

ఆషాఢ మాసంలో తొలి మంగళవారం రోజు బల్కంపేట ఆలయంలో ఎల్లమ్మ తల్లి కల్యాణం సందర్భంగా శక్తి మాత కళ్యాణం మహాదేవ శివయ్యతో జరిపిస్తారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం వారు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ఈ కల్యాణం చూసి తీర్థప్రసాదాలు స్వీకరించిన భక్తుల మనోభీష్టాలు నెరవేరుతాయని నమ్మకం. అమ్మవారి కల్యాణం చూసి అక్షింతలు శిరస్సున వేసుకుంటే అవివాహితులకు శీఘ్రంగా వివాహం జరుగుతుందని విశ్వాసం, అంతే కాదు అమ్మవారి కల్యాణం కళ్లారా చూసిన వారికి అనేక శుభాలు చేకూరుతాయని విశ్వాసం.

కల్యాణం విశేషాలు ఇవిగో

బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవాల్లో భాగంగా జూలై 20, సోమవారం ఎదురుకోలు ఉత్సవం జరుగుతుంది. జూలై 21, మంగళవారం రోజు కల్యాణం జరుగుతుంది. జూలై 22, బుధవారం రోజు రథోత్సవం, బోనాలు వైభవంగా సాగుతాయి.

ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు

రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవంలో భాగంగా ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ అధికారులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.

మహా తీర్థంతో రోగాలు మటుమాయం

బల్కంపేట ఆలయంలో అమ్మవారి స్వయంభూ మూర్తి శిరసు భాగం వెనుక నుంచి నిత్యం జలధార ప్రవహిస్తూ ఉంటుంది. ఆ పవిత్ర జలాన్నే భక్తజనం మహా తీర్థంగా స్వీకరిస్తారు. ఆ నీటితో ఇళ్లను శుద్ధి చేసుకుంటే భూతప్రేత పిశాచాది దుష్టశక్తులు పారిపోతాయని భక్తుల విశ్వాసం. నిత్యం స్నానం చేసే నీళ్లల్లో ఈ మహా తీర్థాన్ని కలుపుకొని స్నానం చేస్తే భయంకరమైన చర్మ వ్యాధులు కూడా తొలగిపోతాయని భక్తుల విశ్వాసం.

నెలరోజులు బోనాలు ఉత్సవాలు

## అమ్మవారికి బోనం ఎందుకు సమర్పిస్తారు? దీని విశిష్టత ఏమిటో మీకు తెలుసా?

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ బోనాలు పండుగ. ఆషాఢ మాసం ఆరంభం కాగానే తెలంగాణ లోని నగరాల నుంచి, మారుమూల గ్రామాల వరకు జాతర కళతో నిండిపోతాయి. పల్లెల్లో, పట్టణాల్లో వయో లింగ భేదం లేకుండా ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకునే బోనాలు జాతర గురించిన ప్రత్యేక విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

బోనాలు అంటేబోనాలు తెలంగాణ రాష్ట్రం అత్యంత వైభవంగా జరుపుకునే సాంస్కృతిక జాతర. ఆషాఢ మాసంలో మహంకాళి, పోచమ్మ, ఎల్లమ్మ, రేణుక ఎల్లమ్మ, గండి మైసమ్మ మొదలైన గ్రామ దేవతలకు భక్తిశ్రద్ధలతో బోనం అంటే నైవేద్యం సమర్పించి, అంటువ్యాధులు రాకుండా కాపాడమని అమ్మవారిని ప్రార్థిస్తారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన బోనాలు జాతర తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. 'భోజనం' అనే పదానికి మరో రూపమే బోనం. ఒకప్పుడు తెలంగాణ ప్రాంతంలో ప్రబలిన ప్లేగు మహమ్మారిని అమ్మవారు పారద్రోలిందంట! అందుకు కృతజ్ఞతగా అమ్మవారికి బోనాలు సమర్పించే ఆచార అనాదిగా కొనసాగుతోంది.

బోనాలు విశిష్టత

సాధారణంగా తెలుగువారి సంప్రదాయం ప్రకారం కొత్తగా పెళ్లైన అమ్మాయి ఆషాఢ మాసంలో పుట్టింటికి రావడం అనాదిగా వస్తున్న ఆచారం. అయితే నిత్య పెళ్లికూతురైన అమ్మవారు ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో పుట్టింటికి వస్తుందని భక్తుల విశ్వాసం. అందుకే ఈ మాసం మొత్తం పుట్టింటికి వచ్చే శక్తి స్వరూపిణికి ప్రేమతో, భక్తి శ్రద్ధలతో బోనంతో పాటు సారెను కూడా సమర్పించడం వలన ఆ తల్లి తన చల్లని చూపులతో అనుగ్రహిస్తుందని విశ్వాసం. అంతేకాదు అమ్మవారికి బోనాలు సమర్పించడం వలన ఈ కాలంలో ప్రబలే అంటువ్యాధుల నుంచి ఆ జగదాంబిక రక్షించి ఆయురారోగ్యాలు ప్రసాదిస్తుందని విశ్వాసం.

బోనాలు వేడుకలు షురూ ఇలా

తెలంగాణ ప్రజలు అత్యంత భక్తి విశ్వాసాలతో జరుపుకునే బోనాలు వేడుకలు తొలుత




గోల్కొండ కోటలోని జగదాంబిక ఆలయంలో మొదలవుతాయి. అటు తర్వాత వరుసగా సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో, లాల్ దర్వాజా సింహవాహిని ఆలయాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనేక అమ్మవారి ఆలయాల్లో ఘనంగా జరుగుతాయి. చివరగా గోల్కొండ కోటలోనే ఈ ఉత్సవాలు ముగుస్తాయి.

ఈ ఏడాది బోనాలు షెడ్యూల్ ఇదే!

జులై 16, గురువారం: రోజున చారిత్రాత్మక గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆలయంలో బోనాలు ప్రారంభం కానున్నాయి.

జూలై 19, ఆదివారం: గోల్కొండ కోటలో జగదాంబిక అమ్మవారి ఆలయంలో తొలి బోనంతో ఉత్సవాలు ప్రారంభం మరియు లష్కర్ బోనాలు ఘటోత్సవం జరుగుతాయి.

ఆగస్టు 2, ఆదివారం: సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ప్రధాన లష్కర్ బోనాలు.

ఆగస్టు 3, సోమవారం: లష్కర్ బోనాల్లో అత్యంత కీలకమైన 'రంగం' మరియు అంబారీపై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలు జరగనున్నాయి.ఆగస్టు 9, ఆదివారం: పాతబస్తీ లాల్ దర్వాజ మరియు ఇతర ఉమ్మడి దేవాలయాలలో బోనాలు ఉత్సవాలు జరుగుతాయి.ఆగస్టు 10, సోమవారం: ఘటాల ఊరేగింపుతో బోనాల జాతర ముగింపు.

ఉత్సాహంగా జాతర

బోనాల ఉత్సవాలు జరిగిన్నని రోజులు ప్రతి ఆది, సోమ, గురువారాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరుగుతాయి. డప్పుల మోతలు, గజ్జెల సవ్వళ్లు, పోతురాజుల విన్యాసాలతో అంగరంగ వైభవంగా జరిగే బోనాల ఉత్సవాలు చూడటానికి రెండు కళ్లు సరిపోవు. ఇటీవలి కాలంలో విదేశాల్లో కూడా బోనాలు ఉత్సవాలు నిర్వహిస్తున్నారంటే ఈ ఉత్సవాలకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించవచ్చు. మనం కూడా ఈ ఆషాఢ మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పిద్దాం. బోనాలు జాతరలో పాల్గొని అమ్మవారి అనుగ్రహంతో ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందుదాం.

జై జగదాంబిక తల్లి! జై ఎల్లమ్మ తల్లి! జై పోచమ్మ తల్లి!

ఓం శ్రీ మాత్రే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

## శ్రీకృష్ణుడికి ఒక్క నమస్కారం ఎంత విలువైందో తెలుసా? – రోజూ చేశారంటే ఎంతో ఫలం అంటున్న పండితులు!

దేవుడికి, గురువులకు, పెద్దలకు నమస్కారం చేస్తుంటాం. మనలో ఉన్న అహంకారాన్ని తగ్గింపజేసి, పరమాత్మ భావాన్ని అంతటా దర్శించడమే నమస్కారంలో ఉన్న అంతరార్థం అని ఆధ్యాత్మిక ప్రవచనకర్త మాచిరాజు కిరణ్ కుమార్ తెలిపారు. మన సంప్రదాయంలో నమస్కారానికి ఉన్న ప్రాధాన్యత ఏంటి? అవి ఎన్ని రకాలు? రోజూ శ్రీకృష్ణుడికి నమస్కారం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.సంప్రదాయ గ్రంథాల ప్రకారం నమస్కారమునకు ఉన్న ప్రాధాన్యతను పరిశీలిస్తే, నమస్కారము అంటే 'నేను నీకంటే తక్కువ వాడిని, నేను నీకు దాసుడిని' అని అర్థం. మనలో ఉన్నటువంటి అహంకారాన్ని తగ్గింపచేసుకుని పరమాత్మ భావాన్ని అంతటా దర్శించడమే నమస్కారంలో ఉన్న అంతరార్థం. అందుకే ధర్మశాస్త్ర గ్రంథాలు ఏం చెబుతాయంటే, అనేక వేల అశ్వమేథ యాగాలు చేసిన తర్వాత అవభృథ స్నానం అని ఒక ప్రత్యేక స్నానమాచరిస్తారు. ఆ అవభృథ స్నానం అనేది కొన్ని కోట్ల జన్మల పాపాలన్నీ పటాపంచలు చేస్తుందట.

రోజూ శ్రీకృష్ణుడిని పూజిస్తే

అవభృథ స్నానం అనే ప్రత్యేక స్నానం ఎంతటి అద్భుత ఫలితాలను కలిగింపజేస్తుందో శ్రీకృష్ణ పరమాత్మకు ఒక్క నమస్కారం చేస్తే అది అంతటి అద్భుత ఫలితాలను కలిగింపజేస్తుందని ప్రామాణిక గ్రంథాలన్నీ తెలియజేస్తున్నాయి. అందుకే, రోజూ తప్పకుండా శ్రీకృష్ణ పరమాత్మకు ఒక్క నమస్కారం చేసుకుని మన కార్యక్రమాలను ప్రారంభించినట్లయితే అద్భుతమైన శుభ ఫలితాలను సిద్ధింపచేసుకోవచ్చంటున్నారు ఆధ్యాత్మికవేత్త మాచిరాజు. గురువులు, పెద్దలు, ఎవరు కనిపించినా సరే నమస్కరించడం ద్వారా విప్రయోజనాలు చేకూరతాయంటున్నారు.

నమస్కారం ఎన్ని రకాలంటే?

నమస్కారం అనేది 'కాయికం, వాచికం, మానసికం' అని మూడు రకాలుగా ఉంటుంది. కాయికం అంటే శరీరంతో చేసే నమస్కారం అని అర్థం. వాచకం అంటే మాటతో చేసే నమస్కారం. ఇక మానసికం అంటే మనసులో ఎదుటివారికి నమస్కారం చెప్పుకోవడం. వీటిల్లో ఏ నమస్కారమైన ఉత్తమ ప్రయోజనాలను కలిగింపజేస్తుందంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు.మన సంప్రదాయ గ్రంథాల్లో 'కాయికం' అనే నమస్కారాన్ని మళ్లీ నాలుగు రకాలుగా చెప్పారు. అవేంటంటే, ఏకాంగ నమస్కారం, త్రయాంగ నమస్కారం, పంచాంగ నమస్కారం, సాష్టాంగ నమస్కారం.



ఏకాంగ నమస్కారం అంటే ఏమిటంటే, ఎవరైనా పెద్దలు కానీ, గురువులు కానీ కనిపించినప్పుడు కేవలం శిరస్సు వంచి నమస్కారం చేయడం. ఇది కూడా ఉత్తమ ఫలితాలను కలిగింపజేస్తుందంటున్నారు.

త్రయాంగ నమస్కారం అంటే ఏమిటనగా, పెద్దలు, గురువులు కనిపించినప్పుడు శిరస్సు వంచి రెండు చేతులు శిరస్సు మీద ఉంచి చేసే నమస్కారం. అయితే, ఏకాంగ నమస్కారం, త్రయాంగ నమస్కారం కంటే పంచాంగ నమస్కారం, సాష్టాంగ నమస్కారం అద్భుతమైన శుభఫలితాలను కలిగింపజేస్తాయని చెబుతున్నారు.పంచాంగ నమస్కారం విషయానికొస్తే, శిరస్సు, రెండు చేతులు, రెండు భుజాలు మోకాళ్ల మీద ఉంచి మోకాళ్ల మీద చేసే నమస్కారంను 'పంచాంగ నమస్కారం' అనే పేరుతో పిలుస్తారు."పూజ" చేసేటప్పుడు నేల మీద కూర్చోకూడదంటారు ఎందుకు? – మరి ఎలా చేస్తే మంచి ఫలితాలు?సాష్టాంగ నమస్కారం అంటే ఏమిటంటే, రెండు చేతులు, రెండు భుజాలు, శిరస్సు, గడ్డం, రెండు చెవులు వీటన్నింటిని కూడా నేల మీద ఉంచి మోకరిల్లి చేసే నమస్కారాన్ని "సాష్టాంగ నమస్కారం" అంటారు. అన్ని నమస్కారాల కంటే ఇది చాలా శక్తివంతమైనది, గొప్పదిగా చెబుతారు.

శరీరంలో ఉన్నటువంటి ఎనిమిది అవయవాలతో చేసే నమస్కారం అని అర్థం. పెద్ద పెద్ద గురువులకు, దైవానికి సాష్టాంగ నమస్కారం చేస్తే ఫలితం అనేది చాలా అద్భుతంగా ఉంటుంది. అయితే, పురుషులు మాత్రమే సాష్టాంగ నమస్కారం చేయాలి. స్త్రీలు ఈ నమస్కారం చేయరాదు. మహిళలు పంచాంగ నమస్కారం మాత్రమే చేయాలి. ఎటువంటి నమస్కారం చేయటానికి వీలుకానీ పక్షంలో అంజలి బంధం చూపించాలని చెబుతున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. దేవాలయానికి వెళ్లినప్పుడు అక్కడ భగవంతుడే గొప్పవాడు. అందుకే, దేవాలయంలో పెద్ద పెద్ద గురువులు, పీఠాధిపతులు దేవాలయంలో కనిపించినప్పటికీ అక్కడ వారికి సాష్టాంగ నమస్కారం చేయకూడదు.దేవాలయం దాటి బయటకు వచ్చాకే వారికి సాష్టాంగ నమస్కారం చేయాలి. అటువంటప్పుడు దైవస్వరూపమైనవారు, పీఠాధిపతులు, గురువులు, యతులు దేవాలయంలో కనిపించినప్పుడు వాళ్లకి అంజలి బంధం చూపించాలి. అంజలి బంధం అంటే ఏమిటంటే, అరచేతులను పూర్తిగా మూసి ఉంచకుండా కొద్దిగా ఓపెన్ చేసి ఉంటే దాన్ని అంజలి బంధం అంటారు. అలా అంజలి బంధంతో గురువులకు నమస్కార భావన చూపించినట్లయితే నీ పట్ల నేను దాసుడిగా ఉన్నాననే అర్థం వస్తుంది. అలాగే, ఎప్పుడైనా సరే గురువుల పాద పద్మాలకు నమస్కరించేటప్పుడు లేదా పెద్ద పెద్ద వారి పాద పద్మాలకు నమస్కరించేటప్పుడు మన కుడి చేయి వారి కుడి పాదం మీద, ఎడమ చేయి ఎడమ పాదం మీద ఉండాలి. అలా ఉంచేటప్పుడు కూడా కుడి చేయి పైన ఉండాలి. ఎడమ చేయి కింద ఉండాలి. ఆవిధంగా చేతులను ఉంచి నమస్కారం చేసినట్లయితే దాని వల్ల గురువుల సంపూర్ణమైన అనుగ్రహం కలుగుతుంది. గురు బలాన్ని పెంపొందింపచేసుకోవచ్చుంటున్నారు . ఇలా మీరూ నమస్కారంలో ఉన్న ప్రత్యేక విధివిధానాలు పాటిస్తూ నమస్కార భావనతో మెలగండి. అంతటా ఉన్నటువంటి భగవంతుడి

## ఒత్తిడి వల్ల శరీరం విశ్రాంతి కోల్పోతుందా? – నాడీ వ్యవస్థను ప్రశాంతపరిచే మార్గాలు ఇవేనట!



ఒత్తిడి తీవ్రమైతే నాడీ వ్యవస్థ అతిగా స్పందిస్తుంది. దీంతో మనసు ఉద్రిక్తంగా మారుతుంది. శరీరం విశ్రాంతిని కోల్పోతుంది. ఈ క్రమంలో నాడుల స్పందనను నెమ్మదింపజేయడానికి ఎన్నో పరిష్కారాలు ఉన్నాయంటున్నారు నిపుణులు.

ఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, ఆందోళన తరచూ శరీరంలో మొదలవుతుంది కానీ, మనసులో కాదు. ఇది నాడీ వ్యవస్థను శాంతపరచడం ద్వారా జరుగుతుంది. కాబట్టి, మన ఆలోచనల్ని దానిపై మళ్లించడం, శ్వాసను గమనించాలి. అలాగే, నేలపై మన పాదాలను అనుభూతి చెందడం, చుట్టూ ఉన్న పరిసరాలపై శ్రద్ధ పెట్టాలి. ఇది మిమ్మల్ని ఆలోచనల నుంచి బయటకు తీసుకువచ్చి, వర్తమానంలోకి తీసుకురావడానికి సహాయపడుతాయని నిపుణులు చెబుతున్నారు. తద్వారా, ఒత్తిడి తగ్గుతుందంటున్నారు.మానసిక స్థితిని అర్థం చేసుకోవడం : నాడీ వ్యవస్థ ఎప్పుడు ఉత్తేజితమవుతుందో మొట్టమొదట గుర్తించాలి. 'ఇప్పుడు నా శరీరంలో ఏం జరుగుతోంది? నేను కోపంగా, అశాంతితో లేదా ఆందోళనగా ఉన్నానా? అని మనల్ని మనం ఆత్మావలోకనం చేసుకోవాలి. ఇలా చేస్తే ప్రతిచర్య, ప్రతిస్పందన మధ్య ఓ విరామాన్ని సృష్టించి ఒత్తిడిని దూరం చేస్తుందంటున్నారు నిపుణులు

"ప్రెగ్నెన్సీ"లో నిద్ర పట్టడం లేదా? – ఇలా చేస్తే మంచిదట!వేగాన్ని తగ్గించుకోవడం : ఒత్తిడి, ఆందోళన అత్యవసరాన్ని సృష్టిస్తాయి. ప్రతి పని ముఖ్యమైనదిగా అనిపిస్తుందట. మన నాడీ వ్యవస్థ వేగానికి ప్రతిస్పందిస్తుంది. కాబట్టి, కదలికలు, మాటలు, శ్వాసను నెమ్మదిగా చేయడం ద్వారా మనం సురక్షితంగా ఉన్నామని శరీరానికి సంకేతం పంపొచ్చని నిపుణులు సూచిస్తున్నారు.మనం తరచూ ఒత్తిడి, ఆందోళనకు గురైనట్లు లేదా విశ్రాంతి లేనట్లుగా కనిపిస్తే, ఈ స్థితిలో ఎక్కువ సేపు గడిపామని దానర్థం. ఇలాంటప్పుడు ఒత్తిడి, ఆందోళన ఎక్కడ మొదలైందో ఆలోచించాలి. నాడీవ్యవస్థ స్తంభించడానికి కారణాలను తెలుసుకోవాలి. నాడీవ్యవస్థను నియంత్రించుకోవాలి. అంటే, మన శరీరం ప్రశాంతంగా ఉండటానికి తగినంత సురక్షితంగా భావించేలా సహాయపడాలి. – ఒవెన్ ఓ కెన్, బ్రిటన్?కు చెందిన సుప్రసిద్ధ మనోవైద్య నిపుణుడు

అంతర్గత సంఘర్షణకు చెక్ : ఒత్తిడి భావనను ప్రతిఘఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, టించడానికి బదులుగా దాన్ని అనుమతించాలట. మన భావాలతో పోరాడినప్పుడు మరో పొర ఉద్రిక్తతను జోడించినట్లు లెక్క. ఆందోళనకు అడ్డుపడకుండా ఉండే అది అంతర్గత సంఘర్షణను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. నాడీ వ్యవస్థ కుదుటపడటానికి సహాయపడుతుందని అంటున్నారు.

బ్రేక్ తీసుకోవడం : ఒత్తిడి వలయంను ముందుగానే నిలువరించాలట. మనం తీసుకునే చిన్న బ్రేక్ కూడా ఈ వలయం తీవ్రం కాకుండా ఆపగలదు. ఈ క్రమంలో ఒత్తిడి సంకేతాలను ఎంత ముందుగా గమనిస్తే, స్పందన అంత సువుతుందని నిపుణులు సూచిస్తున్నారు.రోజువారీ అలవాట్లలో మార్పులు : రోజులో సురక్షితమైన క్షణాలను సృష్టించుకోండి. మన నాడీవ్యవస్థ నిరంతరం సంకేతాల కోసం వెతుకుతూ ఉంటుంది. ఏ విధమైన ఆటంకాలు లేకుండా కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా కూర్చోవడం, కొద్దిసేపు నడవడం, నిరంతర సమాచార ప్రసారానికి దూరంగా ఉండటం క్రమం తప్పకుండా చేసినప్పుడు, చిన్న విరామాలు కూడా ఆందోళన నుంచి ఉపశమనానికి తోడ్పడతాయని నిపుణులు సలహా ఇస్తున్నారు.

ఒత్తిడిలో ఓ సాధారణ ధోరణ ఏమిటంటే, మనం అనుకున్న రీతిలో దాన్ని పరిష్కరించాలనుకోవడం. కానీ ఇది తరచుగా మరింత ఒత్తిడిని సృష్టించగలదని నిపుణులు చెబుతున్నారు. ఆందోళన అనేది మానవ సహజమని, దాన్ని పూర్తిగా తొలగించాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు.

శరీరం సహజ ప్రతిస్పందన : ముప్పును పసిఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, గట్టినపుడు శరీరం సహజంగానే పోరాటమైనా చేస్తుంది లేదా పలాయన మార్గాన్ని ఎంచుకుంటుంది. ఆ సమయంలో వేగవంతమైన శ్వాస, కండరాలు బిగువుగా మారడం, గుండె వేగంగా కొట్టుకోవడం, అప్రమత్తం కావడం లాంటివి ఉండొచ్చంటున్నారు నిపుణులు. ఇవన్నీ మనల్ని మనం రక్షించుకోవడానికి ఉద్దేశించినవట. కానీ, మన నాడీ వ్యవస్థ వాస్తవ ప్రమాదానికి, ఆందోళనకరమైన ఆలోచనలకు మధ్య తేడాను ఎల్లప్పుడూ గుర్తించదు. కాబట్టి, రోజువారీ ఒత్తిడి కూడా పోరాటం లేదా పలాయనం ప్రతిస్పందనను ప్రేరేపించొచ్చట. మనం పోరాటం లేదా పలాయన స్థితిలో చిక్కుకుపోయినట్లు భావిస్తే, దాని నుంచి బలవంతంగా బయటకు రావడం లక్ష్యం కాకూడదని నిపుణులు చెబుతున్నారు. దానికి బదులుగా, శరీరానికి సున్నితంగా భద్రతా సంకేతాలు ఇవ్వడంపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# హాకీ వరల్డ్‌కప్‌నకు భారత జట్టు ప్రకటన




2026 హాకీ ప్రపంచకప్ టోర్నమెంట్‌కు హాకీ ఇండియా భారత జట్టును మంగళవారం ప్రకటించింది. 20 మంది సభ్యులతో కూడిన జట్టుకు హర్మన్‌ప్రీత్ సింగ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్ వచ్చే నెల 15న ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లకు నెదర్లాండ్స్, బెల్జియం సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఈ టోర్నీలో భారత్ పూల్ డీలో ఉంది. ఈ గ్రూప్‌లో భారత్‌తోపాటు ఇంగ్లాండ్, పాకిస్థాన్, వేల్స్ జట్లు ఉన్నాయి. పురుషుల టోర్నీలో 16 జట్లు పోటీలో ఉన్నాయి. నాలుగేసి జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. ప్రపంచ కప్ జట్టు ఎంపికపై టీమ్ హెడ్ కోచ్ ఫుల్టన్ మాట్లాడారు. 'ఇది చాలా సమతుల్యమైన జట్టు. ఇందులో అనుభవం ఉన్న ఆటగాళ్లు ఉన్నారు. అలాగే అద్భుతమైన ఫామ్‌లో ఉన్న యువ ఆటగాళ్లూ ఉన్నారు. ఈ ఇద్దరితో టీమ్ బ్యాలెన్స్‌గా ఉంది. భారత్ ప్రపంచ కప్ గెలిచి 50 ఏళ్లు పూర్తయింది. అందుకే ఇది మాకు ఒక ప్రత్యేకమైన ఎడిషన్ కానుంది. ఆ చరిత్ర ఈ వరల్డ్‌కప్‌నకు మాకు ప్రేరణ ఇస్తుంది. ఒత్తిడిలో చురుకైన నిర్ణయాలు తీసుకోవడం, మంచి ఔట్‌పుట్ ఇవ్వడంపైనే మేం దృష్టి పెట్టాము. మా ప్లేయర్లకు ఆట పట్ల నిబద్ధత ఉంది. వారు తమమత అత్యుత్తమ ప్రదర్శననిస్తూ, జట్టులో ఒకరినొకరు ప్రోత్సహించుకుంటున్నారు. పోటీ ఎంత కఠినంగా ఉంటుందో మాకు తెలుసు. కానీ మా ఆటపై మాకు నమ్మకం ఉంది. మా స్ట్రాటజీ సింపుల్. ఆటపైనే పూర్తి దృష్టి పెట్టడం, పూర్తి స్థాయిలో నిమగ్నమవుతూ టైటిల్ సాధించడమే మా టార్గెట్' అని కోచ్ అన్నారు.

పురుషుల హాకీ వరల్డ్‌కప్ 1971లో ప్రారంభం కాగా ఆ ఎడిషన్ (తొలి)లో భారత్ మూడో స్థానంతో సరిపెట్టుకుంది. రెండో ఎడిషన్‌లో రన్నరప్‌గా నిలిచింది. అయితే మూడో ఎడిషన్ (1975లో) ఫైనల్‌లో పాకిస్థాన్‌ను ఓడించిన టీమ్‌ఇండియా టైటిల్ ముద్దాడింది. అర్జిత్ పాల్ సింగ్ కెప్టెన్సీలో టీమ్‌ఇండియా 2-1 తేడాతో పాక్‌ను ఓడించింది. ఇక ఆ తర్వాత భారత్ మళ్లీ ఈ టోర్నీలో టైటిల్ అందుకోలేదు. గత ఎడిషన్ (2023) భారత్ తొమ్మిదో స్థానానికి పరిమితమైంది. ఈసారి బలమైన జట్టుతో భారత్ బరిలోకి దిగుతోంది. 50ఏళ్ల నాటి మ్యాజిక్‌ను రిపీట్ చేసి రెండోసారి ఈ టైటిల్‌ను సాధించడమే లక్ష్యంగా హర్మన్‌ప్రీత్ సేన వరల్డ్‌కప్‌లో ఆడనుంది.జట్టు ప్రకటన సందర్భంగా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఈసారి పక్కా 'కప్పును ఇంటికి తీసుకొస్తాం' అని ధీమాగా చెప్పాడు. 'వరల్డ్‌కప్‌ను మరోసారి పక్కా మన ఇంటికి (భారత్‌కు) తీసుకొస్తాం. దేశాన్ని గర్వపడేలా చేసేందుకు మాకు ఇదొక మంచి అవకశం' అని హర్మన్‌ప్రీత్ అన్నాడు.

# జింబాబ్వే గడ్డపై అడుగుపెట్టిన భారత్..



ఇంగ్లాండ్ పర్యటన ముగిసింది. ఆదివారం (జులై 19, 2025) లార్డ్స్ వేదికగా జరిగిన చివరి వన్డేలో భారత్ ఓడిపోయి.. సిరీస్ కోల్పోయింది. అయితే ఇది జరిగిన రెండు రోజుల వ్యవధిలోనే టీమిండియా మరో పర్యటనకు సిద్ధమైంది. జులై 23 నుంచి జింబాబ్వేతో 3 టీ20ల సిరీస్ జరగనుంది. ఇందుకోసం ఇప్పటికే జట్టును సెలక్టర్లు ఎంపిక చేశారు. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో టీమిండియా బరిలోకి దిగింది. ఇక ఈ సిరీస్ కోసం ఒక్క చోట చేరిన భారత ఆటగాళ్లు.. మంగళవారం (జులై 21) జింబాబ్వేలో అడుగుపెట్టారు. ఈ మేరకు భారత ఆటగాళ్లు జింబాబ్వే ప్రయాణానికి సంబంధించిన వీడియోను బీసీసీఐ.. సోషల్ మీడియాలో షేర్ చేసింది. ముంబై టు హరారే అని క్యాప్షన్ ఇచ్చింది. ఇందులో తిలక్ వర్మ, ప్రభ్ సిమ్రాన్ సింగ్, మయాంక్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, రింకూ సింగ్ తదితరులు కనిపించారు. టీమిండియా సీనియర్ జట్టుకు షెడ్యూల్ బిజీగా ఉండటంతో.. వీవీఎస్ లక్ష్మణ్ .. ఈ సిరీస్‌కు తాత్కాలిక హెడ్ కోచ్‌గా ఎంపికయ్యాడు. జట్టుతో పాటు అతడు కూడా జింబాబ్వేకు వెళ్లాడు. భారత క్రికెట్ జట్టు ఇటీవల ముగిసిన ఇంగ్లాండ్ పర్యటనలో ఆశించిన స్థాయి ఫలితాలను సాధించలేకపోయింది.

టీ20, వన్డే సిరీస్‌లలో ఓటమి పాలైన నేపథ్యంలో.. జింబాబ్వే పర్యటన కీలకంగా మారింది. యూకే పర్యటనలో ఎదురైన చేదు అనుభవాలను, చేజారిన సిరీస్‌ల పరాజయాలను పక్కన పెట్టి, జింబాబ్వేపై ఘన విజయం సాధించి మళ్లీ గెలుపు బాట పట్టాలని టీమిండియా పట్టుదలతో ఉంది. సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చిన నేపథ్యంలో, ఐపీఎల్‌తో పాటు దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టిన యువ ఆటగాళ్లు.. ఈ సిరీస్‌లో తుది జట్టులోకి రానున్నారు. గౌతమ్ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి భారత జట్టు ప్రదర్శన మిశ్రమంగా ఉంది. టీ20 వరల్డ్ కప్ గెలిచినప్పటికీ.. దశాబ్దాల తర్వాత శ్రీలంక చేతిలో ఓడటం, సొంత గడ్డ మీద న్యూజిలాండ్ చేతిలో వైట్ వాష్‌కు గురి కావడం, ఐర్లాండ్, ఇంగ్లాండ్ గడ్డ మీద సిరీస్‌లు ఓడటం లాంటివి చోటు చేసుకున్నాయి. దీంతో గంభీర్ తీరు పట్ల విమర్శలు వస్తున్నాయి. ఐస్‌లాండ్ క్రికెట్ గంభీర్ పరువు తీసేలా ట్వీట్ వేసింది. ఇప్పుడు భారత జట్టు లక్ష్మణ్ మార్గదర్శకత్వంలో జింబాబ్వే టూర్‌కు వెళ్లింది. దీని వల్ల ఇప్పటికిప్పుడు గంభీర్‌కు వచ్చిన ఇబ్బందేం లేదు. సరిపడా విశ్రాంతి తీసుకొని, ఒత్తిడి తగ్గించుకోవడానికి ఇది గంభీర్‌కు ఉపకరిస్తుంది. కానీ భవిష్యత్తు టోర్నీల్లో భారత్ మెరుగైన ప్రదర్శన చేస్తేనే గంభీర్‌పై బీసీసీఐ నమ్మకాన్ని కొనసాగిస్తుంది. లేకపోతే 2027 వరల్డ్ కప్ తర్వాత అతడిపై వేటు పడే అవకాశం ఉంది.భారత్, జింబాబ్వే సిరీస్ షెడ్యూల్..తొలి టీ20: జులై 23 - హరారే స్పోర్ట్స్ క్లబ్‌రెండో టీ20: జులై 25 - హరారే స్పోర్ట్స్ క్లబ్‌మూడో టీ20: జులై 26 - హరారే స్పోర్ట్స్ క్లబ్‌జింబాబ్వే పర్యటనకు భారత టీ20 జట్టు..శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివమ్ దూబె, సూర్యాన్ష్ షెడ్గే, రింకూ సింగ్, హర్ష్ దూబె, వరుణ్ చక్రవర్తి, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్, అశోక్ శర్మ, మయాంక్ యాదవ్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్)




# హిట్‌మ్యాన్‌ను పొగడ్తలతో ముంచెత్తిన రవిశాస్త్రి

లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డే మ్యాచ్ కంటే ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాడు. 2027 వన్డే ప్రపంచకప్ వైపు చూస్తున్న భారత సెలెక్టర్లు, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్.. రోహిత్ శర్మను ఇకపై జట్టులోకి తీసుకోకపోవచ్చని, లార్డ్స్ మ్యాచ్ అతనికి ఆఖరిది కానుందంటూ వార్తలు వచ్చాయి. అయితే 39 ఏళ్ల రోహిత్ శర్మ ఈ మ్యాచ్‌లో విశ్వరూపం చూపించాడు. వింటేజ్ ఆటతో ఇంగ్లాండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. దీంతో తనపై విమర్శలు గుప్పించిన వారి నోళ్లను హిట్ మ్యాన్ మూయించాడు.మైదానం నలుమూలలా బాదుతూ రోహిత్ శర్మ ఆడిన షాట్లు లార్డ్స్ మైదానాన్ని హోరెత్తించాయి. తొలి రెండు వన్డేల్లో 11, 26 పరుగులు మాత్రమే చేసి విఫలమైన రోహిత్, ఆఖరి వన్డేలో అద్భుతంగా పుంజుకున్నాడు. 110 బంతుల్లో 138 పరుగులు స్కోరు చేశాడు. ఇందులో 5 సిక్స్‌లు, 17 ఫోర్లు ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్‌పై భారత మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి స్పందించాడు. రోహిత్ శర్మ తనకు తానుగా కొత్తగా నిరూపించుకోవాల్సింది ఏమీ లేదని, తన అద్భుతమైన సెంచరీతో విమర్శకుల నోళ్లను శాశ్వతంగా మూయించేశాడని రవిశాస్త్రి పేర్కొన్నాడు. ఒక ఆటగాడు జట్టుకు అంత సేవ చేసిన తర్వాత ఇలాంటి రూమర్లు రావడం విసుగు కలిగిస్తుందని రవిశాస్త్రి వ్యాఖ్యానించాడు. రోహిత్ శర్మలో ఇంకా ఆడేందుకు కసి ఉన్నన్ని రోజులు అతడికి అవకాశం ఇవ్వాలని.. సెలెక్టర్లను కోరాడు. తనకు ఇక ఆడే సామర్థ్యం లేదని రోహిత్ భావించిన రోజే అతడే స్వయంగా తప్పుకుంటాడని రవిశాస్త్రి స్పష్టం చేశాడు. మరోవైపు తన రీఎంట్రీ ఇన్నింగ్స్ పై రోహిత్ శర్మ బీసీసీఐ అప్‌లోడ్ చేసిన వీడియోలో స్పందించాడు. బయట వచ్చే విమర్శలు, కామెంట్లు తనకు అనవసరమని, మైదానంలోకి వెళ్లి పరుగులు సాధించడమే తన బాధ్యత అని రోహిత్ చెప్పాడు. విమర్శలు లేకపోతే కిక్కు ఉండదని, బయట వారు చేసే పని వారు చేస్తుంటే, మైదానంలో తాను చేయాల్సిన పని తాను చేస్తానని ధీమా వ్యక్తం చేశాడు.

# స్పెయిన్‌కు సుమారు రూ.430 కోట్ల ప్రైజ్ మనీ



2026 ఫిఫా ప్రపంచకప్‌కు ఘన ముగింపు లభించింది. అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రం ఈస్ట్ రూథర్‌ఫోర్డ్‌లో ఉన్న మెట్లైఫ్ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో స్పెయిన్ 1-0 తేడాతో అర్జెంటీనాను ఓడించి ప్రపంచ విజేతగా అవతరించింది. నాలుగేళ్ల క్రితం ఖతార్‌లో సాధించిన టైటిల్‌ను నిలబెట్టుకోవాలన్న అర్జెంటీనా ఆశలు ఫైనల్లోనే ఆగిపోయాయి. మరోవైపు యువ ఆటగాళ్లతో బలంగా కనిపించిన స్పెయిన్ చరిత్రలో రెండోసారి ప్రపంచకప్‌ను ముద్దాడింది. ఈ విజయంతో స్పెయిన్‌కు ప్రపంచ ఫుట్‌బాల్‌లో అత్యున్నత గౌరవంతో పాటు భారీ ఆర్థిక లాభం కూడా దక్కింది. ఫిఫా ప్రకటించిన రికార్డు స్థాయి ప్రైజ్ ఫండ్‌లో విజేతగా నిలిచిన స్పెయిన్‌కు 50 మిలియన్ అమెరికన్ డాలర్లు లభించనున్నాయి. భారత కరెన్సీలో ఇది సుమారు రూ.430 కోట్లకు సమానం. పురుషుల ఫిఫా ప్రపంచకప్ చరిత్రలో విజేతకు లభించిన అత్యధిక ప్రైజ్ మనీ ఇదే కావడం విశేషం. ఫైనల్లో ఓడిపోయినా అర్జెంటీనా ఖాళీ చేతులతో వెళ్లలేదు. రన్నరప్‌గా నిలిచిన ఆ జట్టుకు 33 మిలియన్ డాలర్లు దక్కనున్నాయి. భారత కరెన్సీలో ఇది సుమారు రూ.284 కోట్లకు సమానం. 2022 ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచిన ఫ్రాన్స్ పొందిన మొత్తంతో పోలిస్తే ఇది మరింత ఎక్కువ. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో ఫ్రాన్స్‌పై ఇంగ్లండ్ విజయం సాధించింది. దీంతో ఇంగ్లండ్‌కు 29 మిలియన్ డాలర్లు (సుమారు రూ.249 కోట్లు), నాలుగో స్థానంలో నిలిచిన ఫ్రాన్స్‌కు 27 మిలియన్ డాలర్లు (సుమారు రూ.232 కోట్లు) ప్రైజ్ మనీ లభించనుంది.ఫిఫా అధ్యక్షుడు జియానీ ఇన్ఫాంటినో నేతృత్వంలోని ఫిఫా కౌన్సిల్ 2025 డిసెంబరులో ప్రకటించిన వివరాల ప్రకారం, 2026 ప్రపంచకప్ కోసం మొత్తం 655 మిలియన్ డాలర్ల ప్రైజ్ ఫండ్‌ను కేటాయించింది. భారత కరెన్సీలో ఇది దాదాపు రూ.5,630 కోట్లకు సమానం. 2022 ప్రపంచకప్‌తో పోలిస్తే ఇది దాదాపు 50 శాతం అధికం. అంతేకాకుండా టోర్నమెంట్‌కు అర్హత సాధించిన ప్రతి జట్టుకు సిద్ధత ఖర్చుల కోసం అదనంగా 1.5 మిలియన్ డాలర్లు కూడా అందజేశారు. అంటే సుమారు రూ.13 కోట్లకు పైగా ప్రతి జట్టుకు ముందుగానే లభించింది. టోర్నమెంట్‌లో వ్యక్తిగత అవార్డుల విభాగంలో ఫ్రాన్స్ స్టార్ స్ట్రైకర్ కిలియన్ ఎంబాపే మెరిశాడు. మొత్తం 10 గోల్స్ చేసి గోల్డెన్ బూట్ అవార్డును సొంతం చేసుకున్నాడు. అతడు నాలుగు అసిస్ట్‌లు కూడా నమోదు చేశాడు. అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ ఎనిమిది గోల్స్, నాలుగు అసిస్ట్‌లతో రెండో స్థానంలో నిలిచాడు. ఈ ప్రపంచకప్‌తో ఎంబాపే తన కెరీర్ వరల్డ్‌కప్ గోల్స్ సంఖ్యను 22కు పెంచుకున్నాడు. దీంతో 21 వరల్డ్‌కప్ గోల్స్‌తో ఉన్న మెస్సీ రికార్డును అధిగమించిన ఆటగాడిగా నిలిచాడు.ప్రపంచకప్ విజేత స్పెయిన్ జట్టును ముందుండి నడిపించిన కెప్టెన్ రోడ్రీకి గోల్డెన్ బాల్ అవార్డు దక్కింది. టోర్నమెంట్ మొత్తం స్పెయిన్ ఆటను నియంత్రించడంలో, మిడ్‌ఫీల్డ్‌లో ఆధిపత్యం చెలాయించడంలో రోడ్రీ కీలక పాత్ర పోషించాడు. టోర్నమెంట్‌లో అత్యధిక పాస్‌లు పూర్తి చేసిన ఆటగాడిగా కూడా అతడు రికార్డు సృష్టించాడు. స్పెయిన్ రెండోసారి ప్రపంచకప్ గెలవడంలో రోడ్రీ ప్రదర్శన ప్రధాన కారణంగా నిలిచింది.

# ముగిసిన రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలు

## ఓవరాల్ చాంపియన్‌గా మేడ్చల్ మల్కాజ్‌గిరి

హైదరాబాద్ :మూడు రోజుల పాటు ఉత్సాహంగా సాగిన 11వ సబ్ జూనియర్, జూనియర్ అంతర్‌జిల్లా స్విమ్మింగ్ పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. 54 పసిడి పతకాలు, 50 రజత పతకాలు, 26 కాంస్య పతకాలు సాధించిన మేడ్చల్ మల్కాజ్‌గిరి రాష్ట్ర స్థాయిలో ఓవరాల్‌గా చాంపియన్‌గా నిలిచింది. మేడ్చల్ మల్కాజ్‌గిరి 472 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. 293 పాయింట్లతో రంగారెడ్డి జిల్లా ద్వితీయ స్థానంలో నిలువగా.. ఆ జిల్లా స్విమ్మర్లు 34 పసిడి, 25 సిల్వర్, 24 కాంస్య పతకాలు కొల్లగొట్టారు.స్విమ్మింగ్ పోటీల్లో విజేతలకు నిలిచిన క్రీడాకారులకు, ఓవరాల్ చాంపియన్‌షిప్స్‌లో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన జిల్లాలకు తెలంగాణ స్విమ్మింగ్ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి జి ఉమేశ్‌లు బహుమతులు ప్రదానం చేశారు.





## కాలికి గాయం.. చేతి కర్ర సాయంతోనే ఈవెంట్‌కు వరుణ్ తేజ్..

టాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ తేజ్ ప్రధాన పాత్రలో మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందిస్తున్న సినిమా కొరియన్ కనకరాజు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై రూపొందిస్తున్న ఈ హారర్ కామెడీ డ్రామాను ఆగస్ట్ 7న విడుదల చేయనున్నారు. ఇదివరకే షూటింగ్ కంప్లీట్ కాగా.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. ఈ క్రమంలోనే ఈ సినిమా ప్రమోషన్స్ స్టార్ట్ చేసింది చిత్రయూనిట్. ఈ క్రమంలోనే అనంతపురం అభిమానుల సమక్షంలో ఈ చిత్రంలోని రాసా గుమ్మాడి అనే పాటను రిలీజ్ చేసింది చిత్రయూనిట్. అయితే ఈ వేడుకకు వరుణ్ తేజ్ చేతికర్ర సాయంతో సరిగ్గా నడవలేక ఇబ్బంది పడుతూ వచ్చారు. దీంతో మెగా ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఈ వేడుకలో పాల్గొన్న ఆయన తన అభిమానులు, ప్రేక్షకులతో భావోద్వేగంగా మాట్లాడిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. సినిమా షూటింగ్‌లో చోటుచేసుకున్న అనుభవాలు, రాయలసీమతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని ఈ సందర్భంగా పంచుకున్నారు.అనంతపూర్‌లోనే రాసా గుమ్మాడి పాటను రిలీజ్ చేయడానికి గల కారణాన్ని వరుణ్ తేజ్ వివరిస్తూ, గని సినిమా షూటింగ్ గతేడాది ఇక్కడే (ఉరవకొండ, పెనుగొండ, కొట్టాలిపల్లి) జరిగిందని తెలిపారు. ఇది ఈ ప్రాంతం నేపథ్యంతో కూడిన కథ కాబట్టి, సెంటిమెంట్‌గా భావించి అనంతపూర్ నుంచే ప్రమోషన్లు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఇక్కడి ప్రేక్షకుల ముందు తమ పాటను విడుదల చేయడం చాలా ఆనందంగా ఉందని, ఈ పాటను చూసిన మొదటి ప్రేక్షకులు మీరే అని అన్నారు. చిరంజీవి గారిని స్ఫూర్తిగా తీసుకుని డాన్స్ చేయడానికి ప్రయత్నించానని, గని చిత్రం, పాటల చిత్రీకరణను తాను ఎంతో ఆస్వాదించానని వరుణ్ తేజ్ తెలిపారు. అయితే, దురదృష్టవశాత్తు కాలు గాయం కారణంగా వేదికపై స్టెప్ వేయలేకపోయానని తన గాయాన్ని గురించి వెల్లడించారు. ఈ సినిమాలో పనిచేసిన ప్రతి టెక్నీషియన్‌కు, ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. వారి గురించి ముందు ముందు జరిగే ఫంక్షన్లలో మరింత వివరంగా మాట్లాడుతానని చెప్పారు.గత మూడు నెలలుగా తాను ఇంటి నుంచి బయటకు రాలేకపోయానని, ఇంతమంది జనాలను చూసి తన గుండె నిండిపోయిందని వరుణ్ తేజ్ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో తనను స్వాగతించిన అనంతపూర్ ఎఖణూ చైర్మన్ ు.జ. వరుణ్ గారికి, చిరంజీవి రాష్ట్ర యువత ప్రెసిడెంట్ భవానీ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. షూటింగ్ సమయంలో ు.జ. వరుణ్ గారు తనను చాలావేడుకలో పాల్గొన్న ఆయన తన అభిమానులు, ప్రేక్షకులతో భావోద్వేగంగా మాట్లాడిన బాగా చూసుకున్నారని, డైట్ చేస్తున్నానని తెలిసి ఇంటి నుంచి భోజనాలు పంపించారని గుర్తు చేసుకున్నారు. అనంతపూర్ టోల్ గేట్ దగ్గర నుంచి భవానీ గారు తమకు దద్దరిల్లే స్వాగతం పలికారని అన్నారు. ఆగస్టు 7వ తేదీన గని సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుందని, అందరికీ నచ్చి, ఎంటర్‌టైన్ చేసి, సినిమా బాగుందని చెప్పాలని కోరుకుంటున్నట్లు వరుణ్ తేజ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అభిమానుల కోసం మెగాస్టార్ సంచలన నిర్ణయం

మెగాస్టార్ చిరంజీవి క్రేజ్, పాపులారిటీ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మూడు దశాబ్దాల పాటు తెలుగు సినీ పరిశ్రమను ఏలుతోన్న ఆయనకు కోట్లాది మంది అభిమానులు ఉన్నారు. చిరంజీవి కొత్త సినిమా రిలీజైనా ఆయన పుట్టిన రోజు వచ్చినా మెగాభిమానులకు పండగే అని చెప్పుకోవచ్చు. ఆ రోజున చిరంజీవి పేరుతో పలు సేవా కార్యక్రమాలు చేపడుతారు మెగా ఫ్యాన్స్. అన్నదానం, రక్తదానం ఇలా ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తూ మెగాభిమానులమని గర్వంగా చెప్పుకుంటున్నారు. ఒకటి.. రెండేళ్లు కాదు.. ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తోన్న తన మెగాభిమానుల కోసం చిరంజీవి ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే రానున్న ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని అభిమానులకు రూ.5 లక్షల మేర ఇన్సూరెన్స్ చేయించబోతున్నారట. ఈ విషయాన్ని అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక వీడియోను రిలీజ్ చేశారు.‘ మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా సీనియర్ అభిమానులను అన్ని ప్రాంతాల్లో గుర్తించి సత్కరించాలి అనుకుంటున్నాం. అలాగే మూడు దశాబ్దాలుగా కష్టపడి పనిచేసిన సీనియర్ అభిమానులు, అప్పటి నుంచి ఇప్పటివరకు థియేటర్స్ దగ్గర కష్టపడినవాళ్లు, కటౌట్లు కట్టి, పూల దండలు వేసి, పాలాభిషేకాలు చేసి, సేవా కార్యక్రమాలు చేసిన వాళ్లు చాలా మంది సీనియర్ అభిమానులు ఉన్నారు. ఇప్పుడు వారందరిని గుర్తించే పనిలో ఉన్నాం. ఈ పుట్టిన రోజున చిరంజీవి సీనియర్ అభిమానులను గుర్తించి వారందరికీ కూడా 5 లక్షల ఇన్సూరెన్స్ పాలసీ అఖిల భారత చిరంజీవి సంఘం తరపున ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. మొదటగా గుంటూరు జిల్లా నుంచే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నాం’ అని రవణం స్వామి నాయుడు చెప్పుకొచ్చారు.ప్రస్తుతం ఈ వీడియో బాగా వైరలవుతోంది. దీనిని చూసిన చిరు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సినిమా ఇండస్ట్రీ చరిత్రంలో ఏ హీరో ఇలా అభిమానులకు ఇన్సూరెన్స్ చేయించలేదని, మెగాస్టారే ఇలాంటి మంచి కార్య క్రమానికి శ్రీకారం చుట్టారని పలువురు అభినందిస్తున్నారు. చిరంజీవి పుట్టిన రోజైన ఆగస్టు 22 నుంచే ఈ గొప్ప కార్యక్రమం మొదలుపెడతారని తెలుస్తుంది.



## కూతురు క్రేజీ హీరోయిన్.



సా ద,ా ం ణ ం గా చిత్రపరిశ్రమలో అందం, ఫిట్‌నెస్ అనేవి అత్యంత కీలకమైనవి అన్న సంగతి తెలిసిందే. ఈమధ్యకాలంలో తారలు తమ ఫిట్నెస్ లుక్స్ పై చాలా శ్రద్ధ తీసుకుంటున్నారు. వయసు పెరుగుతున్న కొద్దీ శరీరాకృతిని, చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడం సామాన్యులకే కాదు, సినీ తారలకు కూడా పెద్ద సవాలే అని చెప్పాలి. అయితే ఇప్పుడు సీనియర్ హీరోహీరోయిన్స్ అంత పాతికేళ్ల నటీనటులుగా కనిపిస్తూ అందరిని ఆశ్చర్యపరుస్తున్నారు. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్.. ఇలా అన్ని భాషలలోనూ సెలబ్రెటీల ఫిట్నెస్ గోల్స్ గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ ఆసక్తి చూపిస్తున్నారు. కానీ, 45 ఏళ్లు దాటినా నేటికీ పాతికేళ్ల భామలకు పోటీ ఇచ్చేలా మెరిసిపోతున్న సినీ నటీమణులు ఎందరో ఉన్నారు. అలాగే బుల్లితెరపై ఆమె అత్యధిక రెమ్యునరేషన్ తీసుకుంటుంది. ఆమె పేరు శ్వేత తివారీ.శ్వేత తివారీ.. హిందీ బుల్లితెర చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసింది. ఇప్పటికీ సీరియల్స్ ద్వారా ప్రేక్షకులను అలరిస్తుంది. ప్రస్తుతం ఆమె వయసు 45 సంవత్సరాలు. ఇప్పటికీ పాతికేళ్ల అమ్మాయిల అలరిస్తుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ అమ్మడు ఫిట్నెస్ సీక్రెట్స్ గురించి సోషల్ మీడియాలో చర్చ నడుస్తుంది. ఆమె తన ఫిట్నెస్ కోసం వర్కవుట్స్ చేయరు. ఆమె క్రమం తప్పకుండా వాకింగ్ చేస్తారు. గత రెండు నెలలుగా పిలేట్స్ అనే వ్యాయమం చేయడం ప్రారంభించినట్లు తెలిపారు. ఇది శరీరాన్ని ఫ్లెక్సిబుల్ గా ఉంచుతాయి. అలాగే యోగా చేయడం, ధ్యానం చేస్తూ తన శ్వాస పై శ్రద్ధ వహిస్తారు. అంతేకాకుండా కఠినమైన

## హాఫ్ శారీలో తళుక్కుమన్న నటి రోజా



సీనియర్ హీరోయిన్ రోజా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఒకప్పుడు దక్షిణాదిలోనే స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగారీ అందాల తార. తెలుగుతో పాటు తమిళం, మలయాళం భాషలలో పలువురు స్టార్ హీరోలతో కలిసి ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించారీ ముద్దుగుమ్మ. కేవలం సినిమాల్లోనే కాదు బుల్లితెరపైనా సత్తా చాటారు రోజా. ప్రముఖ టీవీ కామెడీ షో జబర్దస్త్ షోకు ఎన్నో ఏళ్లుగా న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. అంతేకాదు రాజకీయాల్లోనూ తనదైన మార్క్ చూపించారు రోజా.కేవలం సినిమాల్లోనే కాదు బుల్లితెరపైనా సత్తా చాటారు రోజా. ప్రముఖ టీవీ కామెడీ షో జబర్దస్త్ షోకు ఎన్నో ఏళ్లుగా న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. అంతేకాదు రాజకీయాల్లోనూ తనదైన మార్క్ చూపించారు రోజా. అయితే గత ప్రభుత్వంలో ఏపీ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించిన రోజా జబర్దస్త్ తో పాటు అన్ని రకాల టీవీ షోలకు గుడ్ బై చెప్పారు. అయితే ఇప్పుడు మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చారామె. ప్రస్తుతం ఆమె ఓ ప్రముఖ ఛానెల్ లో ప్రసారమవుతోన్న డ్రామా జూనియర్స్ సీజన్ 9 షోకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు.అయితే గత ప్రభుత్వంలో ఏపీ



## ఆ హీరోను అన్ ఫాలో చేసిన అనుపమ

సౌత్ ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్ గా మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకుంది అనుపమ పరమేశ్వరన్. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించి.. అటు ట్రెడిషనల్.. ఇటు గ్లామరస్ పాత్రలతో కుర్రాళ్ల హృదయాలు దోచుకుంది ఈ ముద్దుగుమ్మ. గతేడాది అరడజను సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేసిన ఈ అమ్మడు.. ప్రస్తుతం చేతినిండా ప్రాజెక్టులతో బిజీగా ఉంది. అయితే కొన్ని రోజులుగా అనుపమ వ్యక్తిగత జీవితం గురించి అనేక విషయాలు నెట్టింట చక్కర్లు కొడుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా కోలీవుడ్ హీరో ధృవ్ విక్రమ్ తో ఆమె ప్రేమలో ఉందనే ప్రచారం జోరుగా సాగింది. ఈ రూమర్స్ పై అటు అనుపమ గానీ.. ఇటు ధృవ్ విక్రమ్ గానీ స్పందించలేదు. కానీ కొన్ని రోజులాగ అనుపమ నెట్టింట సైలెంట్ అయ్యింది. ఆమె చివరగా మే నెలలో ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. ఇక ఇప్పుడు మరోసారి నెట్టింట యాక్టివ్ అయ్యింది.ఇకపై తనకు ఎవరి పర్మిషన్ అవసరం లేదని.. ఇప్పుడు ఎలాంటి భయాలు లేవు.. వేరొకరి అప్రూవల్స్ కోసం, క్యాప్షన్స్ కోసం ఎదురుచూడాల్సిన పనిలేదని.. తిరిగి తనను తాను ఆవిష్కరించుకుంటానని రాసుకొచ్చింది. “కొన్నిసార్లు, మనశ్శాంతిని పొందాలంటే ఫలితం లేని దారులను వదిలేయాల్సిందే. ఈ రోజు, ఆ ప్రశాంతత నన్ను వెతుక్కుంటూ వచ్చింది. ఈ క్షణం నుండి, నా గళాన్ని నేనే ఎంచుకుంటున్నాను. నా జీవితాన్ని నేనే ఎంచుకుంటున్నాను. ఇకపై ఎవరి అనుమతులూ అవసరం లేదు. భయానికి తావు లేదు. కేవలం నేను... నన్ను నేను తిరిగి కనుగొంటూ, ఒకప్పుడు నాదే అని మర్చిపోయిన ఆ జీవితాన్ని మళ్లీ ప్రేమిస్తూ సాగిపోతున్నాను. అలాగే, చాలా కాలంగా నేను చెప్పాలనుకున్న ఒక విషయం ఉంది... చాలా కాలం పాటు చెప్పడానికి నాకు అవకాశం దక్కని విషయం అది. మీ అందరినీ నేను ప్రేమిస్తున్నాను. నాకు అండగా నిలిచినందుకు, నన్ను నమ్మినందుకు , నా జీవితాన్ని ఎంతో ప్రేమతో నింపినందుకు మీకు ధన్యవాదాలు. ఒకవేళ ఇంతకుముందు నేను దీన్ని తగినంతగా చెప్పలేకపోయి ఉంటే, నా మనసులో ఆ భావన ఎప్పుడూ ఉండేదని దయచేసి తెలుసుకోండి. నాకు అత్యంత అవసరమైన సమయంలో మీ ప్రతి సందేశం, ప్రతి ప్రార్థన మరియు మీ ప్రతి ప్రేమపూర్వక స్పందన నన్ను చేరాయి. నన్ను తిరిగి నా వైపు నడిపించినందుకు విశ్వానికి కృతజ్ఞతలు. ఇది స్వస్థతకు (ప్రముఖశ్రీఅఅస్త్ర) స్వాగతం. స్వేచ్ఛకు స్వాగతం. నన్ను నేను ఎంచుకోవడానికి స్వాగతం. మరియు చివరకు, పూర్తిగా, ఏ సంకోచమూ లేకుండా నాదైన జీవితానికి స్వాగతం” అంటూ ఇన్ స్టాలో రాసుకొచ్చింది


Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com